అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 10-1-2024
సంపుటి : 10 సంచిక : 10
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

మణిపూర్‌లోని మోరేలో కొనసాగుతున్న కాల్పులు
ఇండ్లను వదిలిన 200 మందికి పైగా గ్రామస్తులు



న్యూఢిల్లీ : జాతి హింస తెచ్చిన పరిస్థితులు ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌ను ఏదో రకంగా అతలాకుతలం చేస్తున్నాయి. ఇటీవల సరిహద్దు పట్టణం మోరేలో పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య వరుసగా రెండో రోజూ ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల ...13లో

ఫార్ములా ఈ రేస్‌పై న్యాయవిచారణ
ఈవెంట్ నిర్వహించిన కంపెనీకి రూ.110కోట్లు లబ్ది



- ప్రభుత్వానికి ఆదాయం శూన్యం
- నిబంధనలకు విరుద్ధంగా నిధుల కేటాయింపు
- వారి కోరికల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఫార్ములా ఈ-రేస్ నిర్వహణపై న్యాయవిచారణ జరిపిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని వాడుకున్నారనీ, ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ అందులో భాగమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ రేస్‌ను రద్దు చేస్తే మాజీ మంత్రులు హైదరాబాద్‌కు నష్టం జరిగిందని అంటున్నారనీ, అసలు ఈ రేస్ వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కలిగిన ప్రయోజనం, వచ్చిన ఆదాయం ఏమిటో చెప్పకుండా గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఫార్ములా ఈ-రేస్ ఈవెంట్ పేమేంట్ బిజినెస్ రూల్స్‌కు భిన్నంగా జరిగిందని స్పష్టంచేశారు. ఈవెంట్ నిర్వహించిన కంపెనీ రూ. 110 కోట్లు లబ్ది పొందిందనీ, ఫార్ములా ఈ-రేస్ టికెట్లు అమ్ముకొన్న నెక్స్‌జెన్ సంస్థ ఆర్థికంగా లాభపడిందని తెలిపారు. ఫార్ములా ఈ-రేస్ ఈవెంట్ నిర్వహణా సౌకర్యాల కోసం నిధులు వెచ్చించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం రాలేదని చెప్పారు. ఈవెంట్ కోసం త్రైపాక్షిక ఒప్పందాన్ని కాదని ద్వైపాక్షిక ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం లేకుండా, సంబంధిత శాఖ మంత్రి అనుమతి లేకుండా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ రూ. 55 కోట్లు చెల్లించారని తెలిపారు. ఈవెంట్ నిర్వహణకు రూ.110 కోట్లకు ఫార్ములా ఈ-కంపెనీ ఒప్పుకుందనీ, దానిలో రూ.55 కోట్లు చెల్లించగా, మిగిలిన రూ. 55 కోట్లు ఇవ్వాలని నోటీసులు ఇచ్చిందని వివరించారు. ఈ రేస్ వల్ల ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ఏమీ లేదన్నారు.

గత పాలకులు వారి కోరికలు తీర్చుకోవడానికి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. ఈ రేస్‌ను రద్దు చేయడం వల్ల హైదరాబాద్ ఇమేజ్ తగ్గిందంటూ రాష్ట్రాన్ని పచ్చిగా అమ్మకానికి పెట్టిన మాజీ మంత్రి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వాన్ని సొంత అవసరాలకోసం వాడుకున్నా రనీ, ఫార్ములా ఈ-రేస్ టిక్కెట్లు అమ్ముకొని అగ్రిమెంట్ నుంచి వైదొలిగిన నెక్స్‌జెన్ సంస్థ ఎవరిది? దీని వెనుక ఎవరు ఉన్నారనే విషయాలను మళ్లీ చెప్తామన్నారు.

దశలవారీగా రైతుబంధు

రైతుబంధుకి రోజు వారీగా నిధులు విడుదల చేస్తున్నాం. ఒక ఎకరం ఉన్న రైతులకు ఇప్పటికే రైతు బంధు ఇచ్చాం. రెండు ఎకరాలున్న రైతులకు ఇప్పుడు చెల్లిస్తున్నాం. తెలిపారు. విడతల వారీగా రైతులకు రైతుబంధు నిధులు ఇస్తాం.

ఎవరైనా కలవొచ్చు...

ప్రజాభవన్‌లో ఎవరైనా ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య కలవొచ్చు. సంపద సృష్టించి, దాన్ని ప్రజలకే పంచుతాం.

కాళేశ్వరం అవినీతిపై సర్కార్ కన్నెర్ర
మేడిగడ్డ నుంచి హైదరాబాద్ వరకు ప్రాజెక్ట్ కార్యాలయాలపై విజిలెన్స్ దాడులు



కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. రూ. లక్ష కోట్లు వెచ్చించి లక్ష ఎకరాలకు కూడా సాగు నీరందంచలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు సైతం ఎన్నికల ముందు విమర్శలు గుప్పించిన విషయం విదితమే. తాము అధికారంలోకి వస్తే విచారణ జరిపించి అవినీతి సొమ్ము కక్కిస్తామని పలు సందర్భాల్లో ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారం చేపట్టిన వెంటనే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో డిసెంబర్ 29న మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించారు. జ్యూడిషియల్ విచారణతో పాటు విజిలెన్స్ ఎంక్వైరీ చేయిస్తామని ప్రకటించారు. ఆ క్రమంలోనే మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్యాలయాల్లో ఏక కాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు జరిగాయి.

- ఏక కాలంలో10 బృందాల సోదాలు
- ఈఎన్‌సీ మురళీధర్ ఆఫీసులో తనిఖీలు
- విలువైన ఫైళ్లు, ఇతర పత్రాలు స్వాధీనం
- మేడిగడ్డపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించండి : సీజేకు మంత్రి ఉత్తమ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం కన్నెరజేసింది. మేడిగడ్డనుంచి మొదలుకుని హైదరాబాద్‌లోని ఆ ప్రాజెక్ట్ కార్యాలయాలపై మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన 10 బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలోని కాళేశ్వరం కార్పొరేషన్ ఆఫీసుల్లో తనిఖీలు చేశారు. విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్పొరేషన్ ఎమ్‌డీ హరిరాం, ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) మురళీధర్, రామగుండం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు, ఓఅండ్ ఈఎన్‌సీ నాగేందర్ రావు కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దాదాపు ...13లో





జలసౌధలో మేడిగడ్డ హైడ్రోలజీ శాఖలోని ఫైళ్లను సీజ్ చేసి తీసుకెళుతున్న అధికారులు

సిట్టింగ్ జడ్జితో విచారణకు ఉత్తమ్ లేఖ

మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంపై సిట్టింగ్ న్యాయమూర్తితో జ్యూడిషియల్ విచారణ జరుపుతామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో చేసిన తీర్మానం మేరకు సిట్టింగ్ జడ్జి విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశామని తెలిపారు. అక్కడి నుంచి అనుమతి రాగానే విచారణ ప్రారంభమవుతుంని పేర్కొన్నారు.

ఆధార్ కేంద్రాల సంఖ్యను తక్షణమే పెంచాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, ఇతర అవసరాలకు, 'అభయహస్తం' పథకానికి అధార్ అనుసంధానం తప్పనిసరి చేయడంతో మీసేవా కేంద్రాల వద్ద విపరీతంగా రద్దీ పెరిగిందని సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ తెలిపింది. గడువులోగా దరఖాస్తుల ప్రక్రియను పూర్తిచేసుకునేందుకు ప్రజలు తీవ్రఅవస్థలు పడ్డారని పేర్కొంది. అందువల్ల ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచి, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కెవైసీ అనుసంధానం, అడ్రస్ మార్పు, పేరులో ఉన్న తప్పులను సవరించుకునేందుకు ప్రజలు తప్పనిసరిగా మీ సేవా కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో మార్పులు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ తగిన అవగాహన లేకపోవడంతోపాటు సాంకేతిక సమస్యలతో సవరణలు చేసుకోవడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. గతంలో వేలసంఖ్యలో ఉన్న ఆధార్ కేంద్రాలు భారీగా తగ్గి ప్రస్తుతం ...13లో

ఇందిరమ్మ కమిటీలను నియమించాలి
సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలి

- మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ భేటీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

త్వరలో ఇందిరమ్మ కమిటీలను నియమించడం ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు. ఇందు కోసం నియోజకవర్గాల్లో నిజాయితీ, నిబద్ధత ఉన్న అధికారులను నియమించుకోవాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో ఐదు జిల్లాల ...13లో

జిల్లాలకు పొగమంచు హెచ్చరిక
రాష్ట్రం మీదుగా చల్లని గాలులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు పలు జిల్లాలో పొగమంచు ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ...13లో



తెలంగాణ భవన్‌లో ఖమ్మం జిల్లా నేతలతో మాజీ మంత్రి హరీశ్‌రావు

ఒక్కరికే రెండు పదవులు..
పార్టీ కోసం పని చేసే వారికి మాత్రం హ్యాండిచ్చారు...

- బండ్లలో మేమే పెట్రోల్ పోసుకుని తిరగాల్సి వచ్చింది
- ఖమ్మం సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ నేతల ఆవేదన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్లమెంటు సన్నాహక సమావేశాలు కాస్తా ఆవేశ సభలుగా, ఆవేదనలకు వేదికలుగా మారుతున్నాయి. ఈనెల మూడున ప్రారంభమైన ఈ సమావేశాల్లో ప్రతీ రోజూ వివిధ పార్లమెంటు స్థానాలకు చెందిన నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై తీవ్ర ఆక్రోశాన్ని, ఆగ్రహాన్ని వెళ్లగక్కటం పరిపాటిగా మారింది. వారు లేవనెత్తుతున్న అంశాలకు, వేస్తున్న ప్రశ్నలకు కేటీఆర్, హరీశ్‌రావు సహా ఇతర సీనియర్లందరూ సమాధానాలు చెప్పలేక తలలు పట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఒకరకంగా క్షేత్రస్థాయిలోని నేతలు బీఆర్ఎస్ అధిష్టానాన్ని ఉతికి ఆరేస్తున్నారు. తాజాగా మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఖమ్మం పార్లమెంటు సన్నాహక సమావేశంలో సైతం ఇవే సీన్లు రిపీటయ్యాయి. ఎమ్మెల్సీ తాతా మధుకే ఆ జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టటంపై నాయకులు భగ్గుమన్నారు. 'ఎమ్మెల్సీ పదవి, పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రెండూ ఆయనకేనా...?' అంటూ వారు నిలదీసినట్టు సమాచారం. 'తమకు నచ్చిన వారికేమో ఒకటికి రెండు పదవులిస్తారు.. పార్టీ కోసం పని చేసే వారికి మాత్రం హ్యాండిస్తారు...' అంటూ ...13లో

బాధ్యుల సంగతేంటి?
దోషులను జైలుకు పంపితే సరిపోతుందా...

- బిల్కిస్ బానో కేసులో సుప్రీం తీర్పు తర్వాత అనేక ప్రశ్నలు



జైలు నుంచి విడుదలైన నిందితులు (ఫైల్)

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆమెకే కాదు... దేశంలోని ప్రజాస్వామ్యవాదులందరికీ పెద్ద ఊరటనిచ్చింది. బిల్కిస్ బానోపై లైంగికదాడి చేసి, ఆమె కుటుంబసభ్యులను కిరాతకంగా హతమార్చిన నరరూప రాక్షసులను తిరిగి జైలుకు పంపాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. న్యాయం కోసం ఆమె చేసిన సుదీర్ఘ పోరాటం ఎట్టకేలకు ఫలించింది. న్యాయం ఇంకా సజీవంగానే ఉన్నదని సుప్రీంకోర్టు ఈ తీర్పు ద్వారా చాటిచెప్పింది.



గుజరాత్ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది. లైంగికదాడి నిందితులకు న్యాయస్థానం విధించిన కారాగార శిక్షను తగ్గించి, వారికి క్షమాభిక్ష ప్రసాదించడాన్ని సభ్య సమాజం జీర్ణించుకోలేకపోయింది. ఈ తీర్పుతో రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్‌కు ఎవరు బాధ్యులు? రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్పుపై ఇప్పటి వరకూ పెదవి విప్పలేదు. బహుశా అది ఇంకా షాక్ నుంచి తేరుకొని ఉండదు.

సుప్రీం తీర్పుపై అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. హోం మంత్రి అమిత్ షాదీ అదే దారి. గుజరాత్ ముఖ్యమంత్రి సైతం స్పందించలేదు. చివరికి గుజరాత్‌కు సంబంధించిన వారెవ్వరూ తమ స్పందనను తెలియజేయలేదు. ఇంత ప్రాధాన్యత కలిగిన తీర్పుపై టీవీ ఛానళ్లలో కూడా పెద్దగా చర్చా గోష్టులు జరగలేదు. అనేక మంది యాంకర్లు మాల్దీవులపై ఆక్రోశాన్ని వెళ్లగక్కడంలో బిజీబిజీగా గడిపారు. లైంగికదాడి దోషులకు క్షమాభిక్ష ప్రసాదించిన ఘనత వహించిన గుజరాత్ ప్రభుత్వంలోని మంత్రులందరూ ఈ తీర్పుతో తమకేమీ సంబంధం లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. దోషులను శిక్షాకాలం పూర్తి కాకముందే విడుదల చేయడానికి రాజకీయ నాయకులో లేక అధికారులో కారకులై ఉండాలి. మరి దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? వారు తమ తప్పిదానికి మూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం లేదా? వారు తగిన శిక్ష అనుభవించవద్దా? బిల్కిస్ బానో కేసులోనే కాదు... అనేక కేసుల విషయంలోనూ అమాయకులు బలవుతున్నారు. ఏ నేరం చేయకపోయినా రాజద్రోహం వంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి సంవత్సరాల తరబడి కటకటాల వెనుక ఉంచుతున్నారు. న్యాయస్థానాల్లో సుదీర్ఘ ...13లో

ఇంకా న్యాయానికి చోటుందని నిరూపించింది

- సుప్రీం తీర్పుపై జాతీయ పత్రికల ప్రశంసలు
- రాష్ట్ర ప్రభుత్వం దోషులకు సహకరించింది
- అధికార దుర్వినియోగానికి పాల్పడింది
- ఈ తీర్పు సర్కారుకు చెంపపెట్టే వివరాలు 3లో

ధరణీ సమస్యల పరిష్కారానికి కమిటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణీ సమస్యల పరిష్కారంతో పాటు పోర్టల్ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ) మెంబర్ కమిషనర్‌గా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రేమండ్ పీటర్, ప్రముఖ న్యాయవాది సునిల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ధరణీలో ఉన్న లోపాలు, వాటి పరిష్కారానికి సలహాలు, సూచనలు అందించనున్నారు. ఈ కమిటీకి రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్లు సహకరించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఎంత ధైర్యం?
మోడీపై పూరీ శంకరాచార్య ఆగ్రహం



- రాముడిని ఆయన తాకడం చూడలేను
- అయోధ్యకు వెళ్లను

రత్లాం : పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద సరస్వతి ప్రధాని నరేంద్ర మోడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయనకు ఎంత ధైర్యమని నిలదీశారు. అసలు రాముడిని తాకే అధికారం మోడీకి లేదని స్పష్టం చేశారు. తన వంటి ఆధ్యాత్మిక గురువుకే ఆ అధికారం ఉంటుందని తెలిపారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యే ఆహ్వానితుల సంఖ్యపై పరిమితులు విధించడాన్ని ఆయన తప్పుపట్టారు.

నేను, నాతో పాటు మరో సహాయకుడు మాత్రమే రావాలని ఆహ్వానించారు. అంతకుమించి మమ్మల్ని ఎవరూ వ్యక్తిగతంగా సంప్రదించలేదు. అందుకే నేను ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదు' అని శంకరాచార్య తెలిపారు.

నేను రామమందిరానికి వెళ్లడం లేదు. ఆ కార్యక్రమంలో భాగస్వామిని కావాలని కూడా అనుకోవడం లేదు. రాముడి విగ్రహాన్ని మోడీ తాకుతుంటే నేను ఎందుకు కరతాళధ్వనులు చేయాలి? జై జై అంటూ నినాదాలు చేయాలి? అలాంటి కార్యక్రమాలకు నేను ఎందుకు పోవాలి?' అని ప్రశ్నించారు. దేశంలో ప్రస్తుత రాజకీయాలు సరిగా లేవని పూరీ శంకరాచార్య వ్యాఖ్యానించారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,950	▼	100
22 క్యారెట్లు	57,700	▼	100
కిలో వెండి	78,000	▲	200



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	75
రిటైల్ (లైవ్)	రూ.	97
స్కిన్‌తో	రూ.	141
స్కిన్‌లెస్	రూ.	160

కిసాన్- మజ్దూర్ జన జాగరణ్ ప్రచారం

- జనవరి 10 నుంచి 20 వరకు ప్రచారం
- జనవరి 26 దేశవ్యాప్తంగా ట్రాక్టర్స్ మార్చ్
- సంయుక్త కిసాన్ మోర్చా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కిసాన్- మజ్దూర్ జన జాగరణ్ ప్రచారానికి రైతు కార్మిక సంఘాల ఐక్య వేదిక సిద్ధమైంది. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జన జాగరణ్ ప్రచారానికి కరపత్రాన్ని మంగళవారం నాడిక్కడ విడుదల చేసింది. జన జాగరణ్ క్యాంపెయిన్ దేశవ్యాప్తంగా అన్ని ఎస్‌కేఎం సంఘాలతో జనవరి 10 (బుధవారం)న ప్రారంభమవుతుంది. జనవరి 20 వరకు కొనసాగుతుంది. కరపత్రం, బుక్లెట్ అన్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించనున్నట్లు ఎస్‌కేఎం నేతలు తెలిపారు. "దేశంలోని తీవ్రమైన కొనసాగుతున్న వ్యవసాయ సంక్షోభం రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, యువతను ఎలా ప్రభావితం చేస్తుందో ప్రచారంలో వివరిస్తుంది. వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి, రైతులు, కార్మికులకు మరింత ఆదాయం, స్థిరమైన ఉపాధిని నిర్ధారించడానికి, కార్పొరేట్ లాభదాయకత, దోపిడీని నిరోధించడానికి ఉపాధి, కనీస వేతనంతో కార్మికులకు తగిన ఆదాయం, రైతులకు కనీస మద్దతు కోసం ప్రత్యామ్నాయ అభివృద్ధి విధానాన్ని అవలంభించడం వంటి ప్రాముఖ్యతను ప్రచారం వివరిస్తుంది" అని తెలిపారు.

"ఎస్ కె ఎం కార్యకర్తలు గ్రామాలు, పట్టణాలలో ఇంటింటికి వెళ్లి ప్రచార ప్రతులను పంపిణీ చేస్తారు. మొట్టమొదటి అఖిల భారత సదస్సులో ఆమోదించిన డిమాండ్ల చార్టర్‌లో రైతులు, కార్మికుల కాంక్రీట్ డిమాండ్ల సాధన కోసం జరిగే పోరాటంలో భారీ మద్దతు, భాగస్వామ్యాన్ని కోరుతారు. దేశంలోని 30.4 కోట్ల కుటుంబాలలో 40 శాతం మందిని కవర్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రచారం ఉంది. కార్పొరేట్ ఆధారిత అభివృద్ధి, తలసరి ఆదాయం క్షీణించడం, పెరుగుతున్న ఆదాయ అసమానతలు, రైతులకు కనీస మద్దతు ధర, కార్మికులకు కనీస వేతనం వంటి వాటితో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, దోపిడి గురించి మోడీ ప్రభుత్వాల కథనాన్ని ఈ ప్రచారం బహిర్గతం చేస్తుంది" అని తెలిపారు.

"జన జాగరణ్ క్యాంపెయిన్‌లో చేరాలని ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ప్రచారాన్ని సిద్ధం చేసేందుకు రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ప్రచారం జనవరి 26న దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో జరిగే ట్రాక్టర్/వాహన కవాతులో కుటుంబ సభ్యులతో పాటు రైతులు, కార్మికులు పాల్గొనేలా చేస్తుంది" అని తెలిపారు.

పెట్రోల్ ట్యాంకర్ బోల్తా

- పేలిన ట్రాన్స్‌ఫార్మర్.. పెద్దఎత్తున మంటలు
- మెట్‌పల్లిలో మంగళవారం తెల్లవారుజామున ఘటన



నవతెలంగాణ -మెట్‌పల్లి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పరిధిలోని వెంకట్రావ్‌పేట జాతీయ రహదారిపై ఓ పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడి, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో నిజామాబాద్ నుంచి మెట్‌పల్లి వైపు వస్తున్న పెట్రోల్ ట్యాంకర్ వెంకట్రావుపేటలోని హెచ్‌పీ పెట్రోల్ పంపు మూలమలుపు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు బోల్తా పడింది. దాంతో మంటలు లేచాయి. పక్కనే ఉన్న స్క్రాప్ గోదాంకు మంటలు అంటుకుని అక్కడే ఉన్నా ట్రాన్స్‌ఫారమ్ పేలిపోవడంతో భారీ శబ్దం వచ్చింది. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించగా, ఫైర్‌ఇంజిన్‌తో వచ్చి సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఎంతకీ మంటలు అదుపులోకి రాకపోవడంతో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవి జాతీయ రహదారిపై రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేశారు.

ఓయూలో విద్యార్థినుల రాస్తారోకో

- అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆందోళన
- చీఫ్ వార్డెన్ లిఖిత పూర్వక హామీ

నవతెలంగాణ-ఓయూ

నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, అన్నంలో పురుగులు వస్తున్నాయని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ 3వ బ్లాక్ విద్యార్థినులు మంగళవారం రాస్తారోకో చేశారు. అన్నం ప్లేట్లు పట్టుకుని లేడీస్ హాస్టల్ ముందు రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ.. రెండు, మూడు నెలలుగా ఆహారంలో పురుగులు వస్తున్నాయని, నాణ్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. తాము ఉన్నత చదువుల కోసం ఎంతో ఆశతో గ్రామీణ ప్రాంతాల నుంచి ఓయూకు వచ్చామని చెప్పారు. తమ తల్లుల బంగారం తాకట్టు పెట్టి డబ్బులు ఇస్తే మెస్ బిల్ కడుతున్నామని వాపోయారు. సరైన తిండి లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. అన్నం, కూరల్లో పురుగులు వస్తున్నాయని చాలాసార్లు హాస్టల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.

ధర్నా చేస్తున్నప్పుడు మాత్రం స్పందిస్తూ.. తమను పట్టుకొని కావాలని, పనిలేక చేస్తున్నారని మాట్లాడటం సరికాదన్నారు. చదువు కోవడానికే సమయం సరిపోవడం లేదని, అలాంటప్పుడు ధర్నా చేయాల్సిన అవసరం తమకేంటని ప్రశ్నించారు. సరైన తిండి పెడితే ఎందుకు రోడ్లమీదకొచ్చి కూర్చుంటామని ప్రశ్నించారు. కడుపునిండా తిండి ఉంటే కష్టపడి చదువుకుంటామన్నారు. హాస్టల్ డైరెక్టర్‌ను తొలగించి, నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

మెనూ అమలు చేయడం లేదని, రెండోసారి కూర, అన్నం అడిగితే డబుల్ మెస్ బిల్లు వస్తాయని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ సిబ్బంది దురుసుగా, అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అనంతరం సమస్యల పరిష్కారానికి చీఫ్ వార్డెన్ డా.కొర్రెముల శ్రీనివాస్, డైరెక్టర్ డా.కళ్యాణ లక్ష్మి లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఐనవోలు జాతర ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఐనవోలు మల్లిఖార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిశారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎంను ఆహ్వానించారు. ఆలయ అర్చకులు సీఎంను ఈ సందర్భంగా ఆశీర్వదించారు.

మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవ జీవన ప్రియ



నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారా యణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు రమణ దంపతుల కూతురు నవ జీవన ప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత, అభ్యుదయ భావాలు, ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు, చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేయడానికి ఒప్పుకున్నట్టు తెలిపారు చనిపోయిన తర్వాత మన శరీరం నిరూపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటంతో పాటు భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందన్నారు. 27 ఏండ్ల వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజీ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఆమె వెంట ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన ఎడ్వర్ ఉన్నారు.



బిల్కిస్ బానో ప్రకటన
జనవరి 8, 2024

లక్షలాది సంఘీభావాలకు అక్షరాభివందనాలు

(2002లో బిల్కిస్ బానో మీద అత్యాచారం జరిపి, ఆమె కుటుంబ సభ్యులు 14 మందిని హత్య చేసిన కేసులో శిక్ష పడిన 11 మంది దోషులకు క్షమాభిక్షను కొట్టివేస్తూ జస్టిస్ బి వి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ల సుప్రీం కోర్టు బెంచి ఇచ్చిన తీర్పు తర్వాత)

నాకివాళే నిజంగా నూతన సంవత్సరాది. ఇవాళ నేను ఉపశమనంతో కన్నీళ్లు కార్చాను. ఏడాదిన్నరలో మొదటిసారి చిరునవ్వు నవ్వాను. నా పిల్లలను అక్కున చేర్చుకున్నాను. నా గుండెల మీద ఉన్న పర్వతమంత బండరాయి తొలగిపోయినట్టుగా ఉంది. మళ్లీ ఊపిరి పీలుస్తున్నాను. న్యాయమంటే ఈ అనుభూతే కదా. నాకూ, నా పిల్లలకూ, అన్ని చోట్లా స్త్రీలందరికీ ఈ తీర్పు ఇచ్చినందుకు, అందరికీ సమాన న్యాయం దక్కుతుందనే వాగ్దానాన్ని, ఆశను నిలిపినందుకు గౌరవ భారత సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

నేనిదివరకు చెప్పిందే, మళ్లీ ఇవాళ కూడా చెపుతున్నాను. నేను చేసిన లాంటి ప్రయాణం ఎవరూ ఒంటరిగా చేయజాలరు. నా ప్రయాణమంతా నా భర్తా, నా పిల్లలూ నా వెంట ఉన్నారు. చుట్టూ పరుచుకున్న ద్వేషం మధ్య ఎందరెందరో స్నేహితులు నాకు ప్రేమను పంచారు. కష్టభరితమైన సమయాల్లో నా చెయ్యి పట్టుకున్నారు. నాకు దొరికిన అసాధారణమైన న్యాయవాది శోభా గుప్తా గత 20 సంవత్సరాలుగా స్థిరంగా నాతో నడిచారు. న్యాయ భావన పట్ల ఏ ఒక్క క్షణమూ నన్ను ఆశ వదులుకోనివ్వలేదు.

నా కుటుంబాన్ని ధ్వంసం చేసిన, నా అస్తిత్వాన్నే భయోత్పాతంలో ముంచినవాళ్లు ఏడాదిన్నర కింద, 2022 ఆగస్ట్ 15న, ముందస్తుగా విడుదలయ్యారు. నేను కుప్పకూలిపోయాను. నా ధైర్యపు నిలువలన్నీ అడుగంటిపోయాయి. అప్పుడు లక్షలాది సంఘీభావాలు నావైపుగా తరలివచ్చాయి. వేలాది మంది భారతీయులు, స్త్రీలు ముందుకు వచ్చారు. వాళు నాతోపాటు నిలిచారు, నా కోసం మాట్లాడారు. నా కోసం సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు వేశారు. దేశవ్యాప్తంగా ఆరు వేల మంది, ఒక్క ముంబాయి నుంచే 8500 మంది నా కోసం విజ్ఞప్తులు చేశారు. పదివేల మంది బహిరంగ లేఖ రాశారు. కర్ణాటకలోని 29 జిల్లాల నుంచి 40,000 మంది బహిరంగ లేఖ రాశారు. వారందరూ ప్రకటించిన సంఘీభావానికీ, నాకు ఇచ్చిన శక్తికీ వారిలో ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలుపుతున్నాను. మీరే నాలో పోరాట సంకల్పాన్ని బలోపేతం చేశారు. నా ఒక్కదాని కోసం మాత్రమే కాదు, భారతదేశంలోని ప్రతి ఒక్క స్త్రీ కోసమూ న్యాయ భావనను పునరుద్ధరించారు. ధన్యవాదాలు.

నా సొంత జీవితంలో, నా పిల్లల జీవితాల్లో ఈ తీర్పుకు సంపూర్ణ అర్థాలేమిటో ఇంకా గ్రహిస్తూనే ఉన్నాను గాని, ఇవాళ నా హదయం లోంచి ఒక సరళమైన ప్రార్థన పైకి ఎగుస్తున్నది. అది, చట్టబద్ధ పాలన, దాని కన్న ముఖ్యంగా చట్టం ఎదుట సమానత్వం అందరికీ అందాలనేదే.

బిల్కిస్ బానో, జనవరి 8, 2024 (న్యాయవాది శోభా గుప్తా ద్వారా)
(తెలుగు: ఎన్ వేణుగోపాల్)

ఇంకా న్యాయానికి చోటుందని నిరూపించింది..

సుప్రీం తీర్పుపై జాతీయ పత్రికల ప్రశంసలు

- రాష్ట్ర ప్రభుత్వం దోషులకు సహకరించింది
- అధికార దుర్వినియోగానికి పాల్పడింది
- ఈ తీర్పు సర్కారుకు చెంపపెట్టే



బిల్కిస్ బానోతోపాటు దోషుల విడుదలను సవాల్ చేస్తూ సీపీఐ(ఎం) నేత సుభాషిణీ అలీ, విద్యావేత్త ప్రొ. రూప్ లేఖ వర్మ, జర్నలిస్టు రేవతిలాల్, తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రీ, మాజీ ఐపీఎస్ అధికారి మీరాన్ చద్దా బోర్వాంకర్ తదితరులు సుప్రీంకోర్టులో పిటీషన్‌లు దాఖలు చేశారు. చివరి వరకూ బాధితురాలికి సంఘీభావంగా నిలిచారు.

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై జాతీయ ఆంగ్ల పత్రికలు ప్రశంసలు కురిపించాయి. న్యాయాన్ని కాపాడడంలో సుప్రీంకోర్టు నిర్వహించిన పాత్రను తమ సంపాదకీయాలలో కొనియాడాయి. న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి. రాజకీయ ప్రయోజనాల కంటే చట్టానికే ప్రాధాన్యత లభించిందని వ్యాఖ్యానించాయి. సుప్రీం తీర్పుపై వివిధ ఆంగ్ల పత్రికలు తమ సంపాదకీయాలలో వ్యక్తం చేసిన అభిప్రాయాలు....

దిద్దుబాటు చర్య హిందుస్థాన్ టైమ్స్

సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన దిద్దుబాటు చర్య. దోషులను విడుదల చేసినప్పుడు వారిని బహిరంగంగా సత్కరించడం, వారికి లభించిన ఊరట న్యాయ వ్యవస్థకు మచ్చ లాంటిది. సుప్రీంకోర్టు రికార్డుపై కూడా అది నీడలా కమ్మేసింది. దోషులకు మోసం ద్వారా ఉపశమనం లభించిందని సుప్రీం తన తీర్పులో వ్యాఖ్యానించింది. ఈ కేసు విషయంలో ప్రభుత్వం, మునుపటి బెంచ్ తగిన శ్రద్ధ చూపలేదు. జీవిత ఖైదు అనుభవించే వారికి ఉపశమనం కల్పించడం అసాధారణమేమీ కాదు. అయితే హత్య, అత్యాచారం వంటి ఘోరమైన నేరాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న వారికి చాలా అరుదుగా ఉపశమనాలు లభిస్తాయి. బానో, ఆమె కుటుంబం న్యాయం కోసం ధైర్యంగా, అలుపెరుగని పోరాటం చేశాయి. ఈ పోరాటం ఇలాగే కొనసాగాలి.

మానవత్వం, సమానత్వ భావనలకు బలం ది టెలిగ్రాఫ్

21 సంవత్సరాల బిల్కిస్ బానో ఐదు నెలల గర్భిణిగా ఉన్నప్పుడు ఆమెపై సామూహిక అత్యాచారం జరిపిన వారికి న్యాయస్థానం విధించిన యావజ్జీవ కారాగార శిక్షను తగ్గించడంతో విద్వేష రాజకీయాలకు, హింసకే విజయం లభించిందన్న భావన వ్యక్తమైంది. అయితే తాజాగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలలో పదును చూస్తుంటే ఇటీవలి సంవత్సరాలలో దేశంలో చట్టమనేదే లేదన్న అభిప్రాయాన్ని మార్చుకోవాల్సి వస్తుంది. నేర స్వభావం దిగ్భ్రాంతి కలిగించింది. చాలా మందికి ఆందోళన కలిగించింది. అత్యాచార కేసులలో సాక్షులను, బాధితులను బెదిరించడం, కొన్ని సందర్భాలలో హతమార్చడం సర్వసాధారణమై పోయింది. అణచివేత ప్రయత్నాలకు రాజ్యం మద్దతుగా నిలవడం ప్రజలలో భయాన్ని, కోపాన్ని, అపనమ్మకాన్ని కలిగించింది. హింసా రాజకీయాలకు, లింగ సంబంధమైన విద్వేషాలకు, సాంస్కృతిక ఆధిపత్యానికి మహిళలే సహజంగా లక్ష్యాలుగా మారుతున్నారు. బిల్కిస్ బానో దానికో ఉదాహరణ. ఆమె కూడా మైనారిటీ మహిళే. ఈ కారణాలన్నీ సుప్రీంకోర్టు తీర్పుకు బలం చేకూర్చాయి. మానవత్వం, సమానత్వం అరుదుగా కన్పిస్తున్న ఈ కాలంలో ఈ తీర్పు ఆ భావనలకు బలం చేకూర్చింది.

రాజకీయ అవసరాలకు వాడకూడదు ది టైమ్స్ ఆఫ్ ఇండియా

అన్ని కేసులలోనూ విధానపరమైన భద్రత అవసరం. న్యాయ వ్యవస్థలో ఉపశమనం అనేది అంతర్భాగం. అయితే దానిని రాజకీయ అవసరాల కోసం ఉపయోగించకూడదు. దోషుల శిక్షాకాలాన్ని తగ్గించడంలో గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పక్షపాతపూరితమైన నిర్బంధాల ద్వారానే కాదు...సందేహాస్పదమైన ఉపశమన చర్యల ద్వారా కూడా న్యాయం లభించదు. భయానకమైన నేర స్వభావం కారణంగా దోషులకు కల్పించిన ఉపశమనం వివాదాస్పదమైంది. నేర స్వభావం భయానకమైనది కాబట్టే నిందితులకు జీవిత ఖైదు పడింది.

ప్రభుత్వానికి అభిశంసనే : ది హిందూ

న్యాయమూర్తులు బీవీ నాగరత్న, ఉజ్జల్ భూయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ తన తీర్పులో రాష్ట్ర ప్రభుత్వం దోషులకు సహకరించిందని తెలిపింది. ప్రభుత్వం దోషులతో కలిసి చట్టాన్ని ఉల్లంఘించిందని, అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పేర్కొంది. సుప్రీం తీర్పు నిస్సందేహంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంసించింది. ఇది ప్రభుత్వానికి చెంపపెట్టు. వ్యవస్థల సామర్థ్యంపై అనుమానాలు రేకెత్తుతున్న ప్రస్తుత పరిస్థితులలో ఈ తీర్పు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించింది. శిక్షాకాలం పూర్తి కాకముందే దోషులకు ఉపశమనం కల్పించడాన్ని వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉంటుంది. వారికి స్వేచ్ఛ ప్రసాదిస్తే బాధితులపై, సమాజంపై పడే ప్రభావాన్ని పరిశీలించకుండా నిర్ణయం తీసుకోకూడదు. మానవతను పరిగణనలోకి తీసుకొని ఉపశమన విధానాన్ని రూపొందించుకోవాలి. చట్టాన్ని ఉల్లంఘించకుండా, సమాజ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి. అయితే ఈ కేసులో ఆ నిబంధనలేవీ పాటించలేదు.

విద్యుత్ ప్రయివేటీకరణ చర్యలు వేగవంతం

బిల్లు ఆమోదం పొందకముందే ఆచరణలోకి...

- స్మార్ట్ మీటర్ల ఏర్పాటు దానిలో భాగమే
- ప్రయివేటు చేతుల్లోకి వినియోగదారుల డేటా
- కేంద్రం కుట్రల్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఈఈఎఫ్ఐ వర్కింగ్ కమిటీ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలో విద్యుత్ ప్రయివేటీకరణ చర్యలు వేగవంతం అవుతున్నాయని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఈఈఎఫ్ఐ) ఆందోళన వ్యక్తం చేసింది. పార్లమెంటులో విద్యుత్ సవరణ చట్టం ఆమోదం పొందకముందే దానిలోని అంశాల్ని దశలవారీగా కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తున్నదనీ, ఇలాంటి నిర్ణయాల పట్ల విద్యుత్ ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కేంద్రం కుట్రల్ని ప్రజల్లోకి విద్యుత్ ఉద్యోగులు విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈఈఎఫ్ఐ వర్కింగ్ కమిటీ రెండ్రోజుల సమావేశాలు మంగళవారంనాడిక్కడి ఐఎమ్ఏ హాల్‌లో ప్రారంభమయ్యాయి. సీఐటీయూ ఆలిండియా ఉపాధ్యక్షులు స్వదేశ్ దేవరాయ్ ఈఈఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించి, సమావేశాలు ప్రారంభించారు. ఈఈఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రశాంత నంది చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో ఉపాధ్యక్షులు సుభాష్ లాంబా, ఎస్ హరిలాల్, సురేష్ రాఠీ, సూరిబాబు, దీపా కే రాజన్, జితేన్ నంది కోశాధికారి ఎస్ రాజేంద్రన్ తదితరులు పాల్గొని, మాట్లాడారు. విద్యుత్ సవరణ బిల్లులో పొందుపర్చిన ప్రీ పెయిడ్ మీటర్ల ఏర్పాటును కేంద్రం అమల్లోకి తెస్తున్నదనీ, దీనికోసం అదానీకి సంబంధించిన కంపెనీ ఇప్పటికే కార్యరంగంలోకి దిగిందని చెప్పారు. విద్యుత్ పంపిణీ సంస్థల ఆస్తుల్ని ప్రయివేటుకు కట్టబెట్టే చర్యలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి అమల్లోకి తెస్తున్నారని తెలిపారు. కానీ విద్యుత్ ఉద్యోగుల మెరుపు ఆందోళనలు కేంద్రం దూకుడును తాత్కాలికంగా నిలువరించగలుగుతున్నాయన్నారు. తమ ఆందోళనల్లో ప్రజల్ని కూడా భాగస్వాముల్ని చేసుకోగలిగితే, మోడీ సర్కారు ప్రయివేటు, కార్పొరేటీకరణ విధానాలను పూర్తిగా తిప్పికొట్టగలమనే విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యుత్ వినియోగదారుల డేటా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులు, సంస్థల చేతికి ఇచ్చిందనీ, దీని ఆధారంగానే వారు ప్రజల వద్దకు వెళ్తున్నారని వివరించారు. పార్లమెంటు ఎన్నికలకు ముందే విద్యుత్‌రంగ సంక్షోభాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్మికులు, ప్రజలు రైతు సమస్యల్ని గాలికి వదిలేశారనీ, మతతత్వాన్ని రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. 'ఒకేదేశం- ఒకే ఎన్నిక' పేరుతో దేశాన్ని తమ ఆధీనంలో ఉంచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కొన్ని రాష్ట్రాల్లో సెంట్రల్ పే కమిషన్‌ని అమలు చేస్తూ, పెన్షన్ హక్కులను కాల రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదనీ, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులకు ఆదాయపన్ను ఎలాంటి ఊరట కల్పించలేదని వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. విద్యుత్‌రంగ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలకు ఈఈఎఫ్ఐ ముందు వరుసలో ఉంటుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు, కార్యదర్శులు గోవర్ధన్, కుమారచారి, ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌ను జగన్ కలవకపోవడం సరైందికాదు

టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఏపీ సీఎం జగన్ కలవకపోవడం సరైన పద్ధతి కాదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ చెప్పారు. దీనిపై వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని కుసంస్కారంగా మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సుధాకర్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పొరుగు రాష్ట్ర సీఎం వచ్చినపుడు ఇక్కడి సీఎంను కలవడం పద్ధతి అని తెలిపారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి దీన్ని పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో ఉమ్మడిగా ఉన్న ఏపీ, తెలంగాణ ప్రాంతాలు మధ్య అనేక అంశాలు పెనవేసుకొని ఉన్నాయని గుర్తుచేశారు. విభజన సమస్యలు, నీటి పంపకాలు, విద్యుత్, ఉద్యోగుల అంశాలపై మాట్లాడుకోవాల్సిన అవసరముందని చెప్పారు. ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు. కానీ ఏపీ సీఎం జగన్ వ్యక్తిగత అంశాల కోసమే వచ్చి, మిగతా వాటిని విస్మరించారని విమర్శించారు. తప్పులన్నీ వారివైపు ఉన్నప్పటికీ, వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని అహంభావంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో జగన్ కేవలం మూడు నెలలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉంటారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అహకారంతో మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో అడ్రస్ లేకుండా పోయారనీ, ఏపీలో వైసీపీ కూడా అదే మాదిరిగా పోవడం ఖాయమని తెలిపారు.



సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

ప్రజావాణిలో వినతిపత్రం అందజేసి సీఐటీయూ నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం వేతనాలు పెంచాలని ఎస్‌సికెఎస్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఈ మేరకు వారు ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజావాణిలో వ్యక్తిగతంగా వినతిపత్రాలు అందజేయడానికి 11 డివిజన్ల నుంచి అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసవేతనాల జీవోలను విడుదల చేసి ఏండ్లు గడస్తున్నా నేటికీ వాటిని గెజిట్ చేయకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. దీనివల్ల కాంట్రాక్టు కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వాపోయారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అందక, ఇచ్చిన జీవోలు అమలు కాక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా జీవో నెంబర్ 22ను గెజిట్ చేయాలని కోరారు. హైకోర్టు సైతం కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులు ఎంతో నమ్మకంతో గత ప్రభుత్వాని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు.

మొత్తం 1,906 వినతులు

ప్రజావాణికి అనుహ్యా స్పందన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. అర్జీదారుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుండటంతో ప్రజలు అధిక సంఖ్యలో అక్కడికి వస్తున్నారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను అధికారులు తెలుసుకునీ, వారి అర్జీలను తీసుకునీ, ప్రతి అర్జీకి ఒక నంబర్‌ను కేటాయిస్తున్నారు. అలాగే దరఖాస్తుదారుల రిఫరెన్స్ కోసం వారి సెల్ ఫోన్ నంబర్‌కు సంక్షిప్త సందేశం కూడా పంపుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గత నెల 8న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 1,906 వినతి పత్రాలు అందాయని ప్రజా భవన్ అధికార వర్గాలు తెలిపాశాయి.

సోలార్‌పై దృష్టి పెట్టండి

'రెడ్కో'పై డిప్యూటీ సీఎం సమీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భవిష్యత్ విద్యుత్ అవసరాల కోసం తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివద్ధి సంస్థ (టీఎస్‌రెడ్కో) సోలార్‌పై దృష్టి పెట్టాలని డిప్యూటీ ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. మంగళవారంనాడాయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో టీఎస్ రెడ్కోపై ఇంధనశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ఏఎమ్ రిజ్వితో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సోలార్ విద్యుదుత్పత్తిని పెంచేందుకు గృహ వినియోగదారులకు ఆయా పథకాలు, రాయితీలపై అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని చెప్పారు. గహ, వాణిజ్య భవన సముదాయాలపై సోలార్ విద్యుదుత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కిలో వాట్ నుంచి మూడు కిలో వాట్స్ వరకు కిలో వాట్‌కు రూ.18 వేల సబ్సిడీ లభిస్తుందనీ, మూడు కిలో వాట్స్ నుంచి పది కిలో వాట్స్ వరకు కిలో వాట్‌కు రూ. 9వేలు రాయితీ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా టీఎస్ రెడ్కో సంస్థ నిర్వహణ, బోర్డు కమిటీ, అమలు చేస్తున్న పథకాలు, సిబ్బంది పని తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ సంస్థ వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ జానయ్య వివరించారు.





సీఎంతో గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధుల బేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ ప్రతినిధి బందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మంగళవారం భేటీ అయింది. హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ యాదవ్‌తో పాటు ఇతర ప్రతినిధులు సీఎంను కలిసి చర్చలు జరిపారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, ఫర్నిచర్, కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా సూచించారు. ఇప్పటికే చేపట్టిన ఆయిల్ పామ్, డెయిరీ బిజినెస్‌ను మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్‌ను ప్రోత్సహించాలని సీఎం అన్నారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

సంపాదకీయం

చెంపపెట్టు తీర్పు

కండ్ల ముందే మూడేండ్ల బిడ్డను బండరాయికి మోది చంపేశారు. కుటుంబంలో 14 మందిని పోగొట్టుకున్నారు. ఆమెపై పైశాచికంగా సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అయినా ఆ బాధంతా కడుపులో దాచుకుంది. నేరస్తులకు శిక్ష పడేంత వరకు పోరాడింది బిల్కిస్ బానో. చివరకు ముంబై కోర్టు దోషులకు జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును దేశమంతా హర్షించింది. ఇలాంటి నీచులను ఎవరు మాత్రం క్షమించగలరు. కానీ బేటీ పఢావ్-బేటీ బచావ్ అంటూ నిత్యం జపించే బీజేపీ ప్రభుత్వం మాత్రం క్షమించాలని భావించింది. ఆ పార్టీ ఆధ్వర్యంలోని గుజరాత్ ప్రభుత్వం గత ఏడాది ఆజాదీ అమృత్ మహోత్సవాల సందర్భంగా ఆ నీచులకు క్షమాభిక్ష ప్రకటించింది. స్వేచ్ఛగా నేరాలు చేయమంటూ హారతులిచ్చి మరీ బయటకు వదిలేసింది బీజేపీ. దేశం నివ్వెరపోయింది. ఆ క్షమాభిక్షను కొట్టివేస్తూ తాజాగా సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసిందని మొట్టికాయలు కూడా వేసింది.

> ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అలాగే రూల్ ఆఫ్ లాను ఏమాత్రం పాటించలేదు. ఎంతో మంది చిన్న చిన్న నేరాలు చేసి ఏండ్లుగా జైళ్ళలో మగ్గుతున్నారు. నేరం రుజువు కాకుండానే శిక్ష అనుభవిస్తున్నారు. వారందరిపై లేని ప్రేమ అత్యంత నీచమైన, హేయమైన నేరం చేసిన వీరిపై ఎందుకో! అత్యున్నత న్యాయస్థానం కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసుల్లో దోషులపై జాలి చూపించాల్సిన అవసరమే లేదని స్పష్టం చేసింది.

బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్‌లో 2002లో మత ఘర్షణలు చెలరేగాయి. అల్లరి మూకలు వేలమందిపై దాడులు చేశారు. మాటల్లో చెప్పలేని, అక్షరాల్లో రాయలేని దారుణాలు చేశారు. ఎంతో మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారు. కానీ ఇప్పటివరకు ఎవరిపైనా ఒక్క కేసూ కూడా లేదు. కొంతమంది పోరాటాల ఫలితంగా కొన్ని కేసులపై విచారణ జరిగింది. అలాంటి వాటిలో బిల్కిస్‌బానో కేసు ఒకటి. వాస్తవానికి ఏ రాష్ట్రంలో నేరం జరిగితే అదే రాష్ట్రంలో విచారణ జరగాలి. కానీ బీజేపీ పాలిస్తున్న గుజరాత్ రాష్ట్రంలో బాధితులకు న్యాయం జరగదని భావించిన సుప్రీంకోర్టు కేసు విచారణను మహారాష్ట్ర కోర్టుకు అప్పగించింది.

అల్లర్ల సమయంలో ఐదు నెలల గర్భిణి అయిన బిల్కిస్ బానోతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై హిందూ అల్లరి మూక సామూహిక లైంగిక దాడికి పాల్పడి, 14 మందిని హత్య చేసింది. ఈ కేసుపై మహారాష్ట్ర కోర్టులో విచారణ జరిగింది. కోర్టు 11 మందికి జీవిత ఖైదు విధించింది. అయితే ఆ అల్లర్ల సమయంలో అధికారంలో ఉన్న అదే బీజేపీ 2022లో ఆగస్టు 15న ఆ దుర్మార్గులకు క్షమాభిక్ష ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ అనేక మంది సుప్రీంకోర్టులో



పిటిషన్లు వేశారు. వీరిలో బిల్కిస్‌బానో కూడా ఒకరు. వీటన్నింటినీ పరిశీలించిన సుప్రీం డివిజన్ బెంచ్ జస్టిస్ బి.వి. నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. సోమవారం బెంచ్ కొన్ని కీలకమైన విషయాలను ప్రస్తావించి గొప్ప తీర్పు ఇచ్చింది.

ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వం 'దోపిడీ దారులకు సహకరించింది' అని పేర్కొంది. మహారాష్ట్ర కోర్టు శిక్ష విధించిన ఆ దోషులను ముందస్తుగా విడుదల చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని బల్లగుద్ది మరీ చెప్పింది. కానీ గుజరాత్ పాలకులు ఈ ప్రాథమిక సూత్రాన్ని కూడా పాటించలేదు. ఎంతటి నేరాలు చేసినా తమవారిని కాపాడుకోవాలని తపించే వారు నీతి సూత్రాలు పాటిస్తారనుకోవడం మన అత్యాశే అవుతుంది.

దోషులలో ఒకడైన రాదేశ్యామ్ గుజరాత్ కోర్టుకు అందించిన పిటిషన్‌లో ఉన్నవన్నీ అబద్ధాలే అని, వాస్తవాలను కప్పిపుచ్చి కోర్టును మోసం చేసి బెయిల్ పొందారని కూడా సుప్రీం బయట పెట్టింది. అలాగే ముందస్తు బెయిల్ ఇవ్వడానికి గుజరాత్ ప్రభుత్వం అప్పట్లో చెప్పిన మరో కారణం దోషుల పశ్చాత్తాపం. అయితే ముంబై కోర్టు తీర్పు ఇచ్చే సమయంలో దోషులకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించింది. ఆ మొత్తాన్ని బిల్కిస్ బానోకు చెందాలని స్పష్టంగా చెప్పింది. కానీ ఇప్పటివరకు అది వారు కట్టలేదు. పైగా జైలు శిక్ష పడ్డప్పటి నుండి ఏడాదికి ఆరేడు నెలలు స్థానిక పోలీసులు, బీజేపీ నాయకుల సాయంతో రాజాల్లా బయటకు వస్తూనే ఉన్నారు. ఇలాంటి వారిలో పశ్చాత్తాపం ఏ వైపు నుండి కనిపించిందో గుజరాత్‌ను పాలిస్తున్న బీజేపీ పాలకులకే ఎరుక. ఇక సుప్రీం చెప్పిన మరో విషయం ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అలాగే రూల్ ఆఫ్ లాను ఏమాత్రం పాటించలేదు. ఎంతోమంది చిన్న చిన్న నేరాలు చేసి ఏండ్లుగా జైళ్ళలో మగ్గుతున్నారు. నేరం రుజువు కాకుండానే శిక్ష అనుభవిస్తున్నారు. వారందరిపై లేని ప్రేమ అత్యంత నీచమైన, హేయమైన నేరం చేసిన వీరిపై ఎందుకో! అత్యున్నత న్యాయస్థానం కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసుల్లో దోషులపై జాలి చూపించాల్సిన అవసరమే లేదని స్పష్టం చేసింది. దోషులను రెండు వారాల్లో లొంగిపొమ్మని ఆదేశించింది.

సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు నిజంగా హర్షణీయం. దోషులకు మద్దతు పలుకుతున్న వారికి చెంపపెట్టు. అయితే సుప్రీం వారికి రెండు వారాలు గడువిచ్చింది. ఈ లోపు తమ రాజకీయ బలాన్ని అడ్డుపెట్టుకొని తప్పించుకునే అవకాశం కూడా లేకపోలేదు. గతంలో తీర్పు ఇచ్చిన మహారాష్ట్రను ప్రస్తుతం పాలిస్తున్నది కూడా బీజేపీనే. కోర్టు చెప్పిన ప్రమాణాలను లక్షపెట్టకపోతే అక్కడి నుండి క్షమాభిక్ష తెచ్చుకోవడం వారికేం కష్టం కాదు. ఏం జరుగుతుందో వేచి చూద్దాం..!

షేక్ హసీనా విజయం : చైనాకు మరింత దగ్గరగా బంగ్లాదేశ్!

డెబ్బయ్యారు సంవత్సరాల షేక్ హసీనా వరుసగా బంగ్లాదేశ్‌లో నాలుగవసారి అధికారానికి వచ్చారు. ప్రస్తుతం ప్రపంచంలో అధికారంలో ఉన్న మరే దేశ మహిళ ఎవరూ ఇంత దీర్ఘకాలం పదవిలో లేరు.పార్లమెంటులోని 350 స్థానాలకు గాను 300 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి. మరో 50 సీట్లను మహిళలకు కేటాయించారు. పార్లమెంటులో తెచ్చుకున్న సీట్ల దామాషాకు అనుగుణంగా ఆయా పార్టీల నుంచి మహిళను నామినేట్ చేస్తారు. ఆదివారం నాడు జరిగిన ఎన్నికల్లో ఆమె నాయకత్వంలోని అవామీ లీగ్ పార్టీ 222 సాధించింది.ఆమెకు మద్దతు ఇస్తున్న కూటమిలోని చిన్న పార్టీలు, స్వతంత్రులను కూడా కలుపుకుంటే మద్దతు ఇంకా ఎక్కువే ఉంటుంది. రద్దయిన పార్లమెంటులో అవామీ లీగ్‌కు 306 స్థానాలున్నాయి. పదిహేడు కోట్ల మంది జనాభా ఉన్న ఇక్కడ ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి), పరిమితమైన బలం కలిగిన కొన్ని కమ్యూనిస్టు, ఇతర వామపక్షాలతో కూడిన కూటమి, ఇతర చిన్న పార్టీలు ఈ ఎన్నికలను బహిష్కరించాయి.


ఎం కోటేశ్వరరావు
8331013288


> తన దారికి రాని దేశాల మీద మానవహక్కుల ఉల్లంఘన పేరుతో అమెరికా దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ మీద కూడా అదే అస్త్రాన్ని ప్రయోగించింది. ఈ కారణంగా కూడా హసీనా సర్కార్ చైనాకు మరింత చేరువైంది. 2021లో అమెరికా నిర్వహించిన ప్రజాస్వామ్య సదస్సుకు బంగ్లాదేశ్‌ను ఆహ్వానించలేదు. అప్పుడు చైనా రాయబారి బంగ్లాకు మద్దతుగా నిలిచారు.తన ఇండో-పసిఫిక్ వ్యూహం (క్వాడ్)లో చైనాకు వ్యతిరేకంగా కలసి రావాలని జోబైడెన్ తెచ్చిన ఒత్తిడిని బంగ్లా తిరస్కరించింది. ప్రచ్ఛన్న యుద్ధ ఆలోచనలు, కూటమి రాజకీయాలకు బంగ్లాదేశ్ దూరంగా ఉండాలని 2022లో చైనా బహిరంగంగానే హితవు చెప్పింది. దాంతో తాము అలీన విధానంతో స్వతంత్ర వైఖరిని అనుసరిస్తామని తరువాత బంగ్లాదేశ్ ప్రకటించింది.

ఎన్నికలను తటస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరపాలని, ప్రతిపక్షాల అణచివేతకు నిరసనగా తాము పోటీ చేయటం లేదని అవి ప్రకటించాయి.

ఈ ఎన్నికలలో ఓటర్లు చాలా తక్కువ మంది పాల్గొనటాన్ని బట్టి పాలకపక్షం మీద తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు చెప్పవచ్చు.2018లో జరిగిన ఎన్నికల్లో 80.2, అంతకు ముందు 61.29శాతం ఓట్లు పోలుకాగా తాజాగా 41.8శాతమే నమోదైంది. బంగ్లాదేశ్‌లో ఎవరు అధికారంలో ఉన్నా ఎన్నికల అక్రమాల ఆరోపణలు, విమర్శలు, బహిష్కరించటాలు మామూలే. తమ ప్రభుత్వం మీద వచ్చిన విమర్శలను హసీనా తిరస్కరించారు, స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరిగినట్లు చెప్పారు. పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం సాగించిన పోరు ఫలించి 1971లో స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడింది. ఆ విముక్తి పోరాటానికి నాయకత్వం వహించి బంగ బంధుగా పేరు తెచ్చుకున్న తొలి ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ కుమార్తె షేక్ హసీనా. 1975లో మిలిటరీ తిరుగుబాటులో ముజిబుర్ పాటు కుటుంబ సభ్యులందరినీ చంపివేశారు. ఆ సమయంలో విదేశాల్లో ఉన్న హసీనా, ఆమె సోదరి రెహనా, హసీనా భర్త ఎంఎ వాజెద్ మియా ఢిల్లీలో అణుశాస్త్రవేత్తగా పని చేస్తుండటతో అతను, వారి పిల్లలు కూడా హత్యాకాండ నుంచి తప్పించుకున్నారు. తొలుత వారు జర్మనీలో, తరువాత మనదేశంలో ఆశ్రయం పొందారు. ఆమె ప్రవాసంలో ఉండగానే 1981లో అవామీ లీగ్ నేతగా ఎన్నికయ్యారు. తొలుత ప్రతిపక్ష నేతగా ఆ తరువాత 1996 నుంచి 2001వరకు తొలిసారి ప్రధానిగా పని చేశారు. రెండవ సారి 2009లో బాధ్యతలు చేపట్టి అదే పదవిలో కొనసాగుతున్నారు. మొత్తమ్మీద ఇప్పటివరకు ఆమె మీద పందొమ్మిది సార్లు హత్యా ప్రయత్నాలు జరిగినట్లు చెబుతారు. మత తీవ్రవాదులను అణచివేసిన నేతగా పేరుతెచ్చుకున్నారు. ఆరుపదుల వయస్సులో రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఆమె ప్రకటించినప్పటికీ 76 సంవత్సరాలు వచ్చినా కొనసాగుతూనే ఉన్నారు. ఆమె సోదరి రెహనా లేదా కుమారుడు సాజిద్ వాహెద్ రాజకీయ వారసులుగా వస్తారని చెబుతున్నారు. ముజిబుర్ రహమాన్ హత్య తరువాత మిలిటరీ నియంత జియావుర్ రహమాన్ అధ్యక్షుడిగా అధికారానికి వచ్చాడు. 1978లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీని ఏర్పాటు చేశాడు.1981లో మిలిటరీ తిరుగుబాటులో హతమయ్యాడు. తరువాత ఆ పార్టీకి భార్య ఖలీదా జియా నేతృత్వం వహించటమే కాదు, రెండుసార్లు ప్రధానిగా పనిచేశారు. తాజా ఎన్నికలను బహిష్కరించారు. జియాఉర్ రహమాన్ అధికారంలో ఉండగా ముస్లిం ఛాందసవాదులను ప్రోత్సహించి ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు చూశాడు. వర్తమాన రాజకీయాల్లో బిఎన్‌పి మితవాద పార్టీగా ఉంది. దానికి జమాయతే ఇస్లామీ పార్టీ మద్దతు ఇస్తున్నది. మరో మిలిటరీ నియంత ఎర్షాద్ అధికారాన్ని చేజిక్కించుకోవటంతో అతగాడిని గద్దెదించేందుకు షేక్ హసీనా-ఖలీదా జియా ఇద్దరు చేతులు కలిపి ఆందోళనలు నిర్వహించారు. ఎర్షాద్ పదవి నుంచి దిగిన తరువాత ఇద్దరూ ప్రత్యర్ధులుగా మారారు.

షేక్ హసీనా పదవీ కాలంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. కరోనా ముందు వరకు మెరుగ్గా కనిపించిన ఆర్థిక స్థితి తర్వాత ఇప్పటివరకు కోలుకోలేదు.దాంతో 470 కోట్ల డాలర్ల రుణం కోసం ఐఎంఎఫ్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. ధరలు ప్రత్యేకించి ఆహారద్రవ్యోల్బణం చాలా ఎక్కువగా ఉంది.కరెన్సీ విలువను తగ్గించటంతో జనజీవితాలు అతలాకుతలమయ్యాయి. దాంతో ప్రధాన ఎగుమతి పరిశ్రమ రెడీమేడ్ దుస్తుల తయారీ రంగంలో కార్మికులు సమ్మెలకు దిగారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 40 నుంచి 17 బిలియన్ డాలర్లకు తగ్గాయి. అవి మూడు నెలల దిగుమతులకు మాత్రమే సరిపోతాయి. ఈ ఏడాది విదేశీ చెల్లింపులు ఎక్కువగా ఉండటంతో పరిస్థితి ఇంకా దిగజారవచ్చని చెబుతున్నారు. బంగ్లా విముక్తి పోరాట సమయంలో పాకిస్థాన్ పాలకులతో చేతులు కలిపిన విద్రోహులను శిక్షించేందుకు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. విచారణ జరిపి అనేక మందిని ఉరితీశారు. హేతువాదులను శిక్షించేందుకు, ఇస్లాంను కించపరిచేవారిని దండించేందుకు కొత్త చట్టాలను తేవాలంటూ హిఫాజత్ ఇ ఇస్లామ్ అనే మితవాద సంస్థ పుట్టుకు వచ్చింది.లౌకికవాదులు, హేతువాదులను ఇస్లామిక్ స్టేట్, ఆల్‌ఖైదా వంటి సంస్థలకు చెందిన వారు అనేక మందిని హత్య చేశారు. వారిపట్ల కఠినంగా వ్యవహరించి మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ అమెరికా, ఐరోపాలోని మానవహక్కుల సంస్థలు విమర్శలు చేశాయి. ఎన్నికలను తటస్థ ఆపద్ధర్మ ప్రభుత్వం నిర్వహించాలన్న నిబంధనను 2014 ఎన్నికల్లో హసీనా ప్రభుత్వం రద్దు చేసింది. ఆ కారణంతో బిఎన్‌పి 2014 ఎన్నికలను బహిష్కరించింది. ఇప్పుడూ అదే చెప్పింది.

తాజాగా ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదని అమెరికా, బ్రిటన్ ఆరోపించాయి. వర్తమాన ప్రపంచ రాజకీయాల్లో బంగ్లాదేశ్ ఈ దేశాలకు అనుకూలంగా లేకపోవటమే దీనికి కారణం అని చెప్పవచ్చు. ఒక దేశ అంతర్గత అంశాల్లో మరొక దేశం జోక్యం చేసుకోవటం, వ్యాఖ్యానించటం తగనిపని, నిజంగా అక్రమాలు జరిగితే అక్కడి జనమే తేల్చుకోవాలి తప్ప మరొకరికి హక్కు లేదు.మరోవైపున చైనా, రష్యా, భారత్‌లు హసీనాను అభినందించాయి. ఆ మేరకు రాయబారులు ఆమెను కలిశారు. ప్రధాని నరేంద్రమోడీ ఫోన్ చేసి హసీనాకు అభినందనలు తెలి



పారు. బంగ్లాదేశ్‌లో ఉన్న ఏకైక అణువిద్యుత్ కేంద్రాన్ని నిర్మించిన రష్యా రానున్న రోజుల్లో మరింతగా సహకరిస్తామని ప్రకటించింది. ఎన్నికలకు ముందు బంగ్లాదేశ్ విదేశాంగ విధానం గురించి అనేక కథనాలు వచ్చాయి. చైనా ఇస్తున్న అప్పులతో అది మరొక శ్రీలంకగా మారుతుందన్న ప్రచారం వాటిలో ఒకటి. ఇటీవలి కాలంలో రెండు దేశాలు మరింతగా సన్నిహితం కావటమే దీనికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు. అమెరికా, ఇతర దేశాల మాదిరి తాజా ఎన్నికల్లో ఫలానా చర్యలు తీసుకోవాలి అంటూ చైనా ఎలాంటి షరతులను బంగ్లా ప్రభుత్వం ముందు ఉంచలేదు. రెండు దేశాల మధ్య సంబంధాలు పెరగటానికి 2012లో జరిగిన పరిణామం ఒక ప్రధాన కారణం. గంగోత్రి నుంచి ప్రారంభమైన గంగానది ఉపనదిని బంగ్లాదేశ్‌లో పద్మ అంటారు. అది అక్కడ పెద్ద నది. పద్మానది మీద కట్టిన భారీ వంతెన నిర్మాణంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారంటూ ప్రపంచబాంకు ఆ ఏడాది బహిరంగంగా ప్రకటించింది.నిధులు నిలిపివేయటంతో పరువు, ప్రతిష్టలకు సంబంధించిన అంశంగా భావించిన బంగ్లా ప్రభుత్వం చైనాను సంప్రదించగా 360 కోట్ల డాలర్లు ఇచ్చి దాన్ని పూర్తి చేయించింది. రాజధాని ఢాకాతో 21 జిల్లాలను అది అనుసంధానం గావించింది.తరువాత ఇతర దేశాల నుంచి తీసుకున్నట్లుగానే ప్రాజెక్టు రుణాలను చైనా నుంచి కూడా బంగ్లాదేశ్ పొందింది. 2016లో బిఆర్‌ఐ పథకంలో చేరి విద్యుత్ కేంద్రాలు, రైల్వే లైన్లు,రోడ్లు, రేవులు, సొరంగాల వంటి పదిహేడు ప్రాజెక్టులకు రుణాలు పొందింది. అంతే కాదు, తనకు అవసరమైన ఆయుధాల్లో 74శాతం చైనా నుంచి పొందుతున్నది. పశ్చిమ దేశాలతో ప్రత్యేకించి అమెరికా పోల్చుకుంటే ఎంతా లాభసాటిగా ఉండటమే చైనా పెట్టుబడుల వైపు మొగ్గుకు కారణం.

తన దారికి రాని దేశాల మీద మానవహక్కుల ఉల్లంఘన పేరుతో అమెరికా దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ మీద కూడా అదే అస్త్రాన్ని ప్రయోగించింది. ఈ కారణంగా కూడా హసీనా సర్కార్ చైనాకు మరింత చేరువైంది.2021లో అమెరికా నిర్వహించిన ప్రజాస్వామ్య సదస్సుకు బంగ్లాదేశ్‌ను ఆహ్వానించలేదు. అప్పుడు చైనా రాయబారి బంగ్లాకు మద్దతుగా నిలిచారు.తన ఇండో-పసిఫిక్ వ్యూహం(క్వాడ్)లో చైనాకు వ్యతిరేకంగా కలసి రావాలని జోబైడెన్ తెచ్చిన ఒత్తిడిని బంగ్లా తిరస్కరించింది. ప్రచ్ఛన్న యుద్ధ ఆలోచనలు, కూటమి రాజకీయాలకు బంగ్లాదేశ్ దూరంగా ఉండాలని 2022లో చైనా బహిరంగంగానే హితవు చెప్పింది. దాంతో తాము అలీన విధానంతో స్వతంత్ర వైఖరిని అనుసరిస్తామని తరువాత బంగ్లాదేశ్ ప్రకటించింది. అమెరికా చెబుతున్నదానికి భిన్నంగా తైవాన్ ప్రాంతం చైనాలో అంతర్భాగమే అని ఒకే చైనా అని కూడా చెప్పింది. కొల్‌కతాకు 212 నాటికల్ మైళ్ల దూరంలో బంగాళాఖాత తీరంలోని కాక్స్‌బజార్ రేవు ప్రాంతంలో నిర్మించిన జలాంతర్గామి కేంద్రానికి చైనా 120 కోట్ల డాలర్ల సాయం చేసినంత మాత్రాన భారత్ రక్షణకు ఎలాంటి ముప్పు లేదని బంగ్లాదేశ్ ప్రకటించింది. చైనా తమకు ఆర్థిక భాగస్వామి తప్ప రక్షణకు కాదని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో చైనా నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలతో భారత్ కూడా లబ్దిపొందుతుందని ఈశాన్య భారతానికి వేగంగా భూ, జల మార్గాల ద్వారా సరకు రవాణా చేయవచ్చని కొందరు నిపుణులు చెప్పారు. చైనా పెట్టుబడులతో బంగ్లాదేశ్‌కు ఎలాంటి ముప్పులేదని వాటి మీద పెట్టుబడి కంటే లాభాలు ఎక్కువ అని జహంగీర్ నగర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సాహెబా నామ్ ఖాన్ చెప్పాడు.

ఇక చైనా రుణాల గురించి తప్పుడు ప్రచారం బంగ్లాదేశ్ మీద కూడా చేస్తున్నారు.ప్రస్తుతం బంగ్లాదేశ్‌కు 2023లో 7,230 కోట్ల డాలర్ల విదేశీ రుణం ఉంది. వాటిలో ప్రపంచ బాంకు నుంచి 1,820, ఆసియన్ అభివృద్ధి బాంకు నుంచి 1,330, జపాన్ నుంచి 920, రష్యా నుంచి 510, చైనా నుంచి 480, భారత్ నుంచి 102 కోట్లు ఉన్నాయని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఎంఎ అబ్దుల్ మోమెన్ చెప్పాడు. దీన్ని బంగ్లాదేశ్‌కు అన్ని దేశాల నుంచి రుణాలు కావాలి, తీసుకుంటున్నది. ఇవి గాక వివిధ పథకాలకు తీసుకొనే రుణాలు వేరు. అమెరికా తెస్తున్న వత్తిడి, సృష్టించిన పరిస్థితిని చైనా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నదని మన నరేంద్రమోడీ సర్కార్ అమెరికాకు తెలిపినట్లు 2023 ఆగస్టు 28వ తేదీ హిందూస్తాన్ టైమ్స్ పత్రిక రియాజుల్ హెచ్ లస్కర్ పేరుతో ఒక సమీక్ష ప్రచురించింది.ప్రతిపక్ష బిఎన్‌పికి మతోన్మాద జమాతే ఇస్లామీ మద్దతు ఉంది, దానికి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నందున షేక్ హసీనా గెలవటం మన దేశానికి ఊరట కలిగించే అంశమే. ■



బిల్కిస్ బానో కేసులో భారత సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా సిగ్గుతో తలవంచుకొని జాతికి క్షమాపణ కోరాలి. మొత్తం మంత్రివర్గం చెంపలేసుకొని రాజీనామా చేయాలి. సుప్రీంకోర్టు ఈ కేసుపై ఇచ్చిన తీర్పు డా.బీ.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం విలువను మరోసారి పెంచింది. చట్టాన్ని, ధర్మాన్ని కాపాడింది. ఈ కేసులో హంతక రేపిస్టులైన 11 మంది నీచుల విడుదలకు తోడ్పడిన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టి, ఉతికి ఆరేసింది. ఆ రాష్ట్రం మంజూరు చేసిన క్షమాభిక్షను రద్దు చేసి ఆ 11 మంది ముష్కరులను రెండు వారాల్లోగా జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఈ తీర్పుతో గుజరాత్ సర్కార్ మరోసారి తలవంపులకు గురైంది. న్యాయమూర్తులైన జస్టిస్ నాగరత్నమ్మ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల సుప్రీంకోర్టు బెంచ్, 2002 నాటి గుజరాత్‌లో జరిపిన అత్యాచారాల హంతక ముద్దాయిలకు శిక్షాకాలంలో రెమిషన్ ఇవ్వవచ్చుననే నిర్ణయంతో సిఫార్సు చేసిన గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను సుప్రీం తప్పుపట్టింది. ఆ సిఫార్సుని ఆధారం చేసుకుని యావత్ జీవకారాగార శిక్ష అనుభవిస్తున్న వారిని 2022 ఆగస్టు 15న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అసలు అలాంటి రెమిషన్ యధాలాపపు తీర్పునిచ్చే కనీస అర్హత గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి లేనే లేదని సుప్రీంకోర్టు బల్లగుద్ది మరీ స్పష్టం చేసింది.

సత్యం గెలిచింది...

2002లో గోద్రా రైలులో సంభవించిన మారణకాండను వంక పెట్టుకొని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఏలుతున్న గుజరాత్‌లో, సర్వమానవాళి సిగ్గుపడేలా ఒక అమాయకపు ముస్లిం గృహిణిపై, ఇతర వందలాది ముస్లీం ప్రజానీకంపై ఈ దుష్కర పాపిష్టి మతోన్మాద మూకలు ఘోరమైన హత్యాకాండ జరిపారు. ముస్లీం మహిళలపై దారుణంగా రోజుల తరబడి లైంగిక దాడులు చేసారు. అలాంటి బీజేపీ నరహంతకుల దాడుల నుండి తప్పించుకోవటానికి 2002 మార్చి మూడవ తేదీన అహ్మదాబాద్‌కు దగ్గరలోని 'రంధిక్ పూర్' అనే గ్రామం విడిచిపోతున్న వారిలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానో అనే 21 ఏళ్ల ముస్లీం మహిళపై ఈ నరరూప రాక్షసులు అత్యంత హీనంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అభంశుభం తెలియని ఆమె మూడేళ్ల పసి బాలికతో సహా ఏడుగురు కుటుంబ సభ్యులను అత్యంత పాశవికంగా హత్య గావించారు. అప్పటి నుండి ఆ కేసు అనేక మలుపులు తిరిగింది. సి.బి.ఐ ప్రత్యేక కోర్టులో విచారణ చేశారు. గుజరాత్ రాష్ట్రంలో విచారణ జరపటానికి వీలులేదని మహారాష్ట్రలో విచారణను బదిలీ చేసింది. బొంబాయి ట్రయల్ కోర్టు 2008లో ఈ 11 మంది నరహంతక రేపిస్టులకు ఉరి తీయమని ఆదేశించకుండా కేవలం యావజ్జీవ కారాగార శిక్షను మాత్రమే విధించింది. (ఒక రకంగా ఇది కూడా బాధితులకు అన్యాయమే) 2017లో ముంబాయి హైకోర్టు వారి శిక్షను ఖరారు చేసింది. 2019లో సుప్రీంకోర్టు బిల్కిస్ బానోకు రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించమని కూడా గుజరాత్ రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆదేశించింది. (కానీ వారు ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదు.) కొన్ని కోర్టు సవరణలను అడ్డం పెట్టుకుని గుజరాత్ బీజే పీ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలన్న సాకుతో ఇంత తీవ్రమైన నేరస్తులకు 14 ఏండ్ల శిక్షకాలం తరువాత వారికి రెమిషన్ ఇచ్చింది విడుదల చేసింది. (జైలులో కూడా పూర్తికాలం శిక్ష అను భవించలేదు. ఎక్కువకాలం పెరోల్‌పై జైలు బయటే ఉన్నారు.) ఈ సుప్రీంకోర్టు తీర్పులో "వాస్తవాలను దాచి, మోస పూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలు పొందారని వ్యాఖ్యానించింది." నిందితులకు ఉపశమనం మంజూరు చేసేటప్పుడు ఏక రూపత ప్రమాణాలను కూడా పాటించలేదు అని పేర్కొంది.

వాస్తవానికి మహారాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఈ రెమిషన్‌కు సిఫారసు చేసే అధికారం ఉంటుంది. కానీ, ఆ హక్కును అడ్డం పెట్టుకొని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం తనకు లేని అధికారాన్ని ఆపాదించుకొని రెమిషన్‌కు సిఫారసు చేసింది. ఆ విధంగా అత్యంతకర నేరానికి పాల్పడిన 11మంది హంతక, రేపిస్టులకు 75 ఏండ్ల స్వాతంత్ర్య అమృతకాలం అని పేరు పొందిన 2022 ఆగస్టు 15న విడుదల అయ్యే అవకాశం దొడ్డిదారిలో లభించింది. ఈ దుష్టులను గుజరాత్ రాష్ట్ర బీజేపీ నాయకులు పూలదండలతో, అభినందనలతో స్వాగత సత్కారాలు చేశారు. దేశ భక్తులకు చేసినట్లు విజయోత్సవాలు జరిపారు. దేశం దేశమంతా సిగ్గు పడేట్లు చేసిన ఈ సంఘటనను ప్రశ్నిస్తూ బాధితురాలైన బిల్కిస్ బానో తిరిగి సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు. ఈ అన్యాయపు తీర్పును వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం)కు చెందిన పార్లమెంటు మాజీ సభ్యురాలు, ఆజాద్ హింద్ ఫౌజ్‌లో పనిచేసిన కెప్టెన్ లక్ష్మీ కుమార్తె, అయిన సుభాషిణి అలీ, లక్నో విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రూప్ రేఖ వర్మ, జర్నలిస్ట్ రేవతి లాల్ ఇంకా ఇటీవల పార్లమెంటు నుండి బహిష్కృతురాలైన మహువ మొయిత్ర లాంటి వారు కూడా ఈ కేసులో ప్రజా ప్రయోజనాల వాజ్యాన్ని వేశారు. ఈరోజు తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు, తనకు లేని అధికారాలతో ఈ నేరస్తులకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ వచ్చేట్లు చేయటాన్ని తప్పుపట్టిన దృష్ట్యా, తక్షణమే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ నేరస్తుల పట్ల పక్షపాతంతో నిసిగ్గుగా వ్యవహరించినందుకు, నేరస్తులతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయినందుకు బాధ్యత వహించి మంత్రివర్గం మొత్తంగా రాజీనామా చేయాలని ప్రజాస్వామిక వాదులందరూ డిమాండ్ చేస్తున్నారు.

- కోలాహలం రామ్ కిశోర్, 9849328496.

ఆఫ్రికా చేగువేరా - థామస్ సంకరా!

1983 ఆగస్టు 4వ తేదీనాడు ఫ్రెంచ్ అప్పర్ ఓల్టా(నేటి బర్కీనా ఫాసో)లో మార్క్సిస్టు విప్లవకారుడు థామస్ ఇసిడోర్ నోయల్ సంకరా అధికారంలోకి వచ్చాడు. గెలిచిన తరువాత థామస్ సంకరా వలస దేశంపైన ఆధారపడకుండా తన దేశాన్ని ఆర్థిక స్వావలంబనవైపు, సామాజిక-ప్రజాస్వామ్య అభివృద్ధి వైపు నడిపాడు. అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశ పెట్టాడు. తన నాలుగేండ్ల పదవీకాలంలో బర్కీనా ఫాసో రికార్డు స్థాయి ఆర్థికాభివృద్ధిని సాధించింది. ఇలా దేశాన్ని స్వతంత్ర పథంలో నడిపించటం మాజీ వలస పాలకులకు కంటగింపుగా మారింది. ఫ్రెంచ్ సైనిక సహాయంతో జరిగిన ఒక తిరుగుబాటులో సంకరా హత్యకు గురయ్యాడు.


నెల్లూరు నరసింహారావు
8886396999

సంకరా 1949లో పుట్టాడు. ఆయన ఒక క్యాథలిక్ కుటుంబంలో పదో సంతానంగా జన్మించాడు. ఆయన తండ్రి ఫ్రెంచ్ సైన్యంలో పని చేసేవాడు. సంకరా అప్పర్ ఓల్టాలోని మిలిటరీ అకాడమీలో చేరి 1970లో మిలిటరీ ఆఫీసర్ గా క్వాలిఫై అయ్యాడు. తాను మడగాస్కర్‌లో చదువుతున్న కాలంలో మార్క్స్, లెనిన్‌ల రచనలతో పరిచయమేర్పడింది. అప్పుడే ఆయన రాజనీతి శాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రాలకు సంబంధించిన మౌలిక విషయాలను నేర్చుకుని విప్లవ భావాలపట్ల ఆసక్తిని పెంపొందించుకున్నాడు. సంకరా మడగాస్కర్‌లో చదువుతున్న కాలంలోనే ఫ్రాన్స్‌తో దగ్గరి సంబంధాలు కలిగిన ఫిలిబర్ట్ సిరిననా అనే నియంత పాలన అంతమయింది. అలా తన దేశంలో కూడా నియంతృత్వ పాలనను అంతమొందించే అవకాశం ఉంటుందని సంకరా భావించాడు.

తన మాతృదేశమైన అప్పర్ ఓల్టాకు రెండేండ్ల తరువాత తిరిగివచ్చిన తరువాత 1974లో ఈశాన్య అప్పర్ ఓల్టాలోని సంపన్న ప్రాంతాన్ని మాలి కబళించటానికి ప్రయత్నించినప్పుడు సంకర మాలికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పాల్గొన్నాడు. ఆ తరువాత మొరాకోలో సైనికాధికారులైన కొందరు మిత్రులను కలిశాడు. వారిలో బ్లైజ్ కంపోరే, హెన్రీ జోంగో, జీన్ బాప్టిస్టే బౌకరి లింగనీ ప్రముఖులు. వీరందరూ మార్క్సిస్టులే. వీళ్ళు "కమ్యూనిస్టు ఆఫీసర్స్ గ్రూప్" అనే సంస్థను సృష్టించారు. 1981లో సంకారా బుర్కినాబే ప్రభుత్వంలో సమాచార శాఖా మంత్రిగా చేరాడు. ఆ ప్రభుత్వం అంతకు ముందు ఏడాది ఒక సైనిక తిరుగుబాటుతో అధికారంలోకి వచ్చింది. ఆ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని, కార్మిక సంఘాలను అణచి వేస్తున్న తీరు నచ్చక ప్రభుత్వం నుంచి బయటకు వచ్చాడు. 1983లో సంకార తిరిగి ప్రభుత్వంలో ప్రధాన మంత్రిగా చేరాడు. ప్రధాని హోదాలో ఆయన ఢిల్లీలో జరిగిన అలీన ఉద్యమ కాంగ్రెస్‌లో పాల్గొన్నాడు. ఆయన భారత దేశంలో ఉండగా ఫిడెల్ కాస్ట్రోను, మొజాంబిక్ విప్లవకారుడు సమోరా మాచెల్‌ను కలిశాడు.

సంకరా ప్రాచుర్యం పెరుగుతూ ఉంది. సామ్రాజ్యవాద దోపిడీని, నయావలసవాదంపైన ఆధారపడటాన్ని ఆయన ఖండించాడు. అయితే తన విప్లవ భావాలు అప్పటి ప్రభుత్వ అధికారిక విధానాలతో పొసగక ఆయన ప్రధానిగా ఆరు నెలలకు మించి కొనసాగటం సాధ్యపడలేదు. ఎందుకంటే సంకరా ప్రధానిగా కొనసాగితే అప్పర్ ఓల్టా పైన ఆంక్షలను విధించటం జరుగుతుందని ఫ్రెంచ్ అధ్యక్షుడికి ఆఫ్రికా విషయాలలో సలహాదారుగావున్న జీన్ క్రిష్టఫ్ మిట్టరాండ్ బెదిరించాడు. ఫ్రెంచ్ ప్రభుత్వ ప్రోద్బలంతో సంకరాను ప్రధాని పదవి నుంచి తొలగించటమే కాకుండా ఆయన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. అయితే సంకరా నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున నిరసనలు తెలపటంతో మరో మార్గంలేక అధ్యక్షుడు జీన్-బాప్టిస్టే ఓయేద్రాగో ఆయన్ను విడుదల చేయటం జరిగింది. అప్పుడున్న ప్రభుత్వ పాలనలో సామ్యవాద విధానాలను అమలు చేయటం సాధ్యపడదని సంకరాకు అప్పటి రాజకీయ అనుభవం నేర్పింది.

అప్పర్ ఓల్టా ప్రజల జీవితాలను మెరుగుపర్చే ప్రయత్నంలో 1983జూన్ నెలలో తన మార్క్సిస్టు ఆఫీసర్స్ గ్రూప్ సభ్యులతో కలిసి ఆయన సైనిక తిరుగుబాటుకు సన్నద్ధం అవటం మొదలెట్టాడు. 1983 ఆగస్టు4వ తేదీనాడు సంకరా సహచరుడైన బ్లెయిజ్ కంపోరే రాజధానిని ఆక్రమించి దేశాన్ని సంకరా అధ్యక్షతన నేషనల్ కౌన్సిల్ ఫర్ ద రివల్యూషన్(సిఎన్ఆర్) పరిపాలిస్తుందని ప్రకటించాడు. అలా ఒక నూతన ప్రభుత్వం ఏర్పడింది. రాజ్య స్వభావాన్ని మార్చే లక్ష్యంతో సంకరా పాలన సాగింది. స్వతంత్ర ఆర్థికాభివృద్ధిని, సామ్యవాద సమాజాన్ని నిర్మించటం నూతన ప్రభుత్వ ప్రధాన ప్రాధమ్యాలు అయ్యాయి. తమ దేశ వలస పాలన చరిత్రతో తెగతెంపులు చేసుకోవటానికి 1984 ఆగస్టులో అప్పర్ ఓల్టాగా పిలువబడుతున్న తమ దేశం పేరును బర్కీనా ఫాసోగా మార్చటం జరిగింది. మూరే, డ్యులా అనే స్థానిక భాషలలో బర్కీనా ఫోసో అంటే "నిజాయితీపరులైన ప్రజల దేశం" అని అర్థం. నూతన సోషలిస్టు ప్రభుత్వం రాజ్య చిహ్నాలను కూడా మార్చింది. బర్కీనా ఫాసో విప్లవకారుల, ప్రజల ప్రాణత్యాగాలను ప్రతిబింబించటానికి ఎరుపు రంగుతోను, వ్యవసాయ సమృద్ధిని ప్రతిబింబించటానికి ఆకుపచ్చ రంగుతోను జాతీయ పతాకాన్ని రూపొందించి, దానిపైన విప్లవ భావజాలాన్ని ప్రతిబింబించే పసుపు-ఆకుపచ్చ నక్షత్రాన్ని పెట్టారు.

1984 అక్టోబర్ 4వ తేదీనాడు ఐక్య రాజ్య సమితి సాధారణ అసెంబ్లీ 39వ సమావేశంలో సంకరా "పోరాటం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం వస్తుంది" అనే శీర్షికతో ఉపన్యసించాడు. బర్కీనా ఫాసో ఏ సైనిక కూటమిలో చేరదని, అది అలీన దేశంగానే ఉంటుందని ఆయన తన ఉపన్యాసంలో చెప్పాడు. సంకరా పేదరిక నిర్మూలనకు, మహిళల, శిశు సంక్షేమానికి అనేక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. విదేశీ దిగుమతులపైన ఆధారపడని ఆర్థిక వ్యవస్థను స్థాపించటం కోసం అనేక చర్యలను తీసుకున్నాడు. ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని ఆహార ధాన్యాల కొరతరాకుండా అభివృద్ధి చేశాడు. రైతుల సంక్షేమానికి అనేక చర్యలను తీసుకున్నాడు. "సామ్రాజ్యవాదం ఎక్కడుంది?" అనే ప్రశ్నకు "ఒక్కసారి మీరు తినే పళ్ళాలలో దిగుమతైన ఆహారధాన్యాలను చూడండి. వాటిలో సామ్రాజ్యవాదం కనిపిస్తుంది" అని ఆయన చెబుతుండేవాడు.



బర్కీనా ఫాసోలో విజయవంతంగా జరుగుతున్న సామాజిక సంస్కరణలు, ఆ దేశం విదేశీ సహాయాన్ని తిరస్కరించటం ఫ్రాన్స్‌ను, దాని పొరుగునవున్న పూర్వ వలస దేశాలను కలవర పెట్టాయి. 1986లో ఫ్రెంచ్ ప్రభుత్వ చొరవతో ఐవొరీ కోస్టులోని యమౌస్క్రో నగరంలో ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పొరుగు దేశాల నాయకులు సంకరా తీసుకుంటున్న సంస్కరణ కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1987 అక్టోబర్ 15వ తేదీనాడు తన 37వ ఏట సంకరా తాను అధికారంలోకి రావటానికి తోడ్పడిన అదే బ్లైజ్ కంపోరే నాయకత్వంలో జరిగిన సైనిక తిరుగుబాటులో హతుడయ్యాడు. ఫ్రాన్స్, ఐవొరీ కోస్టు దేశాల శత్రుత్వంవల్లనే బర్కీనా ఫాసో సోషలిస్టు అధ్యక్షుడు హత్యకు గురయ్యాడని యావత్ ప్రపంచానికి తెలుసు.

ఫ్రాన్స్ డిక్లాసిఫై చేసిన డాక్యుమెంట్ల ప్రకారం ఫ్రెంచ్ సైన్యం ప్రమేయంతో సంకరా హత్య జరిగినట్టు తేలింది. 2021లో బర్కీనా ఫాసో ప్రభుత్వం సంకరా హత్యపై చేసిన విచారణలో 27సంవత్సరాల పాటు అధికారంలో వున్న కంపోరేకు జీవితకాలశిక్ష పడింది. 2022లో ఇబ్రాయిమ్ ట్రావోరే అనే సైనికాధికారి నేతృత్వంలోని ప్రభుత్వం సంకరాను నేషనల్ హీరో గాను, అక్టోబర్ 15వ తేదీని ఆయనకు స్మృతికి గుర్తుగా జాతీయ దినంగా ప్రకటించింది. అంతేకాకుండా ఆయన పేరిట ఒక మెమోరియల్‌ను నిర్మించబోతోంది. బర్కీనా ఫాసోలో విప్లవానికి, న్యాయ పోరాటానికి, సామాజిక మార్పుకు సంకరా ఒక సజీవ ప్రతీకగా నిలిచాడు. అందుకే ఆయన్ని "ఆఫ్రికా చేగువేరా" అని, ప్రజల బాగుకోసం నిరంతరం పరితపించిన "అత్యంత నిజాయితీపరుడైన అధ్యక్షుడు" అని పిలుస్తుంటారు. ప్రస్తుతం బర్కీనా ఫాసోలోని ప్రభుత్వం తమ అంతర్గత విషయాలలో ఫ్రెంచ్ మాజీ వలస పాలకుల జోక్యాన్ని అనుమతించకుండా సంకరా వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తోంది.

(రష్యా రాజధాని మాస్కోలోని హెచ్ఎస్ఇ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆఫ్రికన్ స్టడీస్ చేపట్టిన "ఆఫ్రికాలో సోషలిస్టు సంప్రదాయాలు" అనే ప్రాజెక్టులో భాగంగా దారియా సుకోవా చేసిన పరిశోధన ఈ వ్యాసానికి ఆధారం.)

మంత్రి తుమ్మలతో రైతు ప్రతినిధుల భేటీ

- వ్యవసాయ రంగ సమస్యలపై చర్చ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అన్నదాతల సమస్యలపై చర్చించేందుకు వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు ప్రతినిధులతో భేటీ అయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, ఖమ్మం జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, భూముల సమస్యలపై న్యాయ సలహాదారు ప్రొఫెసర్ సునీల్, చేతన సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ దొంతి నరసింహరెడ్డి, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మెన్ వై. వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాస్త్రవేత్త అల్తాస్ జానయ్య తదితరులు మంత్రితో చర్చించారు. రైతు బంధు అమలు, ధరణి పోర్టల్ సమస్యలు, రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల జారీ, రుణమాఫీ, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, కల్తీ విత్తనాలు, ఎరువులను ఏ విధంగా అరికట్టాలి, సేంద్రీయ ఎరువులు, బహుళ అంతస్తుల వ్యవసాయ పద్ధతులు, డ్రిప్, చిరు ధాన్యాల సాగు. మామిడి తదితర పండ్ల ప్రాసెసింగ్, మద్దతుధరలు, ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్, శీతల గిడ్డంగులు' తదితరుల అంశాలపై చర్చించారు. భూసార పరీక్షల ఆధారంగా పంటల సాగు మీద దృష్టి సారించడం ద్వారా రసాయన ఎరువులు వాడకం గణనీయంగా తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. తద్వారా భూసార పరిరక్షణకు అవసరమైన రీతిలో నేల భౌతిక, రసాయన గుణాలు మెరుగు పడతాయని రైతుల తమ అనుభవాలను మంత్రికి వివరించారు. మల్టీ లేయర్ క్రాపింగ్ ద్వారా ఒక స్థిరమైన ఆదాయం సంవత్సరం పొడవునా లభించే అవకాశం ఉందని తెలిపారు. పద్ధతులను ప్రవేశ పెట్టాలని కోరారు. భూసార పరీక్షలు, బహుళ అంతస్తుల వ్యవసాయ పద్ధతులపై కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు అవగాహనతోపాటు ఆచరణలో కూడా సహకరిస్తాయని వివరించారు. మార్కెట్లో రైతులకు అన్యాయం జరకుండా కనీస మద్దతు ధరలు దొరికేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోరారు. పంట ఉత్పత్తులకు అదనపు విలువ చేకూరేలా ప్రాసెసింగ్ అవసరమని, శీతల గిడ్డంగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

బ్యాంకుల పనితీరుపై మంత్రి తుమ్మల సమీక్ష

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎపెక్స్ బ్యాంకు, జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకుల పనితీరుపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి రఘునందన్ రావు , ఎపెక్స్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ నేతి మురళీధర్, జనరల్ మేనేజర్ సురేఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు. మూడంచెల సహకార వ్యవస్థ పని తీరు, ఆర్థిక పురోగతి, ఐటీ, పీఏసీఎస్ కంప్యూటరీకరణ, మానవ వనరుల నిర్వహణలో అవలబించిన నూతన విధానాలు తదితర విషయాలను ఎండీ నేతి మురళీధర్ వివరించారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 2020 సవరణ తరువాత సహకర బ్యాంకులు పూర్తిగా రిజర్వ్ బ్యాంకు నియంత్రణలోకి వచ్చాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పావలావడ్డీ రుణాలు, వడ్డీ లేని రుణ బకాయిలు, నిజాం చెక్కర కర్మాగార బకాయిలు వివరాలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సహకార వ్యవస్థ ప్రస్తుత పనితీరుపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. కొన్ని డీసీసీబీలలో సరైన తనఖీ లేకుండా రుణాలు మంజూరు చేయడం వల్ల రికవరిలో సమస్యలు వచ్చాయనీ, వాటిపై సమగ్ర విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు.

ఎక్కువ ప్రశ్నలు అడిగింది మేమే

- బీఆర్‌ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలతో పోలిస్తే పార్లమెంటులో తెలంగాణకు సంబంధించిన అనేకాంశాలపై అత్యధిక ప్రశ్నలు అడిగింది తామేనని బీఆర్‌ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం ఎంపీ స్థానంపై సమీక్ష అనంతరం బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంటులో తెలంగాణ ఏకైక గొంతుక బీఆర్‌ఎస్ మాత్రమేనని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ లోపే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే ఆ పార్టీని నిలేస్తారని హెచ్చరించారు. 2019లో ఖమ్మం జిల్లా నుంచి బీఆర్‌ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారనీ, అయినా ఎంపీగా తనను గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయకుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, రేగా కాంతారావు పాల్గొన్నారు.

ఈ నెల 18 నుంచి వింగ్స్ ఇండియా

- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో ఈ నెల 18 నుంచి 21 వరకు వింగ్స్ ఇండియా- 2024 కార్యక్రమం జరగనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఫిక్కీ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం సచివాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. వింగ్స్ ఇండియా 2024 ఈవెంట్‌ను సజావుగా నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ తయారీదారులు, అనుబంధ విమానయాన సేవలు, అనుబంధ విభాగాలు, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు చెందిన కొన్ని కొత్త తరం విమానాల ప్రదర్శనతో పాటు వివిధ దేశాలు, ఇతర ఉన్నత స్థాయి ప్రముఖుల భాగస్వామ్యంతో ఈ సంవత్సరం ఈవెంట్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బేగంపేట విమానాశ్రయ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులపై శ్రద్ధవహించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రదర్శనకు వచ్చే అంతర్జాతీయ విమానాలకు ఆటంకం కలిగించే అవకాశం ఉన్నందున రెండు రోజుల ముందు అంటే 16వ తేదీ నుంచి విమానాశ్రయ ప్రాంతం చుట్టూ గాలిపటాలు ఎగురవేయడం నిషేధించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అసంగ్బా చుబా అవో తదితరులు పాల్గొన్నారు.

జీవితమంతా నేర్చుకోవాల్సిందే

- రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేర్చుకునే ఆసక్తిని జీవితకాలం కలిగి ఉండాలని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో వంద మంది పేద విద్యార్థినులకు అక్షయ విద్య ఫౌండేషన్ పక్షాన ల్యాప్ టాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఒకరు సాధికారత పొందితే అది మూడు తరాల ఆలోచనలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. పేద విద్యార్థినులను ప్రోత్సహిస్తున్న డొనేట్ ఎ డివైస్ కార్యక్రమం ఉన్నత ఆశయంతో ముందుకెళ్తుందనీ, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షయ విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్.జనార్ధన్, అకడమిక్ అడ్వైజర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిరం కోసం బంగారు పాదుకాలు

- ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అయోధ్య రామ మందిరం కోసం తయారు చేసిన బంగారు పాదుకాలకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలోని రామ మందిరానికి విరాళంగా ఇచ్చేందుకు చల్లా శ్రీనివాస శాస్త్రి పాదుకాలను అద్భుతంగా తయారు చేయించారని ప్రశంసించారు. అయోధ్య ఆలయ అంతర్గత గర్భగుడిలో ప్రతిష్ఠించబడే ఈ పాదుకాలు లెక్కలేనంత మంది భక్తుల పూజలందుకుంటాయని గవర్నర్ తెలిపారు. ఇలాంటి పాదుకాలను శ్రీరామునికి అంకితభావంతో చల్లా శ్రీనివాస శాస్త్రి చేసిన సేవలను ఈ సందర్భంగా తమిళి సై కొనియాడారు.

డీయస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించండి

- ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీయస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు (రెండు వేల మందికి) ఉద్యోగాలను ఇప్పించాలని డీయస్సీ 1998 క్వాలీఫైడ్స్ యూనియన్ కోరింది. ఈ మేరకు హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీయస్సీ-1998లో అధికారులు అనేక అవకతవకలకు పాల్పడి అర్హులైన అభ్యర్థులను నియమించకుండా నాన్ లోకల్ అభ్యర్థులకు పోస్టింగులు ఇచ్చారని తెలిపారు. దీనిపై న్యాయపోరాటం చేసి ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా గత ప్రభుత్వం, అధికారులు ఉద్యోగాలు రాకుండా అడ్డుపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. డీయస్సీ 1998 నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా కాకుండా నాటి తెలుగుదేశం ప్రభుత్వం, అప్పటి అధికారులు ఇష్టానుసారంగా మార్పులు చేసి నియామకాలు చేపట్టారని చెప్పారు. మిగిలిన ఉపాధ్యాయ పోస్టులకు కూడా అర్హులైన అభ్యర్థులున్నప్పటికీ క్యారీ ఫార్వర్డ్ చేసి నోటిఫికేషన్‌కు విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. తమకు ఉద్యోగాలు కల్పిస్తామని అసెంబ్లీలో, బహిరంగసభలో, ప్రగతిభవన్ సమావేశంలో హామీ ఇచ్చిన బీఆర్‌ఎస్ దాన్ని నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్ ఆదుకున్నారు...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అక్కడి డీయస్సీ- 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు (4,567 మందికి) యం.టి.యస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారనే విషయాన్ని కోదండరామ్ దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఉద్యోగాలు కల్పించి ఆదుకునేలా చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు.

మాది ఎంప్లాయీ ఫ్రెండ్లీ సర్కార్

- 1104 డైరీ ఆవిష్కరణలో : మంత్రి జూపల్లి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తమది ఎంప్లాయి ఫ్రెండ్లీ సర్కార్ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన జరగలేదని విమర్శించారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం (1104) డైరీ, క్యాలెండర్‌ను మాజీ ఎంపీ మల్లు రవితో కలిసి మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు దక్కింది రూ.7 లక్షల కోట్ల అప్పు మాత్రమేనని అన్నారు. అప్పుల భారం పెరిగి, పాలన గాడి తప్పిందనీ, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సరిదిద్దే చర్యలు చేపడుతున్నదని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమానికి 1104 యూనియన్ ప్రధానకార్యదర్శి సాయి బాబు అధ్యక్షతవహించారు.

కైట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగే అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో ఆయన బేటీ అయ్యారు. భవిష్యత్‌లో ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని వారిని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హైదరబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా వేడుకను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 16 దేశాలకు చెందిన కైట్ ప్లేయర్స్ పాల్గొనే ఈ ఫెస్టివల్లో దాదాపు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారు తమ ఇంట్లోనే తయారు చేసిన 400 రకాల స్వీట్లతో పాటు తెలంగాణ వంటకాలను ఫుడ్ కోర్టులో విక్రయిస్తారని చెప్పారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 5077 OF 2023
BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
Sri Shaik Shakeel and another ...Defendants

To,
1. Sri Shaik Shakeel
S/o. Shaik Abdullah,
R/o. H. No. 2-3-603/12 /20,
Patel Nagar, Amberpet,
Hyderabad- 500 013
2. Sri Shaik Ibrahim
S/o. Shaik Abdullah,
R/o. H. No. 2-3-603/ 12 /20,
Patel Nagar, Amberpet,
Hyderabad- 500 013

Please take notice that the Plaintiff herein has filed the above suit against you for Recovery of money, before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **09-02-2024.** Therefore you are hereby directed to appear before the said court on **09-02-2024,** either in person or through an advocate at **10:30 A.M** or else the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
Sd/-
R. RAJENDRA PRASAD
Advocate

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 2752 OF 2023
BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
Sri Sakesh Kumar Maroju ...Defendant

To,
Sri Sakesh Kumar Maroju,
S/o. Sri Pundareeka Chary,
R/o. H. No.11-13-1401,
Margadarshi Colony,
Road No.2, Saroornagar, R.R. Dist.,- 500 035

Please take notice that the Plaintiff herein has filed the above suit against you for Recovery of money, before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **16-02-2024.** Therefore you are hereby directed to appear before the said court on **16-02-2024**, either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
Sd/-
RAJENDRA PRASAD
Advocate

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT HYDERABAD
O.S. NO. 2746 OF 2023
BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
Sri Patimeeda Geeta Krishna ...Defendant

To,
Sri Patimeeda Geeta Krishna,
S/o. Sri P. Viswa Siva Prasad,
R/o. Plot No. 85, Flat No. 301, Vivekananda Nagar Colony, Gate-2, Near Venkateshwara Swamy Temple, Kukatpally, Hyderabad- 500 055.

Please take notice that the Plaintiff herein has filed the above suit against you for recovery of money, before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **13-02-2024.** Therefore you are hereby directed to appear before the said court on **13-02-2024,** either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
Sd/-
(R. RAJENDRA PRASAD)
Advocate

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 5083 OF 2023
BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
Mr. Sukumar Raparthi ...Defendants

To
Mr. Sukumar Raparthi
S/o. Sudhakar Raparthi,
R/o. H. No. 2-2-647/201/188,
Near Divyanjali High School,
Bagh Amberpet, Hyderabad- 500 013

Please take notice that the Plaintiff herein has filed the above suit against you for Recovery of money, before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **09-02-2024.** Therefore you are hereby directed to appear before the said court on **09-02-2024** either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
Sd/-
(R. RAJENDRA PRASAD)
Advocate

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 5075 OF 2023
BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
Mr. Mohammed Ibrahim ...Defendant

To
Mr. Mohammed Ibrahim
S/o. Late Mohammed Shareef,
R/o. H. No. 18-12-419/C/2140,
Hafez Baba Nagar, Bandlaguda,
Hyderabad- 500 058

Please take notice that the Plaintiff herein has filed the above suit against you for Recovery of money, before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **09-02-2024.** Therefore you are hereby directed to appear before the said court on **09-02-2024,** either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
Sd/-
RAJENDRA PRASAD
Advocate

పారిశ్రామికాభివృద్ధిలో పాలుపంచుకుంటాం

- మంత్రి సురేఖతో భేటీలో కోకకోలా కంపెనీ ప్రతినిధులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హిందూస్థాన్ కోకాకోలా బేవరేజస్(హెచ్‌సీసీబీ) ప్రతినిధులు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆ కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో భేటీ అయ్యారు. మంత్రిని కలిసిన వారిలో కోకాకోలా బెవరేజేస్ పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్సు, క్లస్టర్ హెడ్ ముకుందు త్రివేది, బాపూయే, ఓఎస్‌డీ సుమంత్ తదితరులున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు రూ.3 వేలకోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామనీ, సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు సామాజికాభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందనీ, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని చెప్పారు.

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. రీజనల్ ఆఫీసు: 2వ అంతస్తు, టి19 టవర్స్, కచ్చలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టబడే ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ లోనును పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు /LAN	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1. శ్రీ. క్రిష్ణ కొడిచర్ల, ఇ.నెం.1-90/3, కొండాపూర్, మసీద్‌బండ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, తెలంగాణ-500084. 2) శ్రీమతి నవిత కొడిచర్ల, ఇ.నెం.1-90/3, కొండాపూర్, మసీద్‌బండ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, తెలంగాణ-500084. LAN NO:AP/HDB/TRKP/A000000042.	30/09/2023	20/11/2023 & Rs. 24,58,196/- (రూపాయలు ఇరవైనాలుగు లక్షల యాభైఎనిమిది వేల ఒకవంద తొంభైఆరు మాత్రమే)
	క్రియేటేచేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరాలు: కొండాపూర్ గ్రామం యొక్క రెస్పెక్ట్ ఏరియా, శేరిలింగంపల్లి మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.168 (పార్ట్)లోని 106చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలంపై నిర్మించిన 94చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ నిర్మితమైన ఏరియా కలిగియున్న ఇంటి నెం.1-90/3 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: కె.బాలయ్య ప్లాట్, దక్షిణం: కె.వల్లయ్య ప్లాట్; తూర్పు: 20అ.వెడల్పురోడ్డు, పడమర: ఆర్.బాలయ్య ప్లాట్.		
2	1) శ్రీ.నాగమణి మేకల, ఇ.నెం.6-286/1/1, వెంకటేశ్వరనగర్, చింతల్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ తెలంగాణ, ఇండియా-500054. ఇక్కడ కూడా: ఇ.నెం.06-296/6/1&2/204, ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, "శ్రీ భవన టవర్స్" వెంకటేశ్వరనగర్, కుత్బుల్లాపూర్ మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ-500054. 2) శ్రీ.నాగమునేయ్య మేకల, ఇ.నెం.6-286/1/1, వెంకటేశ్వర నగర్, చింతల్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ తెలంగాణ, ఇండియా-500054. ఇక్కడ కూడా: ఇ.నెం.06-296/6/1&2/204. ఫ్లాట్ నెం.204. 2వ అంతస్తు, "శ్రీ భవనటవర్స్" వెంకటేశ్వర నగర్, కుత్బుల్లాపూర్ మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ-500054. LAN NO:AP/HDB/SCDB/A000000029.	31-08-2023	20/11/2023 & Rs. 28,14,791/- (రూపాయలు ఇరవైఎనిమిది లక్షల పద్నాలుగువేల ఏడువందల తొంభైఒకటి మాత్రమే)
	క్రియేటేచేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరాలు: వెంకటేశ్వర నగర్, కుత్బుల్లాపూర్ గ్రామం& మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని బ్లాక్ నెం.6 క్రింద కవరుచేసిన సర్వే నెం.లు 19,20 & 23 నుండి 27లోని ప్లాట్ నెం.152 & 171పై (1400 చ.గ.లకుగాను) 28.11చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటుగా కార్ పార్కింగ్ మరియు 1105చ.అ.ల (సుమారు 40చ.అ.ల ఉమ్మడి ఏరియాతోకలిపి) ప్లింత్ ఏరియాతో "శ్రీ భవనటవర్స్"గా తెలిసిన బిల్డింగ్‌లో రెండవ అంతస్తులోని డోర్ నెం.06-296/6/1& 2/204, ఫ్లాట్ నెం.204 మరియు సరిహద్దులు: స్థలానికి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: 30' వెడల్పురోడ్డు, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: తూర్పు: 4-0" వెడల్పు కారిడార్& ఫ్లాట్ నెం.206, పడమర: 4-0" వెడల్పు కారిడార్ & ఫ్లాట్ నెం.202, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం:6-6" వెడల్పు కారిడార్.		
3	1) శ్రీ. సత్యనారాయణ రాయరప్పు, ఇ.నెం.8-4-550/101, నటరాజ్ నగర్, ఏజి కాలనీ దగ్గర, ఎర్రగడ్డ హైదరాబాద్, తెలంగాణ-500018. 2) శ్రీమతి రాయరప్పు ప్రియదర్శిని, ఇ.నెం.8-4-550/101, నటరాజ్‌నగర్, ఏజి కాలనీ దగ్గర, ఎర్రగడ్డ హైదరాబాద్, తెలంగాణ-500018. 3) శ్రీమతి రాయరప్పు యాదమ్మ, ఇ.నెం.8-4-550/101, నటరాజ్ నగర్, ఏజి కాలనీ, ఎర్రగడ్డ హైదరాబాద్, తెలంగాణ-500018. LAN NO: AP/HDB/GCBL/A000000078	31/08/2023	20/11/2023& Rs. 17,36,687/- (రూపాయలు పదిహేడు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ఎనభైఏడు మాత్రమే)
	క్రియేటేచేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరాలు: నటరాజ్ నగర్, హైదరాబాద్ వద్దగల 101చ.గ.ల విస్తీర్ణపు మున్సిపల్ నెం.8-4-550/101 గల ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 20-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నెం.8-4-550/102, తూర్పు: 18-0" వెడల్పు రోడ్డు, పడమర: 18-0" వెడల్పు రోడ్డు.		
4	1) శ్రీమతి పద్మ కనికరం, ఇ.నెం.2-3-655/సి/18, దుర్గానగర్, అలీ కేఫ్ దగ్గర, అంబర్‌పేట్ హైదరాబాద్, తెలంగాణ-500013. 2) శ్రీ వెంకటేశ్వర్ కనికరం, ఇ.నెం.2-3- 655/సి/18, దుర్గా నగర్, అలీ కేఫ్‌దగ్గర, అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500013. మరియు ఇక్కడ కూడా: 1-7-658/2/2 (పాత నెం.1-7-658/2) రామ్ నగర్, హైదరాబాద్-500020. LAN NO:AP/HDB/GCBL/A000000037	30/09/2023	20/11/2023 & Rs. 29,37,854/- (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల ముప్పైఏడువేల ఎనిమిది వందల యాభైనాలుగు మాత్రమే)
	క్రియేటేచేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరాలు: రాంనగర్, హైదరాబాద్ వద్దగల 141చ.గ.ల విస్తీర్ణపు స్థలంపై గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న నివాసిత ఇంటి నెం.1-7-658/2/2 (పాత నెం.1-7-658/2) మరియు సరిహద్దులు: ఉత్తరం: రోడ్ 25అ.ల రోడ్డు, దక్షిణం: లేన్ 9అ.ల రోడ్, పడమర: రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇల్లు.		
5	1) శ్రీ రాజు ఏలాశపురం, ఇ.నెం.3-12, గాలిగూడ గ్రామం, కొందుర్గ్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-509207 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం.3-28-ఆర్‌పి0004, ఫ్లాట్ నెం:15/సి, వార్డ్ నెం.10, "రాయితు కాలనీ", ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-509216. 2) శ్రీ.వెంకటయ్య ఏలాశపురం, ఇ.నెం.3-12, గాలిగూడగ్రామం, కొందుర్గ్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-509207. ఇక్కడ కూడా: ఇంటి నెం: 3-28-ఆర్‌పి0004, ఫ్లాట్ నెం:15/సి, వార్డ్ నెం.10, "రాయితు కాలనీ", ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-509216. LAN NO:AP/HDB/ECIL/A000000058&AP/HDB/ECIL/A000000117	30/09/2023	20/11/2023 & Rs.14,90,447/- (రూపాయలు పద్నాలుగు లక్షల తొంభైవేల నాలుగువందల నలభైఏడు మాత్రమే)
	క్రియేటేచేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరాలు: ఫరూఖ్‌నగర్ రిజిస్ట్రేషన్ పరిధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని రైతు కాలనీ, ఫరూఖ్‌నగర్ (షాద్‌నగర్)గ్రామం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫరూఖ్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల 1360.00చ.అ.లు (జిఎఫ్ 675చ.అ.లు + ఎఫ్ఎఫ్ 675చ.అ.లు) ఆర్‌సిసి నిర్మితమైన ఏరియాతో వార్డు నెం.10, సర్వే నెం.530లోని 75చ.గ.లు లేదా 62.70చ.మీ.ల విస్తీర్ణం కొరకు ప్లాట్ నెం.15/సి పై ఇంటి నెం.3-28-ఆర్‌పి0004 (అసెస్‌మెంట్ నెం.1187013612) మొత్తం భాగం మరియు ఉత్తరం:ప్లాట్ నెం.14, దక్షిణం: రెస్ ప్లాట్ నెం.15, తూర్పు:33-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.20.		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 10-01-2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హుసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఏదైతే, క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కు లోబడి ఉంటుందని బకాయిలను ట్లించుటకులోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మెసర్స్ తులసి అండ్ కంపెనీ/ మెసర్స్ శ్రీ సిమెంట్ అండ్ పవర్ లిమిటెడ్/ వి ఎస్ ఆర్ ఆంజనేయులు వట్టెం/ శ్రీ శ్రీ శ్రీనివాస లాజిస్టిక్స్/ వివి నాగలక్ష్మి/ వట్టెం శ్రీనివాస్ LBHYD00005235707/ LBHYD00005344436	అమీర్‌పేట్, హైదరాబాద్-500016 వద్దగల మైనస్ కమర్షియల్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ఎం.నెం.6-3802 కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. (2,953.72చ.అ.ల విస్తీర్ణపు ఏరియాలో 91.35చ.గ.ల విడదీయలేని భాగం). ఉత్తరం: కాంప్లెక్స్ యొక్క ఖాళీ స్థలం మరియు మోసిన్ కాంప్లెక్స్ కాంపౌండ్, దక్షిణం: మొదటి అంతస్తులోని మార్గదర్శి చిట్‌ఫండ్ ఆఫీసు కాంప్లెక్స్, తూర్పు : మొదటి అంతస్తులోని వెండిస్ ఆఫీస్ కాంప్లెక్స్, పడమర: 100' రోడ్డు/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.01.2024	22.08.2023 Rs. 5,64,84,699.00/-	హైదరాబాద్
2.	శ్రీ. పొతర్ల నవీన్ యాదవ్/ జి లక్ష్మణ్/ LBHYD00005182215	తొన్నలబండ, పాత అల్వాల్, అల్వాల్ గ్రామం, జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ పరిధి, అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని ఆర్‌సిసితో 2400చ.అ.ల పూర్తి విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1200చ.అ.లు మరియు మొదటి అంతస్తులోని 1200చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 120.00చ.గ.లు లేదా 100.32చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు సర్వే నెం.22లోని ప్లాట్ నెం.50 పార్ట్ (ఈస్టర్న్ పార్ట్)పై నివాసిత ఇంటి నెం.5-652/50 యొక్కపార్ట్ మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. (2400చ.అ.ల విస్తీర్ణపు ఏరియా): ఉత్తరం: ప్లాట్ నెం.51 పార్ట్‌లో ఇల్లు, దక్షిణం: 25-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.44లో ఇల్లు, పడమర: ప్లాట్ నెం.50 పార్ట్ (వెస్టర్న్ సైడ్)/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.01.2024	27.09.2023 Rs. 59,55,190.00/-	హైదరాబాద్
3.	వీరవరపు సూర్యనారాయణ్/ వీరవరపు కవిత/ LBHYD00005973896/ LBHYD00006018302	తుర్కయాంజల్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని 1794చ.అ.ల పూర్తి ప్లింత్ ఏరియాలో స్టిల్ట్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 897చ.అ.లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 897చ.అ.లు గల సర్వే నెం.595లోని 158చ.గ.లు లేదా 132.1చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ప్లాట్ నెం.3 సదరన్ పార్ట్‌పై అసంపూర్తి ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.3 నార్తన్ పార్ట్, దక్షిణం: ప్లాట్ నెం.4, తూర్పు: 40'వెడల్పు రోడ్డు, పడమర:ప్లాట్ నెం.17/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 05.01.2024	10.08.2023 Rs. 57,61,716.00/-	హైదరాబాద్
4.	ముత్యాలపల్లి వెంకట నాగసగేష్/ తులసమ్మ ముత్యాలపల్లి/ LBHYD00006459291/ LBHYD00006416153	ఎం.సి.హెచ్.లిమిట్స్ వార్డు నెం.8 మరియు బ్లాక్ నెం.3లోపు సెర్వెల్ కా-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్, యుసూఫ్‌గూడ, హైదరాబాద్-తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.129లోని ప్లాట్ నెం.18పై నిర్మించిన 267.55చ.గ.లు లేదా 223.67చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 33చ.గ.లు లేదా 27.58చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) 1050చ.అ.ల నిర్మితమైన ఏరియాత "శ్రీ సాయిస్ పరిమళ రెసిడెన్సీ యొక్క మొదటి అంతస్తులోని సపరేట్ జిహెచ్‌ఎంసి నెం.8-3-168/ఎం/18/102 (పిటిఐ నెం.1100809150) కలిగిన ఫ్లాట్ నెం.102 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్, కారిడార్, మెట్లు & ఫ్లాట్ నెం.101, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.01.2024	30.08.2023 Rs. 47,41,792.00/-	హైదరాబాద్
5.	కండెగాని అనిల్‌కుమార్/ కండెగాని వేణు/ LBHYD00006006656/ LBHYD00006006657/ LBHYD00006046115	న్యూ కాలనీ (గ్రామకంఠం కాకుండా ఇతర), గుర్రంగూడ హెచ్/ఓ నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ మండలం (గతంలో సరూర్‌నగర్ మండలం), బడంగ్‌పేట్ నగర్ పంచాయతీ పరిధి, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా, వంపాపేట్ వద్దగల ఆర్‌సిసితో 846చ.అ.లయొక్క ప్లింత్ ఏరియా కలిగియున్న 111.11చ.గ.లు లేదా 92.89చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు సర్వే నెం.133పార్ట్, 134 పార్ట్ మరియు 135 లోని ప్లాట్ నెం.112పై ఇంటి నెం.5-16/3/ఏ గల ఆవరణ మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.103, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.112 ఈస్టర్న్ పార్ట్, పడమర: 30' వెడల్పు రోడ్డు/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 05.01.2024	24.08.2023 Rs. 40,72,701.00/-	హైదరాబాద్
6.	శివరాత్రి మంగమ్మ/ శివరాత్రి మల్లేష్/ LBHYD00004707617/ LBHYD00004708040	గోపాల్ రెడ్డి నగర్, వెంపుగూడ గ్రామం, (హుడా ఆమోదిత లేఅవుట్ నెం.2493/96, ఎల్ఆర్ నెం.2493/ఎంపి2/హుడా/96, తేది.04.07.1998), జిహెచ్‌ఎంసి లిమిట్స్‌లోపు, కాప్రా సర్కిల్ & కాప్రా మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ వద్దగల గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న ఆర్‌సిసి రూఫ్ యొక్క 1250.0చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 150.0చ.గ.లు లేదా 125.40చ.మీ.ల విస్తీర్ణపు ఏరియాతో బ్లాక్ నెం.03 రకింద కవరుచేయబడిన సర్వే నెం.650లోని ప్లాట్ నెం.లు 179 నార్తన్ పార్ట్ మరియు 180 సదరన్ పార్ట్‌పై అసంపూర్తి నివాసిత ఇండిపెండెంట్ ఇల్లు మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.180 నార్తన్ పార్ట్, దక్షిణం: ప్లాట్ నెం.179 సదరన్ పార్ట్, తూర్పు: 30'-0" వెడల్పురోడ్డు, పడమర: ప్లాట్ నెం.165 & 166/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.01.2024	24.08.2023 Rs. 41,28,404.00/-	హైదరాబాద్
7.	కందుకూరు నవీన లక్ష్మి/ ముట్టేమి లక్ష్మి నరసింహా/ LBHYD00005433373	గాయత్రినగర్, అల్లాపూర్ గ్రామం, కూకట్‌పల్లి మండలం, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ పరిధి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల సర్వే నెం.31, 32, 34& 47లోని ప్లాట్ నెం.29పైగల (200చ.గ.లకుగాను) 30చ.గ.లు లేదా 25.08చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 825చ.అ.ల నిర్మితమైన ఏరియాతో మున్సిపల్ నెం.14-1-90/29/ఎఫ్1 (పిటిఐఎన్ నెం.1141404824) కలిగిన మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్1 మొత్తం మరియు సరిహద్దులు: ప్లాట్ నెం.29 సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.35, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.28, పడమర: ప్లాట్ నెం.29/ఏ. ఫ్లాట్ నెం.ఎఫ్-1 సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు& కారిడార్, తూర్పు: ఓపెన్ టుస్కై, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.01.2024	25.08.2023 Rs. 32,23,578.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: జనవరి 10, 2024
ప్రదేశం: హైదరాబాద్.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

కె.శ్రీనివాస్‌కు హరీశ్‌రావు పరామర్శ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఇటీవల కె.శ్రీనివాస్ తల్లి కండ్లకుంట రంగనాయకమ్మ మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంగళవారం జూబ్లీహిల్స్, జర్నలిస్ట్ కాలనీలోని ఆంధ్రజ్యోతి కార్యాలయానికి వెళ్లిన హరీశ్‌రావు ఆయన్ను పరామర్శించారు.

రామాశ్రీనివాస్ భౌతికకాయానికి కేటీఆర్, హరీశ్‌రావు నివాళి

మోక్షారామా ఫౌండేషన్ ప్రతినిధి రామాశ్రీనివాస్ మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలిసి వెంటనే హుటాహుటిన సోమాజిగూడలోని ఆయన ఇంటికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు వెళ్లారు. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఫౌండేషన్ ద్వారా శ్రీనివాస్ పలు సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని స్మరించుకున్నారు. అమ్మ ఒడి పేరుతో అనాథలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు.

రోడ్డుపై అభయహస్తం దరఖాస్తులు.. కమిషనర్ సీరియస్

- ఇద్దరు అధికారుల సస్పెన్షన్!

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ బాలానగర్ ఫ్లైఓవర్‌పై ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు దర్శనమిచ్చిన ఘటనపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. వాటిని రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలానికి చెందిన దరఖాస్తులుగా అధికారులు గుర్తించారు. దరఖాస్తుల ట్రాన్స్‌పోర్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సీరియస్ అయ్యారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా హయత్‌నగర్ సూపరింటెండెంట్ (సర్కిల్-3) ఎస్.మహేందర్‌ను సస్పెండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సూపరింటెండెంట్‌పైనా సస్పెండ్ వేటు వేసినట్టు తెలిసింది. ఈ మేరకు రోనాల్డ్ రోస్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సంబంధించిన అప్లికేషన్స్ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని హెచ్చరిచారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప్‌లోడ్ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, సోషల్ మీడియాలో వచ్చే వాటినిఎవరూ నమ్మొద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి కిసాన్-మజ్దూర్ జన జాగరణ్ ప్రచారం

- 26న దేశవ్యాప్తంగా ట్రాక్టర్స్ మార్చ్
- సంయుక్త కిసాన్ మోర్చా

న్యూఢిల్లీ బ్యూరో : కిసాన్-మజ్దూర్ జన జాగరణ్ ప్రచారానికి రైతు కార్మిక సంఘాల ఐక్య వేదిక సిద్ధమైంది. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జన జాగరణ్ ప్రచారానికి కరపత్రాన్ని మంగళవారం నాడిక్కడ విడుదల చేసింది. జన జాగరణ్ క్యాంపెయిన్ దేశవ్యాప్తంగా అన్ని ఎస్‌కెఎం సంఘాలతో బుధవారం ప్రారంభమవుతుంది. ఈ నెల 20 వరకు కొనసాగనుంది. కరపత్రం, బుక్లెట్ అన్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించనున్నట్లు ఎస్‌కెఎం నేతలు తెలిపారు.

'దేశంలో కొనసాగుతున్న వ్యవసాయ సంక్షోభం రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, యువతను ఎలా ప్రభావితం చేస్తుందో ప్రచారంలో వివరిస్తుంది. వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి, రైతులు, కార్మికులకు మరింత ఆదాయం, స్థిరమైన ఉపాధిని నిర్ధారించడానికి, కార్పొరేట్ లాభదాయకత, దోపిడీని నిరోధించడానికి ఉపాధి, కనీస వేతనంతో కార్మికులకు తగిన ఆదాయం, రైతులకు కనీస మద్దతు కోసం ప్రత్యామ్నాయ అభివృద్ధి విధానాన్ని అవలంబించడం వంటి ప్రాముఖ్యతను ప్రచారం వివరిస్తుంది' అని తెలిపారు.

'ఎస్‌కెఎం కార్యకర్తలు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచార ప్రతులను పంపిణీ చేస్తారు.

మొట్టమొదటి అఖిల భారత సదస్సులో ఆమోదించిన డిమాండ్ల చార్టర్‌లో రైతులు, కార్మికుల కాంక్రీట్ డిమాండ్ల సాధన కోసం జరిగే పోరాటంలో భారీ మద్దతు, భాగస్వామ్యాన్ని కోరుతారు. దేశంలోని 30.4 కోట్ల కుటుంబాల్లో 40 శాతం మందిని కవర్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రచారం ఉంది.

కార్పొరేట్ ఆధారిత అభివృద్ధి, తలసరి ఆదాయం క్షీణించడం, పెరుగుతున్న ఆదాయ అసమానతలు, రైతులకు కనీస మద్దతు ధర, కార్మికులకు కనీస వేతనం వంటి వాటితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, దోపిడీ గురించి మోడీ ప్రభుత్వాల కథనాన్ని ఈ ప్రచారం బహిర్గతం చేస్తుంది' అని తెలిపారు.

'జన జాగరణ్ క్యాంపెయిన్‌లో చేరాలని ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి.

ప్రచారాన్ని సిద్ధం చేసేందుకు రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ప్రచారం జనవరి 26న దేశ వ్యాప్తంగా జిల్లా స్థాయిలో జరిగే ట్రాక్టర్/వాహన కవాతులో కుటుంబ సభ్యులతోపాటు రైతులు, కార్మికులు పాల్గొనేలా చేస్తుంది' అని పేర్కొన్నారు.

బిల్కిస్‌బానో కేసులో సుప్రీం తీర్పును గౌరవిస్తున్నాం : రఘునందన్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బిల్కిస్ బానో రేప్ కేసులో 11 మంది దోషులకు క్షమాభిక్షను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసు విషయంలో ప్రధాని మోడీని కించపరిచేలా రాహుల్‌గాంధీ, కవిత, కేటీఆర్ మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. రామమందిర నిర్మాణం మీద జడ్జిమెంట్ ఇచ్చింది కూడా సుప్రీంకోర్టే కదా? ఆ తీర్పును ఎందుకు స్వాగతించలేదు? అని ప్రశ్నించారు. 1985లో శాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును రాజీవ్‌గాంధీ పక్కనబెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఒక్కొక్క కేసులో ఒక్కొక్క తీరుగా మాట్లాడటం సెక్యులరిజమా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మైనారిటీ ఓట్ల కోసం మాత్రమే వారు మాట్లాడుతున్నారు తప్ప ప్రేమతో కాదని విమర్శించారు. జ్ఞానవ్యాపి మసీద్ కేసును సైతం స్వాగతించాలని సూచించారు. ఆదిలాబాద్‌లో దళిత బిడ్డ టేకులపల్లి లక్ష్మి హత్య జరిగినప్పుడు కవిత, కేటీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ఎప్పుడు ఒకటి కాదనీ, ఆ ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. బీఆర్‌ఎస్‌తో బీజేపీ కలిసి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవత్‌రెడ్డిని వివేక్ కె. టంకా నేతృత్వంలోని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంని కలిసిన వారిలో రాజ్యసభ సభ్యులు వందన చవాన్, కనకమేడల రవీంద్ర కుమార్, దర్శన సింగ్, విల్సన్‌తో పాటు లోక్ సభ సభ్యులు వీణా దేవి, జస్బీర్ సింగ్ గిల్, రఘురామ కృష్ణం రాజు, ఇతర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉన్నారు.

నేటి నుంచి జాతీయ చేనేత ప్రదర్శన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జాతీయ చేనేత ప్రదర్శనను హైదరబాద్‌లో నిర్వహించాలని చేనేత అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. బుధవారం నుంచి ఈనెల 23 వరకు నగరంలోని పీపుల్స్ ప్లాజాలో ఈ ప్రదర్శన జరగనుంది. మొత్తంగా 140 అపెక్స్ చేనేత సహకార సంఘాలు, ప్రాథమిక చేనేత సహకార సంఘాలు, ఎంపీసీ సొసైటీలు, అవార్డు పాల్గొంటాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఎంపీ, యూపీ, ఢిల్లీ, బీహార్, జమ్ము, కాశ్మీర్ తదితర రాష్ట్రాలకు చెందిన వస్త్రాలు ఈ ప్రదర్శనలో లభిస్తాయని అధికారులు తెలిపారు.

స్వల్పకాలంలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్‌కే సొంతం

సీఎం అనే రెండక్షరాలకన్నా కేసీఆర్ అనే మూడక్షరాలే పవర్‌ఫుల్

- త్వరలోనే పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు : ఖమ్మం పార్లమెంటు సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం ఒక్క కాంగ్రెస్‌కే సొంతమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. గత చరిత్రను పరిశీలిస్తే ఇదే విషయం అర్థమవుతోందని ఆయన అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉండటం కంటే ప్రతిపక్షంలో ఉండటమే కాంగ్రెస్‌కు ప్రమాదకరమని హెచ్చరించారు. ఖమ్మం పార్లమెంటు సన్నాహక సమావేశం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కార్యకర్తలు, నాయకులనుద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. సీఎం అనే రెండక్షరాలకన్నా కేసీఆర్ అనే మూడక్షరాలే చాలా పవర్‌ఫుల్ అంటూ ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ, చిత్తశుద్ధి కాంగ్రెస్‌లో కనబడటం లేదని విమర్శించారు. ఇప్పటి మాదిరే 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని తిరస్కరించి, కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలు...కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే ఆ పార్టీ మీద విశ్వాసం కోల్పోయారని గుర్తు చేశారు. అనంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయిందని తెలిపారు. ఇలాంటి వాస్తవాలు, చరిత్రను మనం మరువరాదంటూ వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన తెల్లారి నుంచే వాగ్దానాలను అమలు చేస్తామంటూ నమ్మబలికిన సీఎం రేవంత్... వాటిపై కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. దీనిపై ప్రజల్లో ఇప్పటికే అసహనం పెరిగిపోతోందని చెప్పారు. ఈ పరిస్థితి మున్ముందు మరింత ఎక్కువవుతుందని అన్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ పోరాడాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఆ దిశగా కార్యోన్ముఖులు కావాలంటూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్‌ఎస్ పోరాట పటిమను ప్రజలు ప్రత్యక్షంగా చూశారని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో కేసీఆర్ శాసనసభకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని కాంగ్రెస్‌కు హితవు పలికారు.

ఫిబ్రవరిలో ఆయన ప్రజల మధ్యకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. లోక్‌సభ సన్నాహక సమావేశాలు ముగియగానే అసెంబ్లీ నియోజకవర్గాలపై సమీక్షలు ఉంటాయని తెలిపారు. త్వరలోనే పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని వివరించారు.

ప్రతీ రెండు మూడు నెలలకొకసారి క్రమం తప్పక అన్ని కమిటీల సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. సన్నాహక సమావేశంలో బీఆర్‌ఎస్ లోక్‌సభపక్ష నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయకుమార్‌తోపాటు ఖమ్మం జిల్లాకు చెందిన తాజా మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నాం

- టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, సభ్యుల రాజీనామాలు ఆమోదించండి
- గవర్నర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. అందువల్ల టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, సభ్యుల రాజీనామాలను వెంటనే ఆమోదించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం గవర్నర్‌కు ఆయన లేఖ రాశారు. 'టీఎస్‌పీఎస్సీకి చైర్మెన్ లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నాం. నెలరోజులుగా చైర్మెన్, సభ్యుల రాజీనామాలు ఆమోదించలేదు. ఇలా అయితే ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో జాప్యం జరుగుతుంది.చైర్మెన్ లేకపోవడం వల్ల పరీక్షల నిర్వహణపై ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. టీఎస్‌పీఎస్సీలో అవకతవకలు జరిగాయి. నియామకాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. కమిషన్‌లో జరిగిన తప్పిదాలను గత ప్రభుత్వం కప్పిపుచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉంది' అని ఆయన లేఖలో పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌ను కలిసి జగ్గారెడ్డి



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసంలో ఆయన సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు.

కష్టపడి పని చేయండి ఎంపీ స్థానాలు మనవే... ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి పిలుపు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి తెలిపారు. కష్టపడి పని చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. ఇందులో అధికార ప్రతినిధుల బాధ్యత చాలా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ అధికార ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎం చేస్తున్న రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ చేస్తున్న మతతత్వ రాజకీయలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. తెలంగాణ విషయంలో ఆ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. కొన్ని నియోజక వర్గాల్లో బీజేపీ నేతలు ఇప్పటికే లోతుగా పనులు చేస్తున్నారని తెలిపారు.అందువల్ల కాంగ్రెస్ క్యాడర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అధికారంలోకి రాగానే కార్యకర్తలు కొందరు విశ్రాంతితో తీసుకున్నట్టు కనబడుతుందని తెలిపారు. కానీ పార్లమెంట్ కోసం మళ్లీ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లు గెలవాల్సిన అవసరముందన్నారు. అంతకు ముందు దీపాదాస్‌మున్షిని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల నేతలతోత్వరలో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పథకాలు దేశానికి ఆదర్శం చనగాని దయాకర్ గౌడ్

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజల విశ్వాసంతో నడుస్తున్నదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సీఎం కేసీఆర్ ఆరుసార్లు మాత్రమే సచివాలయానికి వచ్చారని విమర్శించారు. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు చేసిన నిర్వాకానికి జైళ్లకు పోకతప్పదని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులను బీఆర్‌ఎస్ సర్కారు బానిసల్లాగా చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ తెలంగాణ భవన్‌లో టోకెన్లు రాసుకునే అధికారికి హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇవ్వడం ద్వారా అక్రమాలకు పాల్పడ్డారని ఆయన చెప్పారు.

ప్లాస్టిక్ రహిత జాతరగా మేడారం

- కోటిన్నర మంది భక్తుల రాక
- మహాలక్ష్మి పథకం నేపథ్యంలో భారీగా వచ్చే అవకాశం
- ప్రత్యేకంగా 6 వేల ఆర్టీసీ బస్సుల ఏర్పాటు
- సమ్మక్క, సారక్క జాతర నిర్వహణకు రూ.75 కోట్లు విడుదల
- ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రుల ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మేడారం జాతరకు ఈసారి కోటిన్నర మంది భక్తులు వచ్చే అవకాశముందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండడంతో భారీగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ప్లాస్టిక్ రహిత జాతరగా మేడారం ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో జాతరపై మంత్రులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, పోలీసు, రెవెన్యూ అటవీ, గిరిజన శాఖ ఉన్నతాధికారులు, హన్మకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లు, పోలీసు, అటవీ, రోడ్లు భావనాలు, రవాణా, సమాచార శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన సమ్మక్క సారక్క జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్లను విడుదల చేసిందని అన్నారు. దేశంలో అత్యధిక భక్తులు సందర్శించే ఈ జాతర నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ జాతరలో గిరిజన, ఆదివాసీ సంప్రదాయ నృత్యాలతోపాటు ఇతర రాష్ట్రాల కళాకారుల బృందాలతో ప్రత్యేకమైన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మీడియా సెంటర్‌ను సైతం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ దఫా జాతర ప్రాంతాన్ని 10 జోన్లుగా వర్గీకరించాలన్నారు. భక్తులు, వన దేవతలను ప్రశాంతంగా దర్శించుకుని తిరిగి అంతే ప్రశాంతంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్నానాల ఘట్టల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలనీ, జంపన్న వాగులో నీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ పనులనూ అధికారులు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. పెండింగ్ పనులపై దృష్టి సారించాలని కోరారు. తాగునీరు ఇతర వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. సామాన్య భక్తుల క్యూలైన్లు, బారీకేడ్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

కలెక్టర్లు సమన్వయంతో పనిచేయాలి : పొన్నం

మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తికావడానికి జిల్లాల కలెక్టర్లు అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. గతంలో అక్కడ పని చేసిన అధికారులకు జాతర ఏర్పాట్ల బాధ్యతలు అప్పగిస్తే సమస్యలు తలెత్తబోవని సూచించారు. ట్రాఫిక్ జామ్, రూట్ క్లియరెన్స్ కోసం ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలన్నారు. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసారి జాతరకు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందనీ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా భక్తుల రద్దీ కూడా భారీగా పెరగనుందని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈసారి ఆరు వేల బస్సులు నడిపించడానికి ఆర్టీసీ ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర కోసం అదనంగా బస్సులు వేయడం వల్ల మూడురోజుల పాటు హైదరాబాద్ నగరంతో పాటు పలు జిల్లాలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నందున ప్రయివేట్ బస్సులు, స్కూల్ బస్సులు ఏర్పాటు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలి : సీతక్క

మేడారం జాతరను ఈసారి ప్లాస్టిక్ రహిత జాతరగా నిర్వహించాలని నిర్ణయించామని మంత్రి సీతక్క అన్నారు. జాతరలో పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. అటవీ ప్రాంతాన్ని సంరక్షించడంతోపాటు జంతువులకు హాని కలగకుండ చూడాలని అధికారులను కోరారు. భక్తుల స్నాన ఘట్టాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా ఆర్ అండ్ బీ అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల మరమ్మత్తులు సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. పోలీసు ప్రత్యేక కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘా పెంచాలన్నారు. అధికారులు క్రమం తప్పకుండ సమీక్ష సమావేశాలను నిర్వహించి మేడారం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు.

గిరిజన, ఆదివాసీ సంప్రదాయలకు ప్రాధాన్యత : కొండా సురేఖ

గిరిజన, ఆదివాసీ సంప్రదాయాలకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యాటకరంగం అభివృద్ధి చెందటానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతరలో దొంగతనాలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్ట నిఘా ఉంచాలన్నారు. మహా జాతర విశిష్టతను డాక్యుమెంటరీగా రూపొందించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో జరిగే జాతరలన్నింటినీ కూడా ఘనంగా నిర్వహించాలని కోరారు. నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జాతర గురించి భక్తులకు అవగాహన కల్పించేందుకు మీడియాలో విస్తృత ప్రచారం చేయాలన్నారు.

మహనీయులు మనందరికీ మార్గదర్శకులు

- కేవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణలో : మంత్రి దామోదర రాజనర్సింహా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సామాజిక తత్వవేత్తలు, మహనీయులు మనందరికీ మార్గదర్శకులని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. వారి స్ఫూర్తితో కేవీపీఎస్ క్యాలెండర్ ప్రచురించటం అభినందనీయమని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కేవీపీఎస్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం రాష్ట్ర నాయకులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటనా శక్తిని పెంపొందిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ కోసం సబ్ ప్లాన్ చట్టం కోసం సంఘం నిర్వహించిన పోరాటాలు అభినందనీయమని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం కోసం ఉద్యమం జరిగినప్పుడు తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్నాననీ, ఆరకంగా దళిత గిరిజనుల నిధులకు చట్టబద్ధత కల్పించే అవకాశం తనకు దక్కడం సంతోషదాయకమని తెలిపారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, సామాజిక అణిచివేత తదితర రుగ్మతలను కేవీపీఎస్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం దశరథ్, బి సుబ్బారావు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, ప్రజా వ్యతిరేక కుట్రలను తిప్పి కొట్టాలి

- పేదలకు అండగా ఎర్రజెండా
- కాంగ్రెస్ ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలుచేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, పేదలకు ఎల్లవేళ్లలా అండగా ఎర్రజెండా ఉంటుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంగాల రామస్వామి నగర్‌లోని శ్రామిక భవనంలో జిల్లా నాయకులు పోలం రాజేందర్, సంఘం ప్రీతి అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) ప్లీనంలో రాష్ట్ర నాయకులు జె. వెంకటేష్, ఎస్.రమ, జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. వంగాల రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. బీజేపీ మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేస్తూ మత రాజకీయాలతో మరోసారి అధికారంలోకి రావడానికి కుట్ర చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమి ఆయా రాష్ట్రాల పార్టీల వారీగా బలాబలాలను అంచనా వేసి సీట్ల సర్దుబాటుతో ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. పాలకుల ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాల వల్ల ప్రపంచ దేశార్థిక అభివృద్ధిలో ఐదవ స్థానంలో, పేదరికంలో ముందు వరుసలో ఉందన్నారు. దేశ సంపదలో పది శాతం మంది వద్ద 90 శాతం సంపద కేంద్రీకృతమైందని, దాంతో ఆర్థిక అంతరాలు ఏర్పడి పేదరికం మరింత పెరిగిపోతుందని తెలిపారు. రైతులను కూలీలుగా చేసే కేంద్ర ప్రభుత్వ రైతు చట్టాలను వ్యతిరేకించి పోరాటాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్పొరేట్ల కోసం పనిచేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కార్మిక, కర్షక వర్గం తాడోపేడో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం వల్లనే రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్‌ను వ్యతిరేకించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మన రాష్ట్రంలో అవగాహన కల్పిస్తూ ప్రజలను కాంగ్రెస్ తన వైపు తిప్పుకుందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని, అందుకోసం సీపీఐ(ఎం) శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. పేదలకు ఎర్రజెండా ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే కాలంలో భూపాలపల్లిలో మహిళా చైతన్య, కార్మిక, కర్షక కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆతుకూరి శ్రీకాంత్, గుర్రం దేవేందర్, రజనీకాంత్, లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వికారాబాద్ - కృష్ణా రైల్వే లైన్ అభివృద్ధికి ప్రణాళికలు

- దక్షిణ మధ్య రైల్వే జీఎంకు సీఎం రేవంత్ సూచన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ -కృష్ణా రైల్వే లైన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రిని జైన్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ల అభివృద్ధి, కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు సంబంధించి వారిరువురూ చర్చించారు. ఈ సందర్భంగా వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ చర్చకొచ్చింది. ఎంతోకాలంగా నిర్లక్ష్యానికి గురైన ఈ లైను పూర్తిచేయాలని సీఎం కోరారు. తద్వారా పరిసర ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. సమావేశంలో ఆర్ అండ్ బి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- మంత్రి జూపల్లి హామీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కల్లుగీత వృత్తి రక్షణ, వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ మంగళవారం ఈ మేరకు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు.జూపల్లి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డీజీ సాయిలుగౌడ్, బొమ్మగాని నాగభూషణం, మారగాని ప్రవీణ్‌కుమార్, తిగుళ్ల యాదయ్యగౌడ్, డీజీరాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

వృద్ధురాలు అదృశ్యం



నవతెలంగాణ - హయత్‌నగర్

వృద్ధురాలు అదృశ్యమైన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లికార్జున నగర్ రోడ్ నెంబర్ 3. సాగర్ రింగ్‌లో నివాసం ఉంటున్న పురుడు శాంతమ్మ తన కొడుకు శ్రీకాంత్ ఇంటి నుంచి 20 డిసెంబర్ 2023 నాడు వెళ్ళిపోయింది. చుట్టుపక్కల వారిని, బంధువుల దగ్గర ఆరాతీసిన ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

18న వర్కర్స్

పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి

రాయబండి పాండురంగ చారి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 18న జరిగే వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర విస్తతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగచారి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశం తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య సెంటర్, కొత్తపేట పాతకోర్టు, అన్నపూర్ణ హెూటల్‌పైన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మీటింగ్‌లో వర్కర్స్ పార్టీ ఎజెండా.. మార్చి నెలలో జరిగే ప్రథమ వార్షికోత్సవం, పార్టీ నిర్మాణం, నూతన ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు, రానున్న పార్లమెంటు ఎన్నికలు, జరిగిన అసెంబ్లీ ఎన్నికలు తదితర అంశాలతోపాటు భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్టు పాండురంగ చారి తెలిపారు.

యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో వెయ్యి రోబోటిక్ సర్జరీలు



- నగరంలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రి ఘనత

నవతెలంగాణ-సిటీబ్యూరో

యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో దేశంలోనే అతి పెద్ద సింగిల్ స్పెషాలిటీ ఆస్పత్రి అయిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) మరో ఘనత సాధించింది. యూరాలజీ, యూరో-ఆంకాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో వెయ్యి రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్టు ప్రకటించింది. రోగులకు మెరుగైన ఫలితాలు అందించేందుకు అధునాతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా ఏఐఎన్‌యూ ఈ అసాధారణ ఘనత సాధించింది.

కిడ్నీ కేన్సర్, ప్రోస్టేట్ కేన్సర్, బ్లాడర్ కేన్సర్, రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజీ (మూత్రనాళ పునర్నిర్మాణం, మరమ్మతులకు) లాంటి చికిత్సల్లో ఈ రోబోటిక్ సర్జరీలు చేశారు. రోబోటిక్ సర్జరీల వల్ల రోగులకు కలిగే ప్రయోజనాల గురించి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ "ఆపరేషన్ తర్వాత రోగి కోలుకునే తీరులో సంప్రదాయ శస్త్రచికిత్స, రోబోటిక్ శస్త్రచికిత్సల మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తుంది. పూర్తి ప్రోస్టేటెక్టమీ చేసిన తర్వాత చాలామంది రోగులకు మూత్రవిసర్జనకు సంబంధించిన సమస్యలు ఉంటాయి. వారికి మూత్ర విసర్జనలో నియంత్రణ ఉండదు. రోబోటిక్ శస్త్రచికిత్సలో ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది. మూత్రవిసర్జన కూడా సర్వసాధారణంగానే జరుగుతుంది. సాధారణ శస్త్రచికిత్సలో కొన్ని సున్నితమైన నరాలు దెబ్బతినడంతో భవిష్యత్‌లో అంగస్తంభన సమస్య వస్తుంది. రోబోటిక్ శస్త్రచికిత్సలో నరాలను జాగ్రత్తగా కాపాడటంతో వారికి ఈ సమస్య ఉండదు. కిడ్నీ క్యాన్సర్ ప్రారంభదశలో ఉన్నప్పుడు కణితిని మాత్రమే తొలగించి, కిడ్నీని కాపాడేందుకు రోబోటిక్ సర్జరీలో అవకాశం ఉంటుంది. అదే సంప్రదాయ చికిత్సలలో అయితే, పూర్తి కిడ్నీని తొలగించాల్సి వచ్చేది. సాధారణ శస్త్రచికిత్స చేయించుకునే రోగులు తమ పనులు తిరిగి మొదలుపెట్టేందుకు ఎక్కువ కాలం విశ్రాంతి అవసరం. కానీ, రోబోటిక్ శస్త్రచికిత్స చేయించుకున్నవారు త్వరగా కోలుకుంటారు. దానివల్ల వారు త్వరగా తమ పనులు చేసుకోవచ్చు. ఇలా వేగంగా కోలుకోవడం వల్ల రోగి ఆరోగ్యం బాగుండటంతో పాటు, అధిక ఉత్పాదకత సాధ్యమవుతుందని" అని తెలిపారు. రోబోటిక్ సర్జరీల భవిష్యత్ గురించి ఏఐఎన్‌యూ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ యూరాలజిస్టు డాక్టర్ పీసీ రెడ్డి మాట్లాడుతూ "సంక్లిష్టమైన కేసుల్లో రోబోటిక్ సర్జరీలు చాలా కీలకమయ్యాయి. అచ్చం చేతి కదలికల్లానే ఉండటం, ఇంతకుముందు చేరుకోలేని ప్రాంతాలకూ వెళ్లగలగడం, రక్తనష్టం ఎక్కువ లేకపోవడం ఇందులోని సానుకూలతలు. సర్జికల్ రోబోలకు త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోడవడడంతో వాటి సామర్థ్యం మరింత పెరుగుతుంది. భవిష్యత్‌లో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న శస్త్రచికిత్సల్లోని వివిధ అంశాలను ఏఐ విశ్లేషించి, వాటిలో అత్యుత్తమమైన వాటిని ప్రతి శస్త్రచికిత్సలో తెలియజేస్తుంది. పేషెంట్ ఇమేజిలను విశ్లేషించి, శస్త్రచికిత్స సమయంలో సాయపడుతుంది. భవిష్యత్‌లో సర్జన్లు రోబోలతో కలిసి రోగులకు అత్యుత్తమ ప్రయోజనాలు కల్పిస్తారు. రోబోల వాడకం పెరగడం వల్ల, రోగులకు ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుంది" అని చెప్పారు.

ట్రైనీ ఐఏఎస్‌లతో కలెక్టర్ భేటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత దర్శన్‌లో భాగంగా 14 మంది ట్రైనీ ఐఏఎస్‌లు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ వారితో ముఖాముఖిగా మాట్లాడుతూ విధి నిర్వహణలో వచ్చే సవాళ్లను సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలో వారికి సూచించారు. ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి కాంట్రాక్ట్ ఇప్పిస్తానని మోసం

- సీసీఎస్ పోలీసులకు బాధితుడి ఫిర్యాదు
- బీఆర్ఎస్ నాయకుడు అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మధ్యాహ్న భోజన పథకాని(మిడ్ డే మిల్స్)కి సంబంధించిన కాంట్రాక్టును ఇప్పిస్తానంటూ నమ్మించి రూ. 4 కోట్లు మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుడిని సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ప్రకారం.. జగిత్యాలకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అరవింద్ అలిశెట్టి సోషల్‌మీడియా యాక్టివిస్ట్‌గా పనిచేస్తున్నాడు. బీఆర్ఎస్ పార్టీలోని ప్రముఖ నాయకులతో ఫోటోలు దిగి వారందరు తనతో పరిచయమంటూ ప్రచారం చేసుకునేవాడు. ఇదిలా ఉండగా అతనికి బంజారాహిల్స్‌కు చెందిన వ్యాపారి బొల్లినేని ధనుష్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రభుత్వం మిడ్ డే మిల్స్ పథకానికి సంబంధించిన కాంట్రాక్టు ధనుష్‌కు ఇప్పిస్తానంటూ అరవింద్ నమ్మించాడు. కాంట్రాక్టు ఇప్పించినట్టు ప్రభుత్వం నుంచే జీవో తెస్తానంటూ పాత జీవో కాపీలను తీసి వాటిని ఫోర్జరీ చేశాడు. అతడి మాటలు నమ్మిన ధనుష్ రూ. 4 కోట్లు ఇచ్చాడు. తాను డబ్బులు తీసుకున్నట్లు పత్రాలు రాసిచ్చాడు. మిడ్ డే మిల్స్‌కు సంబంధించిన కాంట్రాక్టు వస్తుండడంతో తన ఏర్పాట్లు తాను చేసుకుంటున్నాడు. అయితే తెలిసిన వారి నుంచి ఇటీవల ఇలాంటి జీవోలు ఏమీ రాలేదనే తెలిసింది. దీనిపై అరవింద్‌ను నిలదీశాడు. ప్రభుత్వం జీవో ఇచ్చింది, నీకు వర్క్ అర్డర్ ఇవ్వకుంటే తానిమి చేయాలన్నాడు. దాంతో బాధితుడు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాధితుడికిచ్చిన జీవో నిజమైందా? కాదా? అనే విషయాన్ని నిర్ధారించేందుకు ప్రాథమిక దర్యాప్తులో భాగంగా విద్యాశాఖ అధికారుల వివరణ కోరారు. అయితే ఇది నకిలీ జీవో అని అలాంటి జీవోలు ప్రభుత్వం విడుదల చేయలేదంటూ విద్యాశాఖ అధికారులు చెప్పారు. దీంతో కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు అరవింద్‌ను మంగళవారం అరెస్ట్ చేశారు. గర జాయింట్ సీపీ (క్రైమ్స్) రంగనాథ్ నేతృత్వంలోని బృందం ఈ కేసు దర్యాప్తు చేస్తున్నది.

బడంగ్‌పేట్‌లో వికలాంగుల భవనం ప్రారంభం

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్, నాదర్ గుల్‌లో రూ.25లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన వికలాంగుల సంక్షేమ భవనాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం స్థానిక మేయర్ పారిజాత నర్సింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వికలాంగులు ఆర్థికంగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరాలన్నదే తన అభిమతం అన్నారు. ఈ భవనాన్ని ఒక గొప్ప ఉద్దేశ్యంతో నిర్మించినట్లు తెలిపారు. ఇందులో వినూత్న ఆలోచనలు, ఉపాధి గురించి చర్చించుకోవాలని సూచించారు. భవనంలో లక్ష రూపాయలతో విస్తారాకులు తయారు చేసే యంత్రాన్ని ఇప్పించినట్లు, తద్వారా ఉపాధి పొందాలన్నారు. వికలాంగులు ఒక సంఘంగా ఉండి ఉపాధి, వ్యాపారాలపై దృష్టి పెట్టాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో ఎవరు అడగకున్న రూ.4వేల వరకు పెన్షన్ పెంచారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన వికలాంగుల పెన్షన్లతో పాటు 44 లక్షల మందికి అన్ని రకాల పెన్షన్లు అందించాలని కోరారు. వికలాంగులు ఒక్క దగ్గర చేరి సమావేశాల ఏర్పాటుకు ఈ భవనం ఒక వేదికగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, డీఈఈ జ్యోతి, నాదర్‌గుల్ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, సూర్లగంటి అర్జున్,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్, బద్రమోని రోహిణి రమేష్, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, ఎల్బాల సుదర్శన్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత విద్యుత్ అందించాలి



డాక్టర్ పెండెం కృష్ణ కుమార్

నవతెలంగాణ - చైతన్యపురి

మెడికల్ షాప్‌లకు ఉచిత విద్యుత్ అందించాలని రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రచయిత, సోషల్ వర్కర్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ డాక్టర్ పెండెం కృష్ణకుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం సచివాలయం నందు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను ఆయన కలిశారు. తర్వాత క్లాత్ బ్యాగ్‌లను, తన కళాత్మక చిత్రాలు గల నూతన క్యాలెండర్ అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఎన్నో విపత్కర పరిస్థితులలో ప్రాణాలు లెక్క చేయకుండా కెమిస్ట్‌లు బాధ్యతతో నిరంతరం నిర్విరామంగా సెలవు దినాలు లేకుండా వృత్తి ధర్మంతో సేవలు అందిస్తురని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ షాపులలో కొన్ని రకాల మందులకు 24 గంటల కోల్డ్ స్టోరేజ్ అవసరం ఉన్నందున ఫ్రిజ్‌ను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్‌ను ఉచితంగా అందించాలని లేదా డొమెస్టిక్ స్లాబ్‌లో అందించాలని కోరారు. రోగులకు మందులు ఇచ్చే సమయంలో వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున కెమిస్ట్‌లకు, ఫార్మసిస్ట్‌లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు.

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ- సంతోష్‌నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చంచల్గూడ టు సంతోష్ నగర్ వరకు రూ.523కోట్లతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టింది. కానీ ప్రాజెక్ట్ అధికారులు ఓ వర్గానికి అనుకూలంగా స్టీల్ బ్రిడ్జి నిర్మాణ నమూనా మార్చడంతో సైదాబాద్ హనుమాన్ దేవాలయంపై నుంచి పోవడంతో హిందూ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి.. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ సీఈ దేవానంద్ మంగళవారం ఆ బ్రిడ్జి పనులను పరిశీలించారు. సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, వినయ్ కిషోర్ యాదవ్, చోవ్వ మహేష్, ఉగాది మహేష్, శ్రీకాంత్ రెడ్డిలు ప్రాజెక్ట్ అధికారుల అక్రమాలు, అవినీతిల గురించి ఆయనకు వివరించారు. అత్యంత పురాతనమైన హనుమాన్ దేవాలయంపై నుంచి స్టీల్ బ్రిడ్జి పోవడంతో తమ మనోభావాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాన్‌ను మార్చాలని సీఈని కోరారు. లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఖైదీల విడుదలకు ఎంపీజే కృషి



నవతెలంగాణ - ధూల్‌పేట్

శిక్షా కాలం ముగిసినప్పటికీ జరిమాన చెల్లించలేక జైలల్లోనే మగ్గుతున్న ఖైదీల విడుదలకు తమ సంస్థ కృషి చేస్తున్నదని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సలీముల్ హిందీ తెలిపారు. ఫైనాన్స్ సెక్రెటరీ ఏహెచ్ షకీల్తో కలసి ఆయన మంగళవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు జైల్ సూపరింటెండెంట్‌ను కలిసి, నిరుపేదలైన పది మంది ఖైదీల విడుదలకు అవసరమైన ఆర్థిక సాయం చేశారు. అనంతరం పాతబస్తీ పురానీహవేలి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది చేసిన తప్పిదాలకు పశ్చాత్తాపం పడి గడువు ముగిసినా జైలల్లోనే ఉంటున్నారన్నారు. అటువంటి వారిని ఎంపీజే తనవంతు కృషితో విడుదల చేస్తున్నామన్నారు. వీరు కూడా వారి గడువు ముగిసినప్పటికీ వారిపై విధించిన జరిమానాను చెల్లించకపోవడం వలన జైలులోనే మగ్గితూ ఉన్నారన్నారు. రాష్ట్రంలోని వివిధ జైళ్లలో మగ్గుతున్న నిరుపేదలైన ఖైదీలను విడుదల చేయించే ప్రక్రియ 2008 నుంచి కొనసాగుతూ ఉందని ఆయన చెప్పారు. ఈ రకమైన సహాయ సహకారాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం పురానీహవేలిలోని తమ హెడ్ క్వార్టర్లో సంప్రదించవచ్చన్నారు.

డ్రయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని అరుణోదయ నగర్ రోడ్ నెంబర్ ఒకటిలో రూ.5లక్షల యాభై వేలతో చేపట్టిన నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు మంగళవారం కార్పొరేటర్ చింతల్ అరుణ సురేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డ్రైనేజీ లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని అధికారులను కోరారు.

'కబ్జాకు గురైన భూమిని కాపాడండి'



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని రంగారెడ్డి జిల్లా ఆదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులకు బీఎస్పీ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెం. 195లో 5 ఎకరాల 15 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి గ్రామానికి చెందిన విఠల్ రెడ్డి అక్రమ కట్టడాలు నిర్మించారని ఆరోపించారు. నాటి తహసీల్దార్లు అరుణ, నాగేంద్రబాబులు ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి, పిఓటి చట్టం కింద స్వాధీనం చేసుకొని..రాజీవ్ స్వగృహ కార్పొరేషన్, ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థలాన్ని కేటాయించి అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 2016లో నాటి కలెక్టర్ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను సీజ్ చేశారని గుర్తుచేవారు. కానీ అక్రమదారుడు తిరిగి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఎస్పీ అసెంబ్లీ కార్యదర్శి ప్రహ్లాదు, మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, నాయకులు బంటి, రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చెంచల ధన్ రాజు, చెంచల చిరంజీవి ఉన్నారు.

ఫత్తులాగూడ చెరువు ఆక్రమణలపై ఫిర్యాదు

నవతెలంగాణ - నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని ఫత్తులాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ లో కొంతమంది ఆక్రమణదారులు కంచెలు తొలగించి, ఆక్రమిస్తున్నారని ఫత్తులాగూడ గ్రామ ప్రజలు.. పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ కమిషనర్, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఫత్తులాగూడ చెరువులో కొంత భాగం అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోకి వస్తుందని తెలిపారు. దీంతో ఈ చెరువు కంచెను తొలగించి కొన్ని నెలలుగా కొంతమంది ఆక్రమణదారులు మట్టిని చదును చేసి ఎఫ్.టి.ఎల్ దిమ్మలను తొలగించి..సీసీ రోడ్డు వేసి అక్రమ లే అవుట్ ను ధ్రువ పత్రాలను సృష్టించి క్రమ విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఇప్పటివరకూ ఈ విషయాన్ని ఎన్నోసార్లు పత్రికల ద్వారా మొరపెట్టుకున్నా అటువైపు కన్నెత్తి చూసే వారే కరువయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆక్రమణలపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకొని ఫత్తులాగూడ చెరువును కాపాడాలని వారు అధికారులు కోరారు.

జూ పార్క్‌లో మొక్కలు నాటిన 'డెల్'



నవతెలంగాణ - ధూల్ పేట్

వన్ మిలియన్ ట్రీస్ ప్లాంటేషన్ ఇనిషియేటివ్ డెల్ టెక్నాలజీస్ తో పాటు లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను మంగళవారం సందర్శించారు. మొక్కలు నాటే ప్రణాళికలో భాగంగా జూలో జామ, దానిమ్మ, పువ్వులు ఇచ్చే మొక్కలైన హైబిస్కస్, రోజ్, అవెన్యూ వంటి 500 మొక్కలను నాటడానికి ముందుకొచ్చారు. వాటిలో భాగమే జూ ప్రాంగణంలో వెదురు వంటి మొక్కలు నాటారు. జూ పార్క్ డైరెక్టర్ విఎస్ఎన్వి ప్రసాద్, క్యూరేటర్ డాక్టర్. సునీల్, ఎస్. హిరేమత్, మణి శ్యామ్ నేతృత్వంలోని 150 మంది డెల్ టెక్నాలజీస్, ఉద్యోగులు మొక్కలు నాటే కార్యక్రమంలో సమన్వయకర్త లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూ పార్క్ డైరెక్టర్ విఎస్ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ.. డెల్ టెక్నాలజీస్, సీఎస్ఆర్ యాక్టివిటీ కింద మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ కోసం హైదరాబాద్ జూను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పండ్ల మొక్కలు వాటి ఆహారం, గూడు కోసం ఎక్కువ సంఖ్యలో పక్షులను ఆకర్షిస్తాయన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు అందరూ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

224 మంది ఆకతాయిలను పట్టుకున్నాం

- డీసీపీ ఉషా విశ్వనాథ్



నవతెలంగాణ - హయత్ నగర్

నెల రోజుల్లో 224 మంది ఆకతాయిలను పట్టుకున్నట్లు రాచకొండ షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశానుసారం రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ బాలికలు, మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, మెట్రోస్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని వివరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 224 మందిని(మేజర్స్-140, మైనర్స్ -84) షీ టీమ్స్ వారు అరెస్టు చేశారన్నారు. ఎల్బీనగర్ సీపీ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు) నందు భూమిక ఉమెన్స్ కలెక్టివ్ (ఎన్ జీ ఓస్) ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేధించినవి- 60 వాట్సప్ కాల్స్, మెసేజ్ ద్వారా - 120, సోషల్ యాప్స్ ద్వారా- 60, నేరుగా - 50.. వాటిలో క్రిమినల్ కేసులు-12, పెట్టి కేసులు-131, 84 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వివరించారు.

ముఖ్యమైన కేసులు కొన్ని...

తుర్కయంజాల్‌లోని ఫార్మసీ కాలేజ్ వద్ద ఈవ్ టీజింగ్ చేస్తున్న ముగ్గురు పోకిరిలను అదుపులోకి తీసుకొన్న వారిపై ఆదిభట్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బీబీనగర్ ఏరియాలో నివాసముండే మహిళకు ఒకవ్యక్తి గత రెండు సంవత్సరాలుగా ఆమెతోపాటు పనిచేస్తూ ప్రేమించాలని వెంటపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. సదరు మహిళా ఎంత చెప్పిన వినకుండా అలాగే వెంటపడేవాడు. ఫిర్యాదు స్వీకరించి, నిందితున్ని అదుపులోకి తీసుకొని బీబీనగర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. హయత్ నగర్‌లో నివాసం ఉంటున్న ఒక మహిళకు స్నాప్ చాట్ ద్వారా ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. వాళ్ళిద్దరూ కొన్ని రోజులు స్నేహితులుగా ఉన్నారు. ఆ తర్వాత ఆ వ్యక్తి అమ్మాయిని ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడు. ఆమె తన ప్రేమను ఒప్పుకోకపోతే అమ్మాయి ఫొటోస్‌ను మార్ఫింగ్ చేసి, ఆ ఫొటోస్‌ను ఆమె తల్లిదండ్రులకు, సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని బెదిరించాడు. ఫిర్యాదు స్వీకరించి, నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. హయాత్ నగర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, జైలుకు పంపించారు. కుషాయిగూడలో నివాసం ఉంటున్న బాలికకు ఆన్‌లైన్ గేమింగ్ అప్లికేషన్ (లూడో) ద్వారా పరిచయం అయి, తర్వాత నిందితుడు బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా మెసేజ్ చేసేవాడు. కొన్ని నెలల తర్వాత ఆమె అతని ప్రవర్తన కారణంగా అతనితో మాట్లాడడం మానేసింది. అందు వలన నిందితుడు తన వద్ద వీడియోలు, చిత్రాలు ఉన్నాయని ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఈ విషయంపై షీ టీమ్ కుషాయిగూడ లో నిందితున్ని అదుపులోకి తీసుకొని, పోలీసు స్టేషన్ లో నమోదు చేసి జైలుకి పంపించారు. ఎల్బీనగర్‌లో నివాసం ఉంటున్న మహిళకుకు 2012లో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొద్ది రోజుల తర్వాత వారి ఇరువురు మధ్య కొన్ని గొడవల కారణంగా ఆమె తన భర్తకి దూరంగా ఉంటుంది. ఈ సమయంలో తన దూర బంధువుతో పరిచయం ఏర్పడింది. తన భర్తతో విడాకులు తీసుకున్న తర్వాత ఆ వ్యక్తి వివాహం చేసుకుందామని నిశ్చయించుకున్నది. కానీ జూలై 2023 నెలలో ఆ వ్యక్తి ఆమెకు తెలియకుండా తన ఫోన్‌ను హ్యాక్ చేసి ఆమె ఎవరితో మాట్లాడిన అనుమానించడం మొదలు పెట్టాడు. అతని ప్రవర్తన నచ్చక అతనిని దూరం పెట్టింది. దీంతో నిందితుడు బాధితురాలితో కలిసి దిగిన ఫోటోలను ఆమె భర్త నెంబర్‌కు పంపిస్తూ తనని భయపెడుతున్నాడు.ఈ విషయంపై ఎల్బీనగర్ వారిని సంప్రదించగా.. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపారు.

బాల్య వివాహం నిలుపుదల (Child Marriage)..

మీర్‌పేట్‌లో బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందడంతో షీ టీం వనస్థలిపురం వెంటనే స్పందించి(జిల్లా బాల-బాలికల సంరక్షణ విభాగం) అధికారులతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మైనర్‌కు ఆమె కుటుంబ సభ్యులు 25 ఏండ్ల వ్యక్తితో వివాహం జరిపిస్తున్నారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరం అని వారికి అవగాహన కల్పించి, బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. మైనర్‌కు గత ఏడాది డిసెంబర్‌లో షీ టీమ్స్ రాచకొండ సిబ్బంది133 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 18550 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాలపై వివరించి అవగాహన కల్పించామన్నారు.

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్ను నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (08) మందిని పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా జరిమానా విధించారు. కుషాయిగూడ ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రోడ్డు మీద వెళ్తున్న మహిళలు, ఆడపిల్లలను వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 26 మంది పోకిరిలను అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎల్బీనగర్, వనస్థలిపురం, మల్కాజిగిరి ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి 58 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ చేపట్టామన్నారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ను, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా , లేదా ప్రాంతాల వారీగా భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీం పట్నం ఏరియా - 8712662600, కుషాయిగూడ ఏరియా - 8712662601, ఎల్బీనగర్ ఏరియా - 8712662602, మల్కాజిగిరి ఏరియా - 8712662603, వనస్థలిపురం ఏరియా - 8712662604 నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ రక్షణ ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ శాంతిప్రియ, రమ్యా, శ్యామల గౌరి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ జీహెచ్ఎంసీ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్‌లోని సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులపై చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రపోజల్‌లో ఉంచిన పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి పాల్గొన్నారు.

డీసీపీ పద్మజాను అభినందించిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన పీ.వీ పద్మజాను మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు బండారి నీలం రెడ్డి, ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, రాజేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస కల్యాణం చిత్రపటాన్ని బహూకరించారు. విధి నిర్వహణలో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మాజీ కార్పొరేటర్ రామారావు ఆకాంక్షించారు.

ఘనంగా ఫాతిమాషేక్, ఎన్.వీ భాస్కర్‌రావు జయంతి



నవతెలంగాణ-కాప్రా

ముస్లిం ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్, కార్మికుల నాయకులు ఎన్.వీ భాస్కర్‌రావుల జయంతిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలానగర్‌లోని ఎన్.వీ భాస్కర్‌రావు భవన్‌లో "విద్య ఆవశ్యకత"పై సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫాతిమా షేక్ చిత్రపటానికి సామాజిక ఉద్యమ నాయకులు షేక్ షావలి, నాస్తిక సమాజం నాయకులు రషీద్, ద్రావిడలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమ నాయకులు ఎన్.వీ భాస్కర్‌రావు చిత్రపటానికి సీఐటీయూ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయప్రకాష్ మాట్లాడుతూ.. వేల ఏండ్లుగా దళితులకు, శూద్రులకు, మహిళలకు చదువు నిరాకరించిన కాలంలో జ్యోతిరావు పూలే సారథ్యంలో సావిత్రిబాయి పూలే, ఆమెకు తోడుగా ఫాతిమా షేక్ కృషి చేశారని చెప్పారు. ఉపాధ్యాయురాలిగా శిక్షణ పొందిన ఫాతిమాషేక్ అనేక పాఠశాలల నిర్మాణానికి కృషి చేశారని చెప్పారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఫాతిమా షేక్ విద్యపై పోరాడిన ప్రథమ మహిళ ముస్లిం ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు. ఎన్.వీ భాస్కర్ రావు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. సుందరయ్యకు కొరియర్‌గా పని చేశారని తెలిపారు. హైదరాబాదులో సీఐటీయూ ఉద్యమాన్ని నిర్మించి బలోపేతం చేశారని పేర్కొన్నారు. కేకే. ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. మనువాదం, బ్రాహ్మణవాదం పెట్రేగిపోయి అంటరానివారికి, బాలికలకు చదువు చెప్పుతుంటే జ్యోతిరావుపూలే దంపతులను బహిష్కరణ చేసినప్పుడు ఫాతిమా షేక్ కుటుంబం వారికి అండగా ఉన్నదని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు ఇవ్వటంలో ఆనాడు ఆ మహనీయులు చేసిన కృషి ఫలితమేనని చెప్పారు. బహుజన సత్తా నాయకులు సింగరాయ గౌడ్ మాట్లాడుతూ ఫాతిమా షేక్, మహాత్మ జ్యోతిరావుపూలే దంపతుల పోరాటం ఆదర్శమని చెప్పారు. రషీద్ ద్రవిడ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని రుగ్మతలను పారదోలెందుకు విద్య సరైన ఆయుధమని ఆనాడే గుర్తించారని తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా ఉండాలన్నారు. నేడు మనువాదులు హిందూ అనే పేరుతో అనేక అకృత్యాలు చేస్తున్నారని తెలిపారు. నిచ్చెన మెట్ల మనువాద వ్యవస్థతో ప్రజలను ఇప్పటికీ హింసిస్తున్నారని పేర్కొన్నారు. మనువాదానికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలని చెప్పారు. అనంతరం శ్రీమన్నారాయణ, షేక్ షావలీ, కోమటి రవి , నాగయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ నాయకులు జయప్రకాష్ అధ్యక్షత వహించారు. సామాజిక ఉద్యమ నేత జయరాజు మాట్లాడి వందన సమర్పణ పని చేశారు. ఈ సదస్సులో శారద, శివరామకృష్ణ, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్, లక్ష్మయ్య పిబి. చారి, శోభ, గౌసియా, శివన్నారాయణ, గోవిందరావు, సంపత్ సోమయ్య, బసవ పున్నయ్యపుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను అడ్డదిడ్డంగా నడిపి
ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

- రోడ్డు భద్రతపై విద్యార్థులకు ఏసీపీ శంకర్‌రాజు అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాహనాలు అడ్డదిడ్డంగా నడిపించడంతోపాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో యువకులు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని ఏసీపీ జీ.శంకర్‌రాజు తెలిపారు. మంగళవారం బర్కత్‌పురాలోని శ్యామలా దేవి జూనియర్ బాలికల కళాశాలలోని 'ప్రమాదాలు, నివారణ అనే అంశంపై' విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..విద్యార్థులు రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు. రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకొని, పెద్దయిన తరువాత వాటిని పాటించాలన్నారు. 18 ఏండ్లలోపు వారు (మైనర్లు) వాహనాలు నడుపొద్దన్నారు. వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిస్తే అది చట్టరీత్య నేరమని తెలిపారు. ఈ సంవత్సరం సుమారు 6000 మంది లైసెన్స్ లేని వారికి టీటీఐ బేగంపేటలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పుడూ ప్రమాదకరమేనన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, తల్లి తండ్రులను మంచిపేరు తీసుకుని రావాలని ఏసీపీ విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులతోపాటు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ హేమమాలిని, లెక్చరర్ రమ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జేఈఏ సభ్యులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ (జేఈఏ) సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఈఏ అధ్యక్షుడు రాజ శేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ హరి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనారాయణ, మేనేజర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి మల్లాపూర్ రెడ్డి సంఘం క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. మల్లాపూర్ రెడ్డి సంఘం నాయకులు తన విజయంలో కీలకపాత్ర వహించారని తెలిపారు. రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు దోమ శ్రీనివాస్ రెడ్డి, గుడి గోపురం ముత్యంరెడ్డి, ఆలేటి భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామ్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, కొత్త మల్లారెడ్డి పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు



- అంగన్వాడీ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

నేటి బాలలే రేపటి భావి పౌరులని అంగన్వాడీ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరిపల్లి, అంతాయిపల్లి, హకింపేట, సింగాయిపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సీడీపీవో ఉదయశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్‌బీఎల్ సంస్థ వారు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ సెంటర్లకు ప్రతిరోజు పాలు, చిక్కి, అరటిపళ్లతో పాటు పిల్లలకి రెండు జతల యూనిఫామ్‌లను అందజేశారు. అంగన్వాడీ సెంటర్లకు ఎల్ఈడీ టీవీలు, పిల్లలు పాలు తాగడానికి కప్పులు, రాయడానికి పలకలు, ప్రెషర్ కుక్కర్లు, చాపలు ఇతర అవసరమైన వస్తువులను హెచ్‌బీఎల్ సంస్థ ప్రతినిధులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిపల్లి కౌన్సిలర్ పి. పాండు, అంగన్వాడీ సూపర్‌వైజర్ పద్మ, హెచ్‌బీఎల్ ప్రొడక్షన్ మేనేజర్ సుధాకర్, సీఎస్ఆర్ అసోసియేటర్ విజయలక్ష్మి, కో ఆర్డినేటర్ కృష్ణంరాజు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన పర్వటకం లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కొమురవెల్లి దేవస్థానం పాలక మండలి నూతన చైర్మెన్ పర్వటకం లక్ష్మారెడ్డి సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, మహేష్‌గౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం తపస్ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో వసంత కుమారి మాట్లాడుతూ.. తపస్ క్యాలెండర్ దేశభక్తి భావన పెంపొందించే విధంగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు, పద్మనాభం, తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, తపస్ నాయకులు గోపాల్, వెంకటరమణ పాల్గొన్నారు.

వెస్లీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెస్లీ స్కూల్‌లో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, విఠల్ యాదవ్, అశ్వద్ధామరెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, మారయ్య బాలమణి, కామేశ్వరి, లక్ష్మీ ప్రీతిరెడ్డి, భారతమ్మ సుజాత నాయక్, గుండు రమేష్, బాలునాయక్, స్వామి, షేక్ రఫీక్, మక్తాల శేఖర్ గౌడ్, చంద్రశేఖర్, అర్జున్, కిట్టు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజలక్ష్మి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఆర్టీయూటీఎస్ హైదరాబాద్ జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం పీఆర్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు భట్టాపురం మోహన్ రెడ్డి, పూల రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు బి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.తిరుపతి రెడ్డి, సబ్ ఎడిటర్ చిత్తలూరి ప్రసాద్, అన్ని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పలు అంశాలపై తీర్మానాలు

1) ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలి
2) ఎస్సీ ఈఆర్టీలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి పాఠశాలలకు పంపించాలి
3) పాఠశాలలలో స్కావెంజర్లను నియమించాలి
4) బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి
5) టెట్ లేకుండానే టీచర్లకు ప్రమోషన్లు చేపట్టాలి.

చిల్కానగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని న్యూ రాంనగర్ కాలనీలో నూతనంగా వేసిన మంచినీటి పైపులైన్‌తో అస్తవ్యస్తంగా మారిన సీసీ రోడ్లను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ బన్నాలగీతా ప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పురాతనమైన సీవరేజ్ పైప్ లైన్లను తొలగించిన కొత్త పైపులైన్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే కార్పొరేటర్ సీసీ రోడ్లకు, సీవరేజ్ పైప్‌లైన్‌కు ప్రతిపాదనలు తయారు చేయాలని జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, రామచందర్, బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, బోలెం లక్ష్మణ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటాచారి, కే. రవీందర్, భాస్కర్ రెడ్డి, బాల నరసింహ, అనీల్, మల్లేష్, రుక్మారెడ్డి, శ్రీకాంత్, వినయ్, గట్టయ్య, తదితరులున్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే బండారి పూజలు



నవతెలంగాణ-కాప్రా

రాఘవేంద్ర నగర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే మళ్లీ వస్తానని మొక్కుకున్న ఎమ్మెల్యే మొక్కు తీర్చుకున్నారు. అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు బండారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు సీఎస్ మల్లేష్, రాంరెడ్డి, సత్తయ్య, ముత్యంరెడ్డి, యాదగిరి, అశ్వద్ధామరెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, సంజన్న, తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

'నవతెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పోచారం మున్సిపల్ కమిషనర్ పి.వేమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక సమస్యలను వెలికితీయడంలో ముందుంటుందన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతుందని తెలిపారు. ఈ పత్రికను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మున్సిపాల్టీ చైర్మెన్ బి.కొండల్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, ఏఈ కె.నరేష్‌కుమార్, టీపీఎస్ జి.వాణి, ఎంఏ మస్తాన్, జె.శివారెడ్డి, ఎన్.రంగనాయకులు, బి.సంతోష్, నవతెలంగాణ ఉప్పల్ డివిజన్ ఇన్‌చార్జి చినపంగి గోపి, పోచారం మున్సిపాల్టీ ఎంప్లాయీస్ పాల్గొన్నారు.

సహకార సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కీసర

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సహకార సంఘం సొసైటీ చైర్మెన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పన్నాల బుచ్చిరెడ్డి డైరెక్టర్లు మాలోత్ ధర్మ, మచ్చాని మల్లేష్, కామసాని మల్లారెడ్డి, యాదిరెడ్డి భూపాల్ రెడ్డి, కౌకుట్ల చిన్న అంజిరెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ కృష్ణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



చర్లపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన ఐదు ఎకరాల భూమిలో (సర్వే నంబర్ 278) జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారు అక్రమంగా వాకింగ్ ట్రాక్, పైప్‌లైన్ కనెక్షన్ ఇస్తుండడంతో దానికి నిరసనగా చర్లపల్లి గౌడ సంఘం సభ్యులు మంగళవారం ధర్నా చేశారు. నవతెలంగాణ,కాప్రా



అనారోగ్యంతో యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గిరి బాబును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నవతెలంగాణ, కాప్రా

'సావిత్రి పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం'

మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



నవతెలంగాణ-ముషీరాబాద్

సావిత్రి పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాం దేవ్ యాదవ్ తెలిపారు. 12న రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే 193వ జయంత్యుత్సవ ఉత్తమ అవార్డు కార్యక్రమానికి దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరుకావాలని తన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ప్రజలు హాజరు కావాలని కోరారు.

కాళేశ్వరంపై విచారణ చేపట్టాలి

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యకులు షేక్ జలీల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 26న ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిరసన దీక్షకు ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై సీబీడీ చేత విచారణ జరిపించి, మాజీ సీఎం కేసీఆర్, మేఘా కృష్ణారెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించారని, ప్రజలకు అందులో దాగి ఉన్న అవినీతిని తెలియజేయాల్సిన బాధ్యత సీఎం ఎ.రేవంత్ రెడ్డిపై ఉందన్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో

నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం

- ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిరుద్యోగుల ఆందోళన



నవతెలంగాణ-ముషీరాబాద్

గత ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణితో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని మంగళవారం ఏఈఈ ఎగ్జామ్స్ రాసి రిజల్ట్ వచ్చి అపాయింట్మెంట్ ఆర్డర్ కోసం ఎదురుచూస్తున్న ఏఈఈ అభ్యర్థులు ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశావాహులు సుమంత్ రెడ్డి, గుర్రం సబిత, ఆదిత్య, సాహితి, పృథ్వి, గురువేష్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ చేత నిర్వహించబడిన వివిధ రకాల ఎగ్జామ్స్ అన్నీ కూడా ఒక్కొక్కటి ఒక్కొక్క దశలో ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన పరీక్షలకు ఫలితాలను కూడా ప్రకటించకపోవడం దారుణమన్నారు. టీఎస్పీఎస్సీ నూతన బోర్డు నియామకంతో ముడిపడి ఉన్నాయని, గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నూతన టీఎస్పీఎస్సీ బోర్డును త్వరగా నియమించి న్యాయం చేయాలని కోరారు. అలానే త్వరగతిన ఆరిజంటల్ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించి ఏఈఈ అభ్యర్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, వాటికి కూడా ఎటువంటి కోర్టు కేసులు లేనివిధంగా ఆరిజంటల్ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. విద్యార్థులు నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ)



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ) చైర్మన్ కౌశల్ సమీర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం కేకేసీ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఐఎన్‌టీయుసీ నాయకులు మంత్రి నివాసంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. దీంతో కొన్ని ప్రతిపక్ష ఆటో సంఘాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. గత దశాబ్ద కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల అభివృద్ధి, సంక్షేమానికి ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టవద్దని సూచించారు. ప్రతిపక్ష ఆటో డ్రైవర్ల సంఘాలు చెప్పిన మాటలు నమ్మవద్దని ఆటో డ్రైవర్ల సంక్షేమం, అభివృద్ధికి సీఎం ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్రాంతి తరువాత ఆటో డ్రైవర్ల సమస్యలను అన్ని సంఘాలతో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని కేకేసీ చైర్మన్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కేకేసీ వైస్-చైర్మన్ వేణు, ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, ఆటో విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, ఐఎన్ టియుసి నాయకులు నర్సింహ్మా రెడ్డి, గోదా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలి

- ఆహార పదార్థాల కల్తీ నిరోధానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీ ఏర్పాటు చేయాలి
- కల్తీ ఆహార పదార్థాల తయారీకి పాల్పడుతున్న నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాలి
- స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కె.వినయ్ కిషోర్ యాదవ్ డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రపంచంలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని కల్తీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని స్వాభిమాన్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.వినయ్ కిషోర్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ లేని ఆహార పదార్థాల నిషేధం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలతో ఒక కమిటీని ఏర్పాటు చేసి కల్తీ నిరోధానికి కృషి చేయాలని ఆయన కోరారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సీఆర్) లెక్కల ప్రకారం దేశంలోని 19 ముఖ్య నగరాల్లో కల్తీ ఆహార పదార్థాలపై 291 కేసులు నమోదు కాగా ఇందులో 246 కేసులు హైదరాబాద్ నగరంలో నమోదు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరం ఎక్కడ చూసిన అన్నిట్లో కల్తీతో కూడిన ఆహార పదార్థాలే దర్శనమిస్తున్నాయని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే నేటి యువతీ, యువకులు అర్ధాయుషతోనే వారి జీవితాలు ముగుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ ఆహార పదార్థాల తయారికి పాల్పడుతున్న హొటళ్లు, పలు ఆహార సంస్థలు, సూపర్ మార్కెట్ల నిర్వహకులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు కల్తీపై పూర్తిగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్వాభిమాన్ పరిషత్ ప్రతినిధులు, న్యాయవాదులు సిరిగిరి ప్రభాకర్, రాజేష్, వెంకటేష్, అనువ్, పి.ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ అడిషనల్ రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ అడిషనల్ రిజిస్టర్ ఎస్ రామానంద స్వామి హాజరై రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నాగరాజుతో కలిసి క్యాలెండర్-2024ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం గవర్నర్ కోట కింద నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సంస్థల్లో ఏవైనా రెండు నామినేట్ కార్పొరేషన్ సంస్థలకు చైర్మెన్‌లను నియమించాలన్నారు. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు పాలకమండలి ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత కరెంటు సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 2 అమలు చేయాలన్నారు. నాయి బ్రాహ్మణం కొరకు గత ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో రెండు ఎకరాల భూమి కేటాయించిందని ఆ భవనం నిర్మాణానికి గత ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించిందన్నారు. భవన నిర్మాణం చేపట్టలేదని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 1987 లోబడి రీజనల్ జాయింట్ కమిషనర్ స్థాయి నాలుగు టెంపుల్స్‌లో 200 మంది. డిప్యూటీ కమిషనర్ సాయి 100 మంది టెంపుల్స్‌లో సుమారు 300 మంది తలనీలాలు తీసే పనిలో మొత్తం 500 మంది నాయి బ్రాహ్మణులు ఉన్నారన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న ఇతర ఉద్యోగుల మాదిరిగా నాయి బ్రాహ్మణులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణులకు కులం పేరుతో దూషించడం దాడులు దౌర్జన్యాలు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయి బ్రాహ్మణులకు వాయిద్య కళాకారులకు గురుకుల శిక్షణ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయాల్లో ఖాళీ వాయిద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన నాయి బ్రాహ్మణులకు వృత్తిదారుల పెన్షన్ కల్పించాలని కోరారు. వైద్యశాఖ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకులు కొరటాల యాదగిరి, పాల్వాయి శ్రీనివాస్, సూర్యనారాయణ, సుధాకర్, రామచందర్, ఈశ్వర్, సిహెచ్ రాకేష్, నర్సింగ్, ధనరాజ్, పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ పాల్గొన్నారు.

'జనగణన వెంటనే చేపట్టాలి'



- ఆల్ ఇండియా ఓబీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, జస్టిస్ వి.ఈశ్వరయ్య
- కులగణన చేపట్టే పార్టీకే తమ సంపూర్ణ మద్దతు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశవ్యాప్తంగా జనగణన వెంటనే చేపట్టాలని ఆల్ ఇండియా ఓబీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, జస్టిస్ వి.ఈశ్వరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. జనగణన చేపట్టాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ప్రధాని నరేంద్రమోడీ పాలనతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. జాతీయ స్థాయిలో జనగణన చేపట్టే పార్టీలకు ఓబీసీల మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 13న న్యూఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో 30 బీసీ సంఘాల నాయకులు కలిసి చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి జనగణన చేపట్టాలని కోరారు. జనగణన చేపట్టిన తరువాతే రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. జనగణన చేపడితే ఓబీసీలకు విద్యా, ఉద్యోగ తదితర రంగాలలో మేలు జరుగుతుందన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఓబీసీలు ఉన్నారని, జనగణన లేకపోవడంతో అన్యాయం జరుగుతుందన్నారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ జనగణన చేపడతామని హామీ ఇచ్చే పార్టీకే లోక్ సభ ఎన్నికల్లో బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దేశానికి బీసీ ప్రధానిగా ఉన్న నరేంద్రమోడీ బీసీలకు చేసింది ఏమి లేదని, ఏ ముఖం పెట్టుకుని లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు.మోడీ బీసీల గొంతు కోశారని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వాన్ని బంగా ళాఖాతం, అరేబియా సముద్రాల్లో కలిపేస్తామని ఆయన హెచ్చరించారు.రాహుల్ గాంధీ కులగణన చేడతామని హామీ ఇచ్చారని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని, కేంద్రం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని తప్పులు లేకుండా చూడాలి

కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని తప్పులు లేకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఖైరతాబాద్ జోన్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... డేటా ఎంట్రీలో తప్పుల లేకుండా పాదర్శకంగా ఎంట్రీ చేయాలని తెలిపారు. ఒక్కొక్క దరఖాస్తు ఎంత సమయం పడుతుందని ఆపరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. రోజుకు కేటాయించిన కంటే ఎక్కువగా డేటా ఎంట్రీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ డేటా ఎంట్రీ చేసిన అప్లికేషన్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఐటీ స్నేహ శబరిష్, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రె తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కమిషనర్ ప్రజా భవన్ కు వెళ్లి ప్రజావాణి నోడల్ అధికారి మున్సిపల్ శాఖ సి.ఎం.డి.ఏ దివ్య తో కలిసి ప్రజావాణి ఏర్పాట్లను పరిశీలించారు.

కోఠి మహిళ యూనివర్సిటీలో అవగాహన ఒప్పందం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఐసీఎస్ఐ అకడమిక్ కోలాబరేషన్స్ ఇనిషియేటివ్ కింద మంగళవారం కోఠి యూనివర్శిటీ ప్రాంగణంలో అవగాహన ఒప్పందంపై (ఎంఓయు) సంతకం చేశాయి. రెండు సంస్థల విద్యార్థులు, విద్యావేత్తలకు జాయింట్ అకడమిక్ రీసెర్చ్, జాయింట్ వర్క్‌షాప్‌లు, ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ రంగాలలో విజ్ఞానం నైపుణ్యాలను అందించడానికి సమగ్ర భాగస్వామ్యాన్ని సులభతరం చేయడం ఎంఓయు ప్రధాన ఉద్దేశమని అధికారులన్నారు. ఐసీఎస్ఐ ప్రెసిడెంట్ సిఎస్ మనీష్ గుప్తా మాట్లాడుతూ "పరిపాలన అనేది పాలసీలు, విధానాలు పోలీసింగ్ గురించి మాత్రమే కాకుండా కొత్త నాయకత్వ విధానం, భవిష్యత్తులో సుపరిపాలన అనేది శీఘ్ర నిర్ణయం సూత్రంపై ఆధారపడి ఉంటుందన్నారు. రెండు సంస్థల ప్రయత్నాలు కార్పొరేట్ గవర్నెన్స్‌లో గరిష్ఠ విలువ సృష్టిని నిర్ధారిస్తాయి". అన్నారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఎం. విజ్జులత మాట్లాడుతూ "ఈ ప్రయత్నం రెండు భాగస్వామ్య సంస్థల మధ్య సంబంధాన్ని పెంపొందించడంలో సహాయపడటమే కాకుండా, కొత్త అవకాశాలను కూడా సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంవీ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ కె సరస్వతమ్మ, యుసిడబ్ల్యు టీఎంవీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరిజా రాణి, హెచ్ఓడి ప్రొఫెసర్ కె కృష్ణ చైతన్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నజియా సుల్తానా, డాక్టర్ సబీహా సరీఫ్, డాక్టర్ ఓ భవాని తదితరులు పాల్గొన్నారు. వాణిజ్య విభాగం అధ్యాపకులు వెంకట రమణ, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు, ప్రవీణ్ సోని, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు, తంగిరాల లలితా దేవి, ఐసిఎస్ఐ-హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్ శ్రీనివాస్, మేనేజింగ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఐసిఎస్ హైదరాబాద్ చాప్టర్ సభ్యులు ఎంఓయు సంతకల కార్యక్రమానికి హాజరయ్యారు.

'నేషనల్ హెల్త్ మిషన్' ఉద్యోగులందరికీ వేతనాలు పెంచాలి

నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

2018 సంవత్సరంలో జీ.వో నెం.510 విడుదల చేసి కొంతమందికి నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచారని మిగతా 4500 మందికి పైగా ఉద్యో గులకు వేతనాలు పెంచలే దని నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాకేష్ కన్నా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కోఠిలో ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో గత 20 సంవత్సరాలుగా పని చేయుచున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, సపోర్టింగ్ స్టాఫ్ మెడికల్ అసిస్టెంట్, స్వీపర్, వాచ్‌మెన్ బ్లాక్ లెవెల్ అకౌంటెంట్, ప్రైమరీ హెల్త్ సెంటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సీ.హెచ్.సీ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్, ఎన్.సీ.డీ. కౌన్సలర్స్, న్యూట్రిషన్ కౌన్సలర్స్, డెంటల్ టెక్నీషియన్, ఫీజియోథెరపిస్ట్ , సోషల్ వర్కర్, ఎం.సి.హెచ్. సెక్యూరిటీ గార్డ్స్, పీ.హెచ్.సి. కాంటిజెంటీ వర్కర్లకు డ్రైవర్స్ గత అనేక సంవత్సరాలుగా తీవ్ర అన్యాయం జరుగుతున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జీ.వో 51 ప్రకారం జీతాలు మాత్రం పెంచడం లేదని వారు విమర్శించారు. సిబ్బంది జీతాల పెంపుదల కోసం గతంలో అనేక పర్యాయాలు కమిషనర్ వివరించి సమస్య పరిష్కరించక పోవడం అన్యాయమని వెంటనే జీతాలు పెంచకపోతే భవిష్యత్తు లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం మార్చిలో 2వ వారంలో ధర్నా నిర్వహించనున్నట్లు వివరించారు. త్వరలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ , చీఫ్ సెక్రటరీ , ఎం.ఎల్.ఏ.లకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి, ముఖ్య మంత్రికి అందజేసామన్నారు.

'అచ్చిరెడ్డికి డైరెక్టర్ పదవి అప్పగించడం శుభపరిణామం'

- వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మెన్ ఆర్.విజయ్
- అచ్చిరెడ్డిని సన్మానించిన సాధన సమితి నేతలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిన సందర్భంలో రెవెన్యూ వ్యవస్థపై పూర్తి పట్టున్న అచ్చిరెడ్డికి సీఎంఆర్ఓ ప్రాజెక్టు డైరెక్టర్ (సీసీఎల్ఎ)గా పదవి బాధ్యతలు అప్పగించడం శుభపరిణామని వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మెన్ ఆర్. విజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.అచ్చిరెడ్డిని సమితి చైర్మెన్ ఆర్.విజయ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి, ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి సీఎం ఎ.రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు సత్యనారాయణ, సతీష్, చిరంజీవి, అశోక్, పాల్గొన్నారు.

అమ్మ మ్యాట్రిమోనీ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తాం

అమ్మ మ్యాట్రిమోనీ అసోసియేషన్ చైర్మెన్ బి.ఎన్ అర్జున్ రావు



నవతెలంగాణ-ముషీరాబాద్

అమ్మ మ్యాట్రిమోనీ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిసామని అమ్మ మ్యాట్రిమోనీ అసోసియేషన్ చైర్మెన్ బిఎన్ అర్జున్ రావు అన్నారు. అమ్మ మ్యాట్రిమోనీ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో చైర్మెన్ బిఎన్ అర్జున్‌రావు హాజరై మాట్లాడుతూ మా అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు అతీతంగా విస్తరిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం మార్చిలో సంఘం ఎన్నికలు నిర్వహి స్తామని తెలిపారు. అమ్మ సంఘం నిరుద్యోగు లకు ప్రతి ఒక్కరికి మ్యారేజ్ బ్యూరో నిర్వహి స్తామంటే వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సమాజంలో తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయడంలో సతమతమవుతున్న తల్లిదండ్రులకు మనోధైర్యాన్నిస్తూ ఆదర్శవంత మైన జంటలకు వివాహాలు జరిపిస్తామన్నారు. మ్యారేజ్ బ్యూరో నిర్వహిస్తున్న వారికి జరుగు తున్న అన్యాయాలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఇప్పటినుంచి ఆల్ ఇండియా మ్యారేజ్ జేఏసీ ఏర్పడుతుందని మా జేఏసీ ద్వారా ముం దుండి న్యాయం జరిపిస్తామన్నారు. ఈ సమా వేశంలో మురళీధర్ రావు, అంజనీ భాయ్, అనిల్ కుమార్, హరినాథ్ ,భాషా, భాగ్యశ్రీ ,ఉష, పద్మ, హైమావతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఓ గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్తితి విషమించి మృతి చెందిన సంఘటన సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోఠి మెటర్నిటీ ఆసత్రి సమీపంలో ఈ నెల 7న సోమవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫీడ్స్ వచ్చి కింద పడటం తో తలకు తీవ్ర గాయ మైంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీ సులు ఆ వ్యక్తిని 108 అం బులెన్స్‌తో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 8న మంగళవారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. సుమారు 35 నుండి 40 ఏళ్ల వయస్సు ఉంటుంది. ముస్లీం మైనార్టీ చెందిన వ్యక్తి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు_న్నారు. ఎవరైన ఆచూకి తెలిసి ఉంటే స్థానిక పోలీ సులకు 871266010, సమాచారం అందిం చాలని కోరారు.

రేవంత్ రెడ్డి సమావేశంలో అదం సంతోష్



నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలో పలు నియోజకవర్గ స్థాయిలో పోటీ చేసిన అభ్యర్థుల తో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశం ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ఈ సమావేశం లో సికింద్రాబాద్ నియోజకవర్గం లో పోటీ చేసిన కంటెస్ట్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ పాల్గొన్నారు. మొన్నటి ఎన్నికల్లో జరిగిన ఫలితాలు గురించి సంతోష్ వివరించారు. ఇటీవలే ప్రజాపాలనలో అన్ని సెంటర్స్‌లలో తన ఆధ్వర్యంలో హెల్ప్ లైన్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

షావోమీకి 5జీ హ్యాండ్‌సెట్ రెడ్‌మీ నోట్ 13జీ సిరీస్ విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో



స్మార్ట్ ఫోన్‌ల తయారీ సంస్థ షావోమీకి గ్లోబల్ తమ సరికొత్త షావోమీకి 5జీ హ్యాండ్సెట్ రెడ్‌మీ నోట్ 13 5జీ సిరీస్‌ను హైదరాబాద్ మార్కెట్‌లో విడుదల చేసింది. బంజారాహిల్స్‌లోనిహ్యాపీమొబైల్స్ స్టోర్ వేదికగా టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల, హ్యాపీ మొబైల్స్ సంస్థ నిర్వాహకులు కృష్ణ పవన్ సీఎండీ, హ్యాపీ మొబైల్స్, కోట సంతోష్ ఈడీ హ్యాపీ మొబైల్స్, శరన్ వైస్ ప్రెసిడెంట్ హ్యాపీ మొబైల్స్, సయ్యద్ అన్వర్, జోనల్ హెడ్ (ఏపీ, టీఎస్) షావోమీ ఇండియా, ఇఫ్తెకర్ (నేషనల్ రిటెయిల్ మార్కెటింగ్ మేనేజర్ ఫర్ ఆర్గనైజ్‌డు ట్రేడ్)తో కలిసి ఈ సిరీస్‌ను విడుదల చేశారు. ఈ సిరీస్ స్పెషల్ ఫీచరైన ఐపీ 68 వాటర్ రెసిస్టంట్ గల ఈ ఫోన్‌ను ప్రయోగాత్మకంగా మినీ వాటర్ టబ్‌లోఉంచి, కొద్దిసేపటి తర్వాత నీటిలో నుంచి తీసిన ఫోన్‌తో ఫోటోలు దిగుతూ సందడి చేశారు

పురపాలకశాఖలో నాటి నిర్ణయాలపై పునఃసమీక్షించాలి

- తాజ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-బేగంపేట్

నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హయాంలో ఈ శాఖలో జరిగిన పాలనా నిర్ణయాల పై పునః సమీక్షించేంత వరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ మున్సిపాల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎల్.తాజ్ మోహన్‌రెడ్డి కోరారు. మంగళ వారం ఆయన అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సమస్యలు విన్నవించారు. గతంలో కేవలం కొన్ని ఉద్యోగ సంఘ నాయకులు మా టలు విని ఇతర ఉద్యోగ సంఘాలపై, నాయకులపై వివక్ష చూపించి అణచివే శారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మందికి అడ్డగోలుగా, ఇష్టారాజ్యంగా పదోన్నతులు కల్పించి ఇతరులకు అన్యాయం చేశారన్నారు. ఈ శాఖలో జరిగే కార్యకలాపాలు, అన్యాయాలపై మాజీ మంత్రి కేటీ ఆర్‌కు వివరించేందుకు యత్నిస్తే ఒక్కసారి కూడా కలిసే అవకాశం దొరకలేదన్నారు. ఈ పాలనపరమైన విధానాలపై త్వంలోనే హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు. సీనియర్ నిష్పక్షపాత ఐఏఎస్ అధికారితో గత నిర్ణయాలపై సమీక్ష నిర్వహించి వాళుచేసిన తప్పులను సరిదిద్దాలన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ఓఎస్‌ఓ మహేందర్ అనేక అక్రమాలకు పాల్ప డ్డారని ఇతనిపై ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. రెండు డీఏలు విడుదల చేయాలన్నారు. గత కొద్ది కాలంగా ఉద్యోగులకు 4 డీఏలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారని ఈ సంక్రాంతి పండుగకు కొత్త ప్రభుత్వం, కొత్త సంవత్సరంలో కనీసం రెండు డీఏలు విడుదల చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ వేం.నరేందర్‌రెడ్డి కూడా కలిశారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా పట్టివేత

- రూ.32 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం





నవ తెలంగాణ-కంటోన్మెంట్

డివిజన్ పరిధిలో అక్రమంగా కార్లలో గంజాయిని తరలిస్తున్న ముఠాను ఆగ్నేయ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బోయిన్‌పల్లి పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. మంగళవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో డీసీపీ మధుసూదనరావు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థానీ ముఠా కార్లలో గంజాయి తర లిస్తుండగా ఆగ్నేయ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బోయినపల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గంజాయి ముఠా పట్టుకున్నట్లు తెలిపారు. రాజమండ్రి నుండి రెండు వాహ నాలలో గంజాయిని తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడిలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన జైసింఘ్ భట్, రూప్‌చంద్ ప్రేమ్‌కుమార్ అనే ముగ్గురు వ్యక్తులు రెండు కార్ల ద్వారా రాజమండ్రి నుండి గంజాయిని హైదరాబాద్ తరలి స్తున్నట్లు పోలీసులకు సమాచారంతో వారిని బోయినపల్లిలోని డైమండ్ పాయింట్ హెూటల్ వద్ద పట్టు కున్నట్లు ఉత్తర మండల అదనపు డీసీపీ మధుసూదనరావు తెలిపారు. నిందితుల నుంచి రూ.32 లక్షల విలువైన 130 కేజీల నిషేధిత గంజాయితోపాటు రెండు కార్లు మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా మధ్యవర్తులుగా ఉన్న మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు వారి కోసం ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నగరంలోని యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయిని సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచా రణలో వెల్లడైందని, నిందితులంతా జీడిమెట్ల ప్రాంతంలో నివసిస్తూ వ్యాపారాలు చేసుకుంటూ అక్రమంగా గంజాయి సరఫరా కూడా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నార్త్ జోన్, డీసీపీ రోహిణి ప్రియదర్శిని, టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్, ఎ.వి.ఆర్. నరసింహారావు, అదనపు డీసీపీ టాస్క్ ఫోర్స్, వీవీఎస్ రామలింగరాజు, ఏసీపీ బేగంపేట డివిజన్, ఎస్. సైదాబాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్-ఈస్ట్ జోన్స్ స్టార్ స్పోర్ట్స్ ఇన్స్పెక్ట టీమ్, బోయినపల్లి సీఐ బి.లక్ష్మీ నారాయణ రెడ్డి, పీఎస్, ఎస్‌ఐలు ఎం. అనంతాచారి, సాయి రామ్, రాఘవేంద్రరెడ్డి, ఎ.నాగేంద్రబాబు, పీసీ ఎండీ అజీజ్‌తో పాటు కమిషనర్ టాస్క్‌ఫోర్స్, సౌత్-ఈస్ట్ జోన్ బృందం, హైదరాబాద్ బోయినపల్లి పీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఉచిత హృద్రోగ సేవలను సద్వినియోగం చేసుకోండి





- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

అమీర్‌పేట మెట్రోస్టేషన్ ఆవరణలో ఉన్న ఆస్టర్ ప్రైమ్ క్లినిక్ వారు ప్రతి సోమవారం, గురువారం జరిగే ఉచిత హృద్రోగ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్వికాస్ కడియాల ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల నుండి 7గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత క్యాంప్లో కార్డియాలజిస్టు ప్రత్యేక పర్య వేక్షణలో ఉచితంగా రక్తపరీక్షలు, బిపి, షుగర్ టెస్టతో పాటూ ఈసీజీ నిర్వహిస్తారని, రిపోర్టుల ఆధారంగా అవసరమైన వారికి వైద్య సూచనలు అందిస్తారన్నారు. ఈ క్యాంప్ నిర్వహ ణలో భాగంగా మొదటిరోజు 20మంది మెట్రోప్రయా ణీ కులు క్యాంప్‌లో పాల్గొని అవసరమైన పరీక్షలు చేయిం చుకున్నారని, వీరందరికీ కన్సల్టెంట్, ఇంటర్వెన్షనల్ కార్డి యాలజిస్టు, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి నుంచి డా.వికాస్ కడియాల వైద్య సూచనలు అందజేస్తారన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ఉద్యోగా, విద్య అనేక విధానల్లో గుండెపై పడే ఒత్తిడిని త ద్వారా శరీరం అందిస్తున్న వార్నింగ్ సిగ్నల్స్‌ను సరైన సమయంలో అందిపుచ్చుకోకపోవడంతో ఎందరో అకస్మాత్తుగా గుండె పోటుకు గురై ప్రా ణాలు కోల్పోతున్నా రన్నారు. మంచి ఆరోగ్యకరమైన జీవన విధానాలను పాటించే వారిలో ఈ మధ్య గుండె సంబంధిత ఇబ్బం దులు కనిపించడం ఎక్కువైందని అన్నారు. ఇలా అక స్మాత్తుగా వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కోవాలంటే నియమిత కాలంలో పరీక్షలు చేయించుకోవడమే సరైన పరిష్కా రమ న్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆస్టర్ ప్రైమ్‌ఆస్పత్రి నిర్వాహకులు తెలియజేశారు.

ఘనంగా ఎంబీఏ విభాగం ఫ్రెషర్స్ డే 'ఎస్పరంజా'

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఫ్రెషర్స్ డే 'ఎస్పరంజా' కార్యక్ర మాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంబీఏ (రెగ్యులర్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్) కోర్సుల విద్యార్థులు హాజ రయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రౌండ్ టేబుల్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పంకజ్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. నూతనంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత విష యంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కామర్స్అండ్‌బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.డి.శ్రీరాములు, పూర్వ విద్యార్థులు విజయ్, అన్నీ, ప్రొ.వెంక టయ్య, ప్రొ.జహంగీర్, ప్రొ.స్మిత, డాక్టర్ సమున్నత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించండి

రవాణా శాఖ మంత్రికి రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ వినతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

గత పది సంవత్సరాల బీఆర్ఎస్ దుర్మార్గపు పాలనలో ఆటో డ్రైవర్లు అమానవీయ స్థితులను ఎదుర్కొన్నారని, ఆటోమీటర్ చార్జీలు, ఇతర ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించకుండా ఆటో డ్రైవర్ల జీవితాలను రోడ్డుపాలు చేశారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎదుట రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు వారి గోడును వెళ్ల బోసుకున్నారు. మంత్రిని మంగళవారం రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు సోమాజిగూడలోని మంత్రి కార్యాలయంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి నేతత్వంలో కలశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సమస్యలని పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం(ఏఐటీయూసీ) మాట్లాడుతూ 10 సంవత్సరాలలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, రవాణా టాక్స్ లు, నిత్యావసర వస్తువుల ధరలు వంద శతం పెరిగినా గత ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆటో మీటర్ చార్జీలు పెంచలేదన్నారు. కొత్త ఆటో పర్మిట్ లను జారీ చేయకపోవడం వల్ల డీలర్లు రెట్టింపు ధరలకు అమ్ముకుంటున్నారని, సంక్షేమ బోర్డు లేక ప్రభుత్వ ఫలాలు ఆటో డ్రైవర్లకు దక్కడంలేదని, గత ప్రభుత్వ నిరంకుశ విధానాల వల్ల ఆటో డ్రైవర్లు ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని మంత్రికి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల గిరాకీ దొరకక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు రవాణారంగా కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పెరిగిన ఇంధన, నిత్యావసర వసువుల ధరలకు అనుగుణంగా తక్షణమే ఆటో మీటర్ చార్జీలు పెంచాలని కోరారు. అలాగే కొత్త ఆటో పర్మిట్ లను జారీ చేయాలనీ, వాహనమిత్ర పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతీ ఆటో డ్రైవర్‌కు రూ.12 వేలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటో డ్రైవర్లకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని, త్వరలో ఆటో యూనియన్‌ల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఏ.సత్తిరెడ్డి(టీఏడిఎస్), ఎస్.నరసింహారెడ్డి(ఐ.ఎన్.టి.యు.సి), ఎంఏ సలీం (ఆటో జేఏసీ), మీర్జా రఫాత్ బైగ్ (ఆటో ఓనర్స్ అసోసియేషన్), ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, నేతలు ఏ.బిక్షపతి యాదవ్,ఎస్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అపోలోలో విజయవంతంగా మినిమల్లీ ఇన్వాసివ్ చికిత్స



- గతంలో బాలుడికి ఓపెన్ హార్ట్ సర్జరీ చికిత్స

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పితో బాధపడుతున్న 16 ఏళ్ల బాలుడికి అపోలో మెడికల్ కాలేజీకి చెందిన కార్డియాలజిస్టులు, అత్యంత క్లిష్టమైన మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియలో విజయవంతంగా చికిత్సను విజయవంతం చేసినట్లు వైద్యులు తెలిపారు. పుట్టుకతో వచ్చే గుండెజబ్బుతో 15 ఏండ్ల క్రితం ఓ పెన్ హార్ట్ సర్జరీ చేయించినట్లు, ఇప్పుడు సమస్య రావడంతో ఈ చికిత్సను చేసినట్లు వారు ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మనోజ్ అగర్వాల్, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్ గుప్తా మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు తెలియజేశారు. బాలుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పితో 2వ తేదీన అపోలో మెడికల్ కాలేజీకి వారి తల్లిదండ్రులు తీసుకొచ్చారని, ఈ బాలుడికి 15 ఏండ్ల క్రితం 2007లో పుట్టుకతో వచ్చే గుండె జబ్బుతో ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయించారని, గుండెలోని రెండు దిగువ గదుల మధ్యపెద్ద రంధ్రం, ఊపిరితిత్తులకు ప్రవహి ంచే మార్గాన్ని అడ్డుకోవడంతో, పుట్టుకతో వచ్చే గుండె జ బ్బు టెట్రాలజీ ఆఫ్ ఫాలోట్‌ను సరిచేయడానికి ఆ శస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు. అపోలో మెడికల్ కాలేజీలో అత్యంత క్లిష్టమైన ఇన్వాసివ్ ప్రక్రియతో చికిత్స చేసినట్లు తెలిపారు. రెండో సర్జరీ ఎప్పుడూ కష్టం గానే ఉంటుందని, చాలా సమ స్యలుఉంటాయని. రికవరీ కోసం ఐసీయూలో ఎక్కువ కాలం (7నుంచి10రోజులు)ఉండాల్సి ఉంటుందన్నారు. 35 ఎంఎంమైవల్ అనే కృత్రిమ బయోప్రోస్టెటిక్ వాల్వ్‌ని ఉపయోగించి ట్రాన్స్‌కాథెటర్ ఈప్రక్రియ విజయవంతంగా పూర్తయిన తరువాత బాలుడు కోలుకున్నారన్నారు. రెండు రోజులలో డిశ్చార్జి కూడా చేయనున్నట్లు తెలిపారు.

కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీకాలనీలో సమస్యలు పరిష్కరించండి

- అజారుద్దీన్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీకాలనీలో అనేక సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, నాయకులుగానీ, అధికారులు గానీ ఎవరూ పట్టించుకోలేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కాలనీలో ఉన్న సమస్యలను పరి ష్కరించాలని కాలనీ నివాసులు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా పెండింగ్ పనులను ఇంకా చేయ వలసిన కొత్త పనులు వెంటనే పూర్తి చేయించాలన్నారు. స్పందించిన అజారుద్దీన్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు క్లియర్ చేయాలని, వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు అధికారులు తప్పకుండా కాలనీలో పర్యటించి చేయవ లసిన పనులు పూర్తి చేసి, ఎలాంటి సమస్య లేకుం డా చేస్తామని అజారుద్దీన్‌కు, కాలనీ పెద్దలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు నరసింహారావు, బివి ఆర్‌చౌదరి, పి.మీనా, బి.రాజశేఖర్ నాయుడు తదితరవులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-బేగంపేట్

శ్రీ చైతన్య పాఠశాల ఈస్ట్ మారేడుపల్లి బ్రాంచికి చెందిన 90 శాతం విద్యార్థులు నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్స్ పరీక్షలో ప్రతిభ చూపి ఐ.ఎన్టీఎస్టీలో రెండవ లెవెల్ పరీక్షకు 197 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మెహది పట్నం జోన్ ఏజిఎం క్రిష్ణ ప్రతిభ చాటిన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమ్యానారు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నైపుణ్యం కనబరిచేలా విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆయా రంగాలలో వారిని ఉన్నతులుగా ఎదిగేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. పాఠశాల ఆర్.ఐ హరికృష్ణ, అకాడమిక్ కో.ఆర్డినేటర్ రవికుమార్, డీన్ బిక్షపతిగాడు, 'సీ'బ్యాచ్ఇన్ చార్జ్ స్వప్న బలం పియాడ్ ఇన్‌చార్జ్ సురేష్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఓయూ హాస్టల్‌లోకి గోడ దూకిన వ్యక్తి అరెస్టు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్లోకి జనవరి 3న,హాస్టల్ లోకి దూకి విద్యార్థినులను ఆందోళనకు గురిచేసి తప్పించుకున్న వ్యక్తిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు మంగళ వారం అదుపులోకి తీసుకున్నారు. కేవలం అక్కడ వదిలేసిన చెప్పు ఆధారంగా, సీసీ టీవి పుటేజీని పట్టి నిందితుడిని పట్టుకున్నట్లు ఓయూ ఏసీపీ సుందరి సైదయ్య తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో మం గళవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమా వేశం లో సీఐ పి.ఆంజనేయులు, ఎస్సై కాశీతో కలిసి ఏసీపీ సైదయ్య వివరాలు వెల్లడించారు. జంగరాజు గతంలో ఓయూ హాస్టల్లో పనిచేసి మానేసి వీసీ లాడ్జి బస్తీ లో నివాస ముంటున్నాడు. ఈ క్రమంలో అతడు చెడు అలవాట్లకు బానిసయ్యాడు. 1వ తేదీన అర్ధరాత్రి హాస్టల్ గోడ ఎక్కిచూస్తున్న క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది రావడంతో హాస్టల్ లోపలికి దూకాడు. హాస్టల్ విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించాడని విద్యార్థినులు తెలిపారు. అక్కడి నుంచి పారిపోయారు. తెల్లవారగానే హాస్టల్లో తమకు రక్షణ లేకుండా పోయిందని, దుండగులు గోడ దూకి వచ్చి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు ఆందోళనకు దిగారు. తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రతి ష్టాత్మకంగా తీసుకుని కేసును చేదించారు. పోలీసులకు విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్య కార్మికుల రక్షణే జీహెచ్ఎంసీ ప్రధాన లక్ష్యం

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తార్నాకలోని వారి క్యాంప్ కార్యాలయం వద్ద శానిటేషన్ సిబ్బందిలకు పీపీ ఈ కిట్లు, వ్యక్తిగత సంరక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ హైదరబాద్ నగరాన్ని పరిశుద్ధ కార్మికులు సూర్యోదయం కంటే ముందే వేకువ జమున నగరాన్ని అనునిత్యం శుభ్రపరుస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపడుతున్న కార్మికులు అభినందనీయులన్నారు. ప్రజలు వారికి సహక రించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్‌లను ఉపయోగించాలని కోరారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పని చేస్తున్న కార్మికులు ఆరోగ్యానికి దృష్టిలో పెట్టుకొని వాటికి మాస్కులు, కొబ్బరి నూనె, శానిటై జర్‌తో కూడిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్‌వెంకటరమణ, శానిటేషన్ సూపర్వైజర్లు, జీహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

ఓయూలో బైక్ ర్యాలీ



నవతెలంగాణ-ఓయూ

నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం, ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం అనే నినాదంతో ఈ నెల 12 న జరిగే యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా పార్లమెంట్ మార్చ్‌ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఓయూలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యూఐ ఆధ్వ ర్యంలో ఆర్ట్స్ కళాశాల నుండీ ఎన్సీసీ గేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వ విద్యను దూరం చేసే కుట్ర చేసిందని మండిపడ్డారు. బీజేపీ నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని, ప్రభుత్వ విద్యను కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని గుర్తు చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కు అయినా స్టూడెంట్ ఎలక్షన్స్ నిర్వహించాలని, పార్లమెంటులో భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం చేసి అందరికీ ఉపాధి అవకాశాలు కల్పిం చాలన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను రద్దు చేసి, కేజీ టు పీజీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లను కల్పించాలని, విద్యాసంస్థల్లో మహిళా విద్యార్థుల పైన, మహిళలపై జరిగే దాడులను అరికట్టడానికి అన్ని విద్యాసంస్థలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఓయూ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య, ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఎన్ఎస్యుఐ ఓయూ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్ యాదవ్ విద్యార్థి సంఘాల నాయకులు ఉదయ్,కిరణ్, నీహారిక, శిరీష, భగత్, అవినాష్, కృష్ణ, శ్రీకాంత్, శ్రీధర్, అశ్విన్, రాఘవేందర్, మహేష్, శంకర్, అజయ్, ప్రశాంత్, అజిత్, ఆదిత్య పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పించిన అజహరుద్దీన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అజ్మీర్ దర్గాకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహ్మద్ అజహరుద్దిన్ చాదర్ సమర్పించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షితో కలిసి నిర్వహిం చారు. ప్రతి ఏటా అజ్మీర్‌కు తాను చాదర్‌ను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తాను మొక్కు చెల్లించుకున్నట్లు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సోనియా కేంద్రంలో అధికారంలోకి రావడంతో పాటు రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్‌యూత్ లీడర్ మహ్మద్ అసదుద్దీన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అబ్దుల్ ఫహీమ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి 'బస్తీబాట'



నవతెలంగాణ-ఓయు

సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లో ఇందిరానగర్ మేడిబావి ప్రాం తాల్లో మంగళవారం బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి పలు కాలనీలో బస్తీలో పర్యటించి ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజల వద్దకు వెళ్లారు. పలు బస్తీల్లో కాలనీలో ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పార్లమెంటు సభ్యుని బడ్జెట్ ద్వారా అన్ని ప్రాంతాలకు నిధులు కేటా యిస్తానని, ఏ సమస్య ఉన్నా నేరుగా నన్ను సంప్రదించి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ కార్తిక రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, పోచయ్య, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

చలో పార్లమెంట్ ర్యాలీకి ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఈ నెల 12వ తేదీన ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో పార్లమెంట్ ర్యాలీకి ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ముఖ్య నాయకత్వం మంగళవారం బయల్దేరి వెళ్లింది. భారతదేశ విద్యరంగాన్ని కాపాడుకుందాం.. బీజేపీని తిరస్కరిద్దాం.. నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిద్దాం.. దేశాన్ని కాపాడుదాం.. అనే నినాదంతో బయల్దేరారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం, విచ్ఛిన్నం చేయ డమే కాకుండా దాని స్థానంలో మతపరమైన, విధ్వంసక పథకంతో విద్య రాజ్యాంగ స్ఫూర్తికి, భావవ్యక్తీకరణ భిన్నంగా నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కషాయీకరణకు ప్రయత్నిస్తుందన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం పాఠ్య పుస్తకాల నుంచి దేశం పేరును తొలగించే ప్రయత్నాన్ని కూడా ప్రారంభించిందన్నారు. సిలబస్ మార్పులు చేసి ఆరెస్సెస్ భావజాలంతో పాఠ్యంశాలు నింపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యారంగంలో అన్ని కీలక పోస్టుల్లో ఆరెస్సెస్ వ్యక్తులను నింపుతూ.. క్యాంపస్ డెమోక్రసి లేకుండా చేస్తున్నారన్నారు. పోరాడుతున్న వారిపై కేసులు మోపుతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని నియంత్రించే ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్ట్ సంస్థ ఆరెస్సెస్ 100వ వార్షికోత్సవం జరుపుకుంటుందన్నారు. ఈ సందర్భంగా మన దేశంలోని విద్యారంగం, ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విలు వలపై సంఘపరివార్ శక్తులు వారి దాడులను పెంచవచ్చని అనుమానిస్తున్నామన్నారు. అదేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల 16 విద్యార్థి సంఘాలు అన్ని ఒకే వేదికపైకి వచ్చి "యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా" పేరుతో ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి దేశంలో విద్య, ఉపాధి రంగాన్ని రక్షించే పోరాటాన్ని బలోపేతం చేయడంలో చేతులు కలపాలని విద్యార్థి లోకానికి పిలుపునిస్తున్నట్టు తెలిపారు. దేశంలో ఏకతాటిపైకి వచ్చిన ఈ సంఘాలు "సేవ్ ఏడ్యూకేషన్ - రిజెక్ట్ ఎన్ఈపీ". "సేవ్ ఇండియా, రిజెక్ట్ బీజేపీ" నినాదాలతో, దేశవ్యాప్తంగా ప్రచారాలు నిర్వహించాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి పార్లమెంట్ మార్చ్, యునైటెడ్ స్టూడెంట్ ర్యాలీలను నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. చలో పార్లమెంట్ ర్యాలీలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకులు వంశీ, అరుణ్, కార్తీక్, అవినాష్, మహేశ్వర్, శ్యామ్ రావు, శివ, శివతేజ, రఘు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులతో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడారు. ఆర్జీదారుల సమస్యలను తెలుసుకొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నట్టు వారికి కలెక్టర్ వివరించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఆర్జీదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ ప్రజావాణి నిర్వహణను సమన్వయం చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S.NO.633 OF 2023

BETWEEN:
APDESH LAXMI And others .. ...PLAINTIFFS
AND
THE TAHSILDAR Gandipet Mandal And others ...DEFENDANTS
D-2 ALL CONCERNED

NOTICE

The Plaintiffs herein had filed the above suit seeking to declare them as absolute owners and possessors of Plot No.27, admeasuring 222 sq.yds or 185.5 sq.mts in Sy.Nos.141/Part, situated at Kismathpur Village, Rajendranagar Mandal, Ranga Reddy District and bounded on **North:** Plot No.28, **South:** 25 Feet Wide Road, **East:** 20 Feet Wide Road and **West:** Plot No.26 as well as to declare the Plaintiffs as Legal Heirs Late A.Jangaiah, S/o Late A.Narsimha. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 20.01.2024 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.SATYANARAYANA, Advocate,
1-3-33, Budwel, Rajendranagar Mandal, Ranga Reddy District

IN THE COURT OF THE IST ADDITIONAL DIST & SESSIONS JUDGE AT SURYAPET
O.P No: 158 of 2019

Between:
బత్తి @ పసునూరి సుమన్‌రెడ్డి .....పిటీషనరు
మరియు
1. మేకల మల్లేష్
2. ద జనరల్ మేనేజర్ APSRTC
3. బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ .....రెస్పాండెంట్

టుR1
మేకల మల్లేష్ తండ్రి: యల్లయ్య వృత్తి: RTC డ్రైవర్ R.o H.No. 3-1-104/1, మల్లాపూర్ గ్రా॥ ఉప్పల్, నాచారం, రంగారెడ్డి జిల్లా

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను 166 యం.వి.యాక్టు 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి.యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 1వ వారికి కోర్టుద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది. పై కేసు మీ హాజరు నిమిత్తం ది: 23-01-2024 న కలదు. కావున మీరు ఆరోజున పై కోర్టుయందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును

//కోర్టు వారి అనుమతితో//
గాదె వెంకటరెడ్డి MA.,LLB
అడ్వకేట్
సూర్యాపేట
సెల్: 9908359615

IN THE COURT OF THE HON'BLE II ADDL.DISTRICT JUDGE: SANGAREDDY.
I.A. No.456of 2022
IN
O.S.NO275 OF 2022

Between:
Sri. Doddi Mahender and Others. ...Petitioners/Plaintiffs
AND
Smt. K. Veeramani and Others. ...Respondents/Defendants

To,
17. Sri J. Vinod, S/o Dr. J. Rameswar Rao, Aged: 34 years, Occ: Business, R/o H.No 8-2- 686/M/3, Plot No.56,Road No. 12, Banjara Hills, Hyderabad, T.S - 500 033
19, Sri.J. Shyam Rao, S/o Dr J.R. Rao, Aged: 35 years, Occupation Business,R/o H No 8-2-686/M/3, Plot No.56.Road No 12, Banjara Hills, Hyderabad, T.s-500 033

WHEREAS the plaintiffs/Petitioners have filed the above suit for partition and Separate possession against you. The said suit is posted to 06-02-2024 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
P.KIRAN,
Advocate,
Sangareddy.

IN THE COURT OF THE MACT CUM IST ADDITIONAL DIST & SESSIONS JUDGE AT SURYAPET
O.P No: 47 of 2019

Between:
ఏర్పుల సౌదమ్మ .....పిటీషనరు
మరియు
1. మహ్మద్ అబ్దుల్ అక్బర్
2. మహ్మద్ అబ్దుల్ హామీద్
3. బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ .....రెస్పాండెంట్

టుR2
మహ్మద్ అబ్దుల్ హామీద్ తండ్రి: రహీమ్ R.o H.No. 22-3-31, M.G. కిడికీ మొఘల్‌పురా, చార్మినార్, హైదరాబాద్.

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను 166 యం.వి.యాక్టు 1988 మరియు రూల్స్ 455, ఆంధ్రప్రదేశ్ యం.వియాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 2వ వారికి కోర్టుద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది., పై కేసు మీ హాజరు నిమిత్తం ది: 17-01-2024 న కలదు. కావున మీరు ఆరోజు పై కోర్టు యందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పైకేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును

//కోర్టు వారి అనుమతితో//
గాదె వెంకటరెడ్డి MA.,LLB
అడ్వకేట్
సూర్యాపేట
సెల్: 9908359615

IN THE COURT OF THE HON'BLE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.P.No. 1915 OF 2023

Between:
Shila Chhatria & others ...Petitioners
AND
M/s Aparna Enterprises Ltd and others ...Respondents

To,
1.Aparna Enterprises Limited rep by Naga Kamal Kumar Peddu, Age: Major, Occ.: Owner of the crime vehicle, R/o.SY No.270,271, Aparna Enterprises, Lingampally Road, Nallagandla, Sherilingam pally Mandal, Hyderabad-19.
3.Shyam Sudnar @ Sayam Sundar, S/o Ammey lal, Age: Major, Occ.:Driver of the Crime Vehicle, Temporary R/o.SY.No.270,271, Aparna Enterprises, Lingampally Road, Nallagandla, Sherinlingam pally Mandal, Hyderabad - 500019. ...Respondent No.1&3

Please take notice that the petitioners have filed the above case claiming compensation against you and others. The said case is posted **to 06.02.2024**, for your appearance either in person or through an advocate. If you failed to appear before the Hon'ble court on the said date **at 10:30 am**, the matter will be heard and decide exparte.

(BY ORDERS OF THE COURT)
(M.LINGAM NARAYANA) ADVOCATE
Counsel for Petitioners.H.No.2-1-139/1, Road No.5, Venkat Ramana colony, Nagole, Hyderabad-68.
M:9246346772

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE –CUM- XVII A.M.M.,R.R. DISTRICT, AT: MAHESHWARAM
O.S.No. 244 Of 2023

Between:
Tangirala Kanaka Mahalakshmi & others .....Plaintiffs
AND
T.Aditya and others .....Defendants

To
THE ALL CONCERNED D-3

Please take notice that the Plaintiffs filed the above suit to declare them as Legal Heirs of Late Tangirala Bala Venkata Lakshmi Narayana, in which the Hon'ble Court has directed for issuance of paper notice to ALL CONCERNED (D-3).Thus if anybody having objections in the above matter are hereby called to attend th Hon'ble Court **on 22-01-2024 at 10.30 A.M.** in person or through Counsel, without fail, otherwise the matter would be decided as per law.

//By Order of the Court//
Sd/-
K.S.PHANI BHASKAR
G.YETTAIAH
ADVOCATES
Off: I Floor, H.No.4-3-148/1, Pillar No.122, Attapur, R.R. Dist.
(M): 9848138990, 7989606882

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVI JUDGE RANGA REDDY DISTRICT::ATRAJENDRANAGAR
O.S.NO. 208 OF 2023

BETWEEN:
Gopala Mallesh & another, ...Plaintiffs
AND
The Tahasildar, Gandipet Mandal and another. ...Defendants

NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff to declaration of the legal heirs of the deceased Late Gopala Bikshapathi as lineal descendant, that the concerned authorities or people who are interested on the above claim in respect of suit schedule property, by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the Hon'ble Court on 01-02-2024 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decided on merits & passed the appropriate orders.

G RAJENDER
Advocates,
R.K. Nagar, Attapur, Hyderabad, Rajendranagar,
Cell : 9848339969

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :SECUNDERABAD:
OS.NO.672/2020

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre -I ......Plaintiff
And
Mr.Praveen Desai ...... Defendant

To
Mr. Praveen Desai S/o Narsing Rao R/o 11-12-353, RK Puram, Alkapuri Colony, Kothapet, Hyderabad -500 035
O/o Challa Technical Services P Ltd., 1-11-252/12, Challa Manor, Motilal Nehru Nagar, Begumpet, Hyderabad - 500 016.
And also at: R/o H.No. 21-80, Flat no.001, Swathi Residency, VV Nagar, Dilshukhnagar, Hyderabad - 60

Take notice that the above named plaintiff instituted the suit against you for recovery of Rs. 7,73,112-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 24-01-2024at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
Ms. **D.K Lakshmi Kumari,**
Flat No.304,
H.No. 8-90/34/5 & 8-90/35/5,
Manikanta Paradise Apartment,
Dwarakanagar, Phase-II,
Uppal, Hyderabad,
Pin Code- 500 039.
Counsel For Plaintiff

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE. R.R.DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO. 943 OF 2023

BETWEEN:
M.Rama Lakshmi & Others ...Plaintiffs
And
The Tahsildhar Hayathnagar Mandal & Another ...Defendants

NOTICE

To
All Concerned (Defendant No.2)

Please take notice that the above named plaintiffs filed the above suit for declaration declaring them as legal heirs of deceased Mutnuru Venkata Surya Satyanarayana Murthy and the same is posted **on 23-01-2024** for appearance. So any body is having any interest or objections in whatsoever manner in the above suit are hereby requested to appear personally or through Advocate before the Hon'ble Court **on 23-01-2024 at 10:30 a.m.** failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
B.SUDARSHAN REDDY Advocate
Flat No.402, Sai Bhavana Heights, Bandlaguda Road. Nagole, Hyd-68.Ph: 9441038189

IN THE COURT OF THE HON'BLE II ADDL.DISTRICT JUDGE :: SANGAREDDY.
O.S.NO. 275 OF 2022

Between:
Sri. Doddi Mahender and Others. ...Plaintiffs
AND
Smt. K.Veeramani and Others. ...Defendants

To,
17. Sri J. Vinod, S/o Dr. J. Rameswar Rao, Aged: 34 years, Occ: Business, R/o H.No 8-2-686/M/3, Plot No.56, Road No. 12, Banjara Hills, Hyderabad, T.S -500 033
19. Sri.J.Shyam Rao, S/o Dr J.R. Rao, Aged: 35 years, Occupation Business,R/o H No 8-2-686/M/3, Plot No.56,Road No 12, Banjara Hills, Hyderabad-500 033

WHEREAS the plaintiffs have filed the above suit for partition and Separate possession against you. The said suit is posted to 06-02-2024 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT //
P.KIRAN,
Advocate,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
G.W.O.P. No.39 of 2023

Between:
1.Ravi Shanker S/o.K.Adavaiah, Aged about 61Years, Occ:Buisness,
2.K.Sampath Kumar S/o.Kasini Ravi Shanker, Aged about 38 years, Occ: Business.
3.K.Bhanu W/o.K.Sampath Kumar, Aged about 34 years, Occ:Housewife
(All are R/o.H.No.19-1-252, Doodh bowli, Bahadurpura, Hyderabad.) ...Petitioner
AND
All Concerned ...Respondent

To,
All Concerned

Please take notice that the above G.W.O.P.No. 39 of 2023 flied by the Petitioner to declare them as a guardian of Minors K.Sushanth Kumam and K.Shourith Kumar for the purpose of their property and to grant permission to sell/alienate and execute necessary documents/instruction etc., for transferring the said property in favour of Prospective purchasers against the Respondent Before the Hon'ble XXIV Additional Chief Judge, City Civil Court, Hyderabad The same is posted **on 11-01 2024 at 11:30 AM** for your appearance. Be present on the above date and time, when the case with be taken up for consideration. You can appear in person or through your Advocate failing which, the matter will be heard and decided na per the Law and Rules

//By order of the Hon'ble Court//
Sd/-
M.s.DINESH JAISWAL
VIKAS RAJ JAISWAL
ADVOCATES
Off:14-7-208, Chudi Bazar, Begum Bazar, Hyderabad-12,
Ph:040-65597670,
Cell:9948087688,9390999295

IN THE COURT OF THE HON'BLE M.A.C.T. CUM Prl. DISTRICTJUDGE, AT: KAMAREDDY
O.P.No. 53 of 2023

Between:
Takkala Raja Reddy **Petitioner**
And
Karan Kumar & others **..Respondents**

To, Respondent No.2
Classic Logistics, rep., by its Proprietor, Owner of Lorry bearing No.TS-08UB-5750, R/o D.No.4-10-79, Plot No.1, Block No.31, Auto Nagar,Hyderabad - 500070. Telangana.

Take notice that the petitioner has filed the above O.P against you and others and notices sent to you several times; same were unserved as unclaimed. The above case is posted on **31-01-2024** for your appearance inthe above court. You respondent No.2 is hereby informed to appear in the above court on **31-01-2024** at 10.30 am in person or through Advocate,failing which the matter will be heard and decided in exparte.

//BY ORDER OF THE COURT//
T. NARENDAR REDDY
Advocate, Kamareddy
Cell: 9849601719

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI AT: L.B.NAGAR
O.S.NO 687 OF 2023

BETWEEN:
1.Banala Premeela, W/o.Late. Banala Amarendar, Aged about 58 years, Occ: Housewife,
2.Banala Aravind, S/o.Late.Banala Amarendar, Aged about 38 years, Occ: Pvt Employee,
3.Banala Arun Chandra, Late. Banala Amarendar Aged about 36 years, Occ: Pvt Employee,
All are Resident of H.No.17-21/3A, Dharamapuri Colony, Uppal Mandal, Medchal Malkajgiri District, Telangana-500039 ...PLAINTIFF, 1 TO 3.
AND
1.The Thasildhar, Uppal Mandal, Medchal Malkajgiri District.
2.ALL CONCERNED ...DEFENDANTS

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late.Banala Amarendar. The suit is posted **to 22-01-2024** for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court **at 10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided on merits.

SUIT SCHEDULE A PROPERTY

All that piece and parcel of land House bearing No.17-21/3A, on Plot No.2, Admeasuring 97.Sq. Yards or 81.09 Sq. Mtrs. Sy.No. 760,761, 762, & 765 Part, In Survey No.380, in situated at Dharma Puri colony, Uppal Mandal, Medchal Malkajgiri District, and bounded by:
North: Plot Nos.1
South :30 Wide Road
East :Plot No. 3
West: 40' Wide Road

// By Order of Court//
H.CHANDRAKALA
ADVOCATE
H.No.17-1-469/A/14, Adarsh nagar Colony, Saidabad-500059
Cell:9000 684461

IN THE COURT OF THE II ADDL.DIS TRICT JUDGE: AT SANGAREDDY.
I.A.NO. 49 OF 2019
IN
O.S.NO. 171 OF 2019

Between:
Vepachettu Narayana & another,. ..Plaintiffs.
AND
Shamasangu Narsimulu & others, ..Defendants.

To,
Koppula Suresh Kumar S/o K.Mallaiah, aged: 30 years, (D.12) Occ: Employee, R/o H.No: 3-27-184, New Town Colony, Bowinpally, Hyderabad.

WHEREAS the plaintiffs have filed the above suit for partition and separate possession against thedefendants in respect of the suit schedule lands. The case is posted to 25.01.2024 for abjection. If any person having any interest may approach before the Hon'ble Court on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per aw.

// BY ORDER OF THE COURT //
M.SRINIVAS,
Advocate,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 2228 OF 2023

Between:
1.Smt.V.Vanaja,W/o.Late. V.Srinivas Age 55 years, Occ: House hold, R/o.23-5-480/2, Lal Darwaza, Charminar, Shahali banda, Hyderabad-500065.
2.Smt.V.Divya, D/o.Late.V.Srinivas, Age 32 years, Occ: House Hold, R/o.23-5-480/2, Lal Darwaza, Charminar, Shahalibanda, Hyderabad-500065.
3.Smt.V.Ramya, D/o.Late. V.Srinivas, Age 30 years, Occ: House Hold, R/o.23-5-480/2, Lal Darwaza, Charminar, Shahali banda, Hyderabad-500065.
4.V. Muralikrishna, S/o Late V.Srinivas, Age 27 years, Occ: Pvt. Service, R/o.23-5-480/2, Lal Dar waza, Charminar, Shahalibanda, Hyderabad-500065.
AND
...Defendants
All Concerned

Please take notice that the plaintiff herein filed the above suit in O.S.No.2228 of 2023, on the file of II nd Junior Civil Judge, City Civil Court at Hyderabad, for Declaration as Legal Heirs, the said suit is posted before the IInd Junior Civil Judge, CityCivil Court at Hyderabad for your appearance **on 02-02-2024,** you are hereby directed to appear before the said court **on 02-02-2024** either in person or through an advocate, or else the matter will be decided ex-parte in according with the Law.

K.Vijaya Lakshmi
ADVOCATE
Office: 104,Ashoka Chambers, Opp:MLA Quarters, Adarsha Nagar, Hyderabad

---

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM
I.A.NO. 897 OF 2022
IN
O.S.NO. 561 OF 2021

Between:
Jatavath Mohan ...Petitioner/Plaintiff
AND
Badavath Srinivas & others ...Respondents/Defendants

To,
1.Badavath Srinivas S/o.Kevdiya, Aged about 46 yrs, Occ:Busi ness R/o.Basvaguda village, Maheshwaram Mandal, R.R.Dist
2.P.Panduranga Reddy S/o.Late P.Raghava Reddy, Aged about 80 yrs, Occ: Retired Employee, R/o Plot No.72, A.P.A.U. Colony. Gaddiannaram, Hyderabad
3.M/s TRR Infra Private Limited Having its office at Flat No.404, Millian Square, Plot No.6-10, Gachibowli, Hyderabad, rep by its Director Saddasesha Reddy s/o S.Sundara Ramaiah, Aged about 67 yrs, Occ: Business, R/o.Flat No.303, Silver Springs, Street No.1 C.Z.E.C.H. Colony, Sanathnagar, Hyderabad-500018 ...Respondent Nos.1,5 & 6 /Defendant Nos.1,5 & 6

NOTICE

That the above named Petitioner/Plaintiff filed the above suit for declaration of title and cancellation of Agreement of Sale cum General Power of Attorney and subsequent registered sale deeds as null and void and not binding on the Petitioner/Plaintiff against you and others in respect of suit schedule property, along with the above suit the Petitioner/Plaintiff filed the above I.A. No 897/2022 for seeking amendment of Plaint and the above said I.A.posted **1/2/2024** for your appearance. Therefore, you are hereby directed to appear to before the Hon'ble Principal Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam **on 1/2/2024 at about 10:30 a.m.** personally or through an Advocate failing which the matter will be declared as per Law in your absence.

(L.SRINIVAS)
Advocate,
Maheshwaram, Ranga Reddy District Counsel for the Petitioners/Plaintiffs
Cell:9912711501

LOST OF DOCUMENT

I MIRZA ABBAS ALI KHAN S/o Late MIRZA MEHDI ALI, Aged about 59 Yrs, Occ: Business, R/o 8-833/5/1,Phase-1,Opp IBP Petrol pump Kamalapuri Colony , Hyderabad 50003 T.S. I Lost My Original Sale Deed vide Document **No 1029/05,** Dt 1.02.08.2005 .On 11 November 2022 While I am getting Down from Auto near my Residence in Banjara hills . Inspite of my best effort I am unable to trace it, If any One found please **Contact 8919236621**

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: HAYATHNAGAR
O.S.No.939 of 2023

Between:-
1.Arshiya Sultana,D/o.Late Mohd Saleem Uddin, Age:30 yrs, Occ: House wife, R/o.H.No.17-6-628, Bagh E Lashkar Jung, Dabir Pura, Hyderabad – 500 023.
2.Md Ikram Uddin,S/o.Late Mohd Saleem Uddin, Age:27 yrs,Occ: Private Employee, R/o.H.No.17-6-628, Bagh E Lashkar Jung, Dabir Pura, Hyderabad – 500 023
3.Md Iftekhar Udddin, S/o.Late Mohd Saleem Uddin, Age:22 yrs, Occ: House wife, R/o.H.No.17-6-6 28,Bagh E Lashkar Jung, Dabir Pura,Hyderabad – 500 023. ...Plaintiffs
AND
1.The Tahsildar-Hayathnagar Mandal, Office at Hayathnagar, Ranga Reddy Dist.
2.ToWhom So Ever It May Concern ...Defendants

Take notice that the Plaintiffs filed the above suit for declaration declaring them as the Legal heirs and successors of deceased Shaheen Sultana who died **on 29-4-2017** and Mohd Saleemuddin who died **on 08-05-2021** and the said case is stands posted **to 23-01-2024.** If any person or persons having any objections or claims they may appear **on 23-01-2024 at 10:30 a.m.** either in person or through Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of open land bearing Plot bearing No.17, in Sy.No.106, admeasuring 202 Sq.Yards equivalent to 168.88 Sq.Meters, situated at Munaganoor Village & Grampanchyat, Hayath nagr Revenue Mandal, Ranga Reddy District, registration at Sub-Registrar Office, Hyderabad East, Ranga Reddy District and bounded by:- **NORTH :** Plot No.18 ;
SOUTH : 30' wide Road ;
EAST : Part of Plot No.21 ;
WEST : 30' Wide Road ;

(BY ORDER OF COURT)
N.VAMSHEE KRISHNA (Advocate)
Plot.No.283/A, Prashanthnagar, Vanasthalipuram
Phone No.9848843745.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII AMM AT: HAYATHNAGAR
O.S.NO. 927 OF 2022

Between:
Sri.Jakkidi Surendar Reddy, S/o Narsimha Reddy, A/a.40 yrs, Occ: Agriculture, R/o.H.No.7-134, Mnne guda Village, Hayathnagar Mandal R.R.Dist .....Plaintiff
AND
Chava Suresh Babu and 3 others
2.M/S OSR Projects a Limited Liability Partnership Having its registered office at Plot No. 40 & 41, Third Floor Venturest Plaza, Road No.2 Financial District, nanagram guda, Hyd,R.R, TG 5000-32 Represented By authorized personal Sri Bandoju Srinivas, S/o.Sri B.Penta Chary A/a.50 Yrs,R/o.H.No.10-5-3 42/11 Tukaramgate Lalaguda Secunderabad
3.Sri.Vamshidhar Maddipatla, S/o not known to Plaintiff, Aged: Major, Occ: Director/Partner M/S OSR Projects a Limited Liability Partner ship,Having its registered office at Plot No. 40 & 41, Third Floor Venturest Plaza, Road No.2 Financial District, nanagramguda, Hyd, R.R, TG 5000-32
4.Sri Suresh Kumar Nandiraju, S/o not known to Plaintiff, Aged: Major, Occ: Director/Partner M/S OSR Projects a Limited Liability Partner ship Having its registered office at Plot No.40 & 41, Third Floor Vent urest Plaza, Road No.2,Financial District, nanagramguda, Hyd R.R,TG 5000-32 .....Defendants 2,3 &4

NOTICE

Whereas the above named plaintiff filed O.S.No 927 of 2022 on the file on this Hon'ble Court seeking for Perpetual Injuction as against Chava Suresh Babu and 3 others in respect of Suit Schedule property being the Agricultural Land admeasuring Ac. 0.0850 Gts in Survey No 23 ఈ/అ/1/1.And Ac 2.10 in Sy No 32/రూ/అ,situated at Manneguda Village Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, Under Ragannaguda Gram Panchayath concerning the defendants 2 ,3 & 4 . Hence, if any persons is/ are having any claims or objections they may be appear before this Hon'ble court **on 24.01.2024 at 10:30 AM,** either in person or through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Court /
(Immaneni Rama Rao)
M/S.Guardian & Co.
Advocates & Solicitors
AKRC Class , Plot No 2/P Sarvasukhi colony , West Marredpally,Secunderabad

---

IN THE COURT OF THE HON'BLE XI ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
A.S.No. 15 OF 2022

Between:
1.Sanjay K.Sajnani - Died per LRs
2.Sit.Vimmy S.Sajnani and others ... Appellants
AND
Kantilal K.Jain and another ...Respondents

To
Kantilal, S/o.Late Sri Mangilal, aged about 61 years, Occ: Business, R/o.Flat No.403, Shivashankar Apartments, H.No.15-5-106 & 106/1, Maharani Jhansi Road, Afzal Gunj, Hyderabad. ...Respondent No.2

WHEREAS the above named Appellants filed the above appeal against the judgment and decree in O.S.No. 148 of 2005 passed by the Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Court, Hyderabad, against you and others. The same is posted **to 23-01-2024** for your appearance

Therefore, you are hereby directed to be present your Self or through Advocate, positively, the above said Court on the above said date **at 10:30 A.M** failing which the matter will be heard and determined in your absence, exparte.

(BY ORDER OF THE COURT)
Sd/-
M/s.S.MALLA RAO
ADVOCATE
Unit.No.G-3B,T-19 Towers Ranigunj,Secunderabad-03
COUNSEL FOR APPELLANTS

IN THE COURT OF THE LAND REFORMS APPELLATE TRIBUNAL CUM II ADDL. DIST. JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR
I.A. No. 464 of 2018 in L.R.A.S.R.No. 1169 of 2018

Between:
Mir Alam Ali Khan & another .....Petitioners/ Appellants
AND
The State of A.P. rep. by Authorized officer Land Reforms Tribunal, R.R.District., & others .....Respondents/ Respondents

To
R.Vinod Kumar Rao, S/o. Late Jagpal Rao, Aged about 66 years, R/o. Plot No.117, Road No.71, Navanirman Nagar, Jubilee Hills, Hyderabad-33.

Please hereby take notice that the petitioners/appellants have filed the above case against the State of Telangana and you on the file of the LRAT cum II Addl. District Judge, R.R. District at L.B.Nagar vide LRA SR No.1169 of 2018 and wherein filed a petition for granting leave of the Hon'ble court to file the case vide I.A. No.464 of 2018. The said case is posted to 15-02-2024 for your appearance. So, please make it convenient to appear before above said court on **15-02-2024** at **10.30 A.M.**, failing which you will be set exparte.
Hence, this notice as per the orders of the Hon'ble Court.

G. SATHYAVEER REDDY
G. PRABHAKAR REDDY
Advocates.
H.NO. 16-1-30/A/29, Saidabad colony, HYDERABAD
Cell: 9652431102, 9391034146,

PUBLIC NOTICE

IN THE COURT OF THE VII ADDITONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
OS No.946 OF 2023

Between:-
Gona Damodhar Rao and two others .....Plaintiffs
And
All Concerned and another .....Defendants

To,
All Concerned .....Defendant No. 1

Please take notice that the plaintiffs have filed the above suit bearing OS No.946/2023 on the file of Hon'ble VII Additional Junior Civil Judge Ranga Reddy District at Haythnagar against you and another for declaration in respect of suit schedule property and consequential declaration of legal heirs of deceased Smt. Gona Sree Laxmi w/o Gona Damodhar Rao.

The matter stands posted to **29.01.2024** at 1030 hours before the above Court for appearance of any person/(s) opposing the same either in person or through an advocate, failing which they would be set ex parte and the matter would de decided on merits as per records.

SCHEDULE OF PROPERTY

All that open Plot No.95 admeasuring 282 Square yards or its equivalent to 235.77 square meters in Survey No.111 of Koheda Village the then Hayathnagar Mandal now under Abdullapurmet Mandal, Ranga Reddy district within the boundaries as follows:-
North: Plot No.94
South: 40' Wide Road
East: Plot No.96 & 97
West: 30' Wide Road

By order of the Court
G.Narasimha
Advocate
Counsel for the Plaintiffs
Cell No.9848217428

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR.
E.A. No.149 OF 2022
IN
E.A. No.133 OF 2016
IN
E.P No. 250 OF 2012

Between :-
M. Mahesh Kumar Yadav (Died) Per L.R's and others ....Petitioners/Proposed Decree Holders/ Decree Holder
And
K. Uma Maheshwar Rao ....Respondents/Respondents/JDR

To,
K. Uma Maheshwar Rao, S/o. K.Pullaiah, Aged about 55 Years, Occ; Employee, R/o. Plot No. 44, Raghuram Nagar Colony, Hydershah Kote, Hyderabad- (Respondent)

Whereas the above named Proposed Decree Holders have filed the above Petition EA No. 149 of 2022 in the above EA No. 133 of 2016 in EP No. 250 of 2012 on the file of the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District, at L.B.Nagar and the above E.A. is filed to reopen the L.R. Petition of the petitioners filed in IA No. 133 of 2019 in the above E.P. against the Respondent and the above case is posted on 24-01-2024 for your appearance. You are hereby summoned/ notice to appear in person or through an Advocate duly instructed and able to answer in relating to the said EA No. 149 of 2022 in EA No. 133 of 2016 in EP No. 250 of 2012, on 24-01-2024, at 10-30 A.M. Take notice in default of your appearance and to file counter, the said EA will be heard and determined in your absence.

(By the Order of the Court)
M/S. VEDAVYAS,
M.SATHISH KUMAR
Advocates, Hyderabad

IN THE COURT OF THE PRINICIPAL SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: IBRAHIMPATNAM
O.S. No. 649 of 2021

Between:
A. Pandu & another .....Plaintiffs
AND
B.S.R. Infra Ventures India Pvt. Ltd. & others .....Defendants

To
B.S.R. Infra Ventures India Pvt. Ltd. Rep. by its Director Bowenpally Chandrashekar, S/o.B. Pulla Rao, aged 53 years, R/o.D.No.8-1-329/1, Flat No.501, Blue Block, My Home Rain Bow Apartments, Tolichowki, Hyderabad.

Please hereby take notice that the plaintiff has filed the above suit against you and others on the file of the Principal Senior Civil Judge, R.R.District at Ibrahimpatnam and the same is pending. The said case is posted to 25-01-2024 for your appearance. So, please make it convenient to appear before above said Principal Senior Civil Judge, R.R.District at Ibrahimpatnam on **25-01-2024** at **10.30 A.M.**, failing which you will be set exparte.
Hence, this notice as per the orders of the Hon'ble Court.

G. SATHYAVEER REDDY
G. PRABHAKAR REDDY
Advocates.
H.No. 16-1-30/A/29, Saidabad colony, HYDERABAD
Cell: 9652431102, 9391034146,

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR.
E.A. No.148 OF 2022
IN
E.P No. 250 OF 2012

Between :-
M. Mahesh Kumar Yadav (Died) Per L.R's and others ....Petitioners/Proposed Decree Holders/ Decree Holder
And
K. Uma Maheshwar Rao ....Respondents/Respondents/JDR

To,
K. Uma Maheshwar Rao, S/o. K.Pullaiah, Aged about 55 Years, Occ; Employee, R/o. Plot No. 44, Raghuram Nagar Colony, Hydershah Kote, Hyderabad- (Respondent)

Whereas the above named Proposed Decree Holders have filed the above Petition EA No. 148 of 2022 in EP No. 250 of 2012 on the file of the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District, at L.B.Nagar and the above E.A. is filed to set aside dismissal Order Dated: 28-09-2016 of the above E.P. for non filing of the steps for L.Rs by restoring the above E.P. to its original position and the above case is posted on **24-01-2024** for your/Respondent appearance. You are hereby summoned/notice to appear in person or through an Advocate duly instructed and able to answer in relating to the said EA No. 148 of 2022 in EP No. 250 of 2012, on **24-01-2024,** at **10-30 A.M.** Take notice in default of your appearance and to file counter, the said EA will be heard and determined in your absence.

(By the Order of the Court)
M/S. VEDAVYAS,
M.SATHISH KUMAR
Advocates,
Hyderabad

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ- దుండిగల్

బౌరంపేట్ 11 కె.వి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శంబీపూర్, మహేశ్వరం, ప్రణీత్ బ్లూమ్స్, ప్రణీత్ మీడోస్, ల్యాండ్ మార్క్ ఫస్ట్ ఫేస్ ,సెకండ్ ఫేస్, కీర్తి హెూమ్స్, ఎస్ఆర్ కె, సుకతి విల్లాస్, బౌరంపేటలో కొంత ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని బౌరంపేట ఏఈ బి.సాయి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బౌరంపేట్ ఏజీయల్ 11కె.వి ఫీడర్, డిపి పల్లి ఎస్ఎస్ వన్ 11కె.వి మెయింటెనెన్స్ ఎల్‌సీ విద్యుత్ వైర్లకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగింపు కారణంగా ఉదయం 10:30 గంటల నుంచి 12:30 వరకు వజ్రా విల్లాస్, ల్యాండ్ మార్క్ 3, సారగూడెం ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

జేఎన్‌టీయూలో చెస్ టీం మెన్స్ ఎంపిక



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీ లో మంగళవారం చెస్ టీం మెన్స్ ఎంపిక జరిగింది. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ ఈ చెస్ టీం మెన్స్‌లో సుమారు యూనివర్సిటీ అను బంధ ఇంజినీరింగ్ కాలేజీ క్రీడాకారులు 60మంది పాల్గొన్నారని తెలిపారు. ఇక్కడ జరిగిన ట్రయిల్ పోటీలో విజేతలుగా నిలిచిన వారు జనవరి 26, 29న భారత్ దాసన్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

శేరిలింగంపల్లి సమగ్ర అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- కార్పొరేటర్, అధికారులతో కలిసి పాదయాత్ర



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గ సంతులిత, సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గౌతమి నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి , చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల ను పరిగణలోకి తీసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. గౌతమీ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే డ్రయినేజీ నిర్మాణం, రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి యథాస్థితికి తీసుకువస్తామన్నారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం గతంలో సెల్లార్ తీయడం వలన రోడ్డు దెబ్బతిని మ్యాన్ హెూల్స్ కుంగిపోవడంతో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రహరి గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ సుస్మిత, టీపీఎస్ సోమేశ్ , వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో
మైనర్లతో చెత్త సేకరణ, తరలింపు

- వాహనాలు నడుపుతున్న బాల కార్మికులు
- ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు...?







నవతెలంగాణ-నేరేడ్ మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు జీహెచ్ఎంసీ ప్రవేశపెట్టిన చెత్త తరలింపు వాహనాలను మైనర్లు నడుపుతుండడం చర్చనియాంశమైంది. మైనర్ల చేత పని చేయించవద్దని, బడికి వెళ్ళాల్సిన పిల్లలు బాల కార్మికులుగా పనికి వెళితే పనికి కుదుర్చుకున్న యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకుంటామని ఒక వైపు ప్రభుత్వం హెచ్చరిస్తున్నా వారి మాటలను కొందరు పెడ చెవిన పెడుతున్నారు. విచిత్రం ఏమిటంటే అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్ విభాగంలో బాల కార్మికులు పని చేస్తుండటం గమనార్హం.

మచ్చ బొల్లారం డివిజన్‌లో గత కొంత కాలంగా యధావిధిగా కొనసాగు తున్న తీరు ఇది. మైనర్లు కాలనీలు, బస్తీలలో వాహనాలను తిప్పుతూ ఇంటింటికి వెళ్ళి చెత్తను సేకరిస్తు న్నారు. తదుపరి మైనర్లే సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు.తడి పొడి చెత్త తీసుకు వెళ్లే మైనర్ల చేత వారి వయసుకు మించి పనులు చేయించడం శోచనీయం. బాల కార్మికులతో తడి పొడి చెత్త తీసుకెళ్లే పని చేయించడం, కనీసం డ్రైవింగ్ కూడా తెలవని ఈ పిల్లలతో పనులు చేయించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పొరపాటున వేగం అదుపు తప్పితే వచ్చి పోయె వాహనాలను ఢీకొని ప్రాణాలు పోయే అవకాశం ఉంది. కనీస బాధ్యతలు లేకుండా తల్లిదండ్రులు పిల్లలతో పనులు చేయించడం, అధికారులు సిబ్బందికి తెలిసినా నోరు మెదపక పోవడం విమర్శలకు దారి తీస్తుంది. జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యానికి ఎవరు బలైపోతారో అని స్థానికులు భయభ్రాంతు లకు గురవుతున్నారు.

మైనర్లతో వాహనాలు నడిపిస్తే చర్యలు

చెత్త సేకరణ సమయంలో కార్మికులే వాహనాలను నడపాలి. మైనర్లు వాహనాలు నడుతున్నట్టు తమకు ఫిర్యాదు వస్తే ఉపేక్షించేది లేదు. ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటాం.

-సూపర్ వైజర్ ప్రభాకర్

సమస్యల పరిష్కారానికి డీఎస్‌ఎఫ్ కృషి చేయాలి



- జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నరసింహరెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ కృషి చేయాలని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ కట్ట నరసింహ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్ఎఫ్ స్థాపించిన నుంచి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ గతంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్‌గా పని చేస్తున్నప్పుడు సాంకేతిక విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ స్టార్ట్ చేసిన ఘనత ప్రొఫెసర్ కట్ట నరసింహ రెడ్డిదని కొనియాడారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందన్నారు. విద్యార్థి సంఘం స్థాపించినది మొదలు ఇప్పటివరకు అనేక విజయాలు పోరాడి సాధించుకున్నవే అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయినా వేలాదిమంది విద్యార్థులకు జీవితంనిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమాను 2020లో పోరాడి సాధించిందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి స్పాట్ అడ్మిషన్ పెట్టించడం జరిగిందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం యూనివర్సిటీలలో బీటెక్ సీట్లు పెంపునకై పోరాడి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను పోరాటం చేసి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేసిందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇనిస్టాంట్ పరీక్ష విధానాన్ని పోరాడి సాధించిందన్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ డీఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ లు జేఎన్టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ కట్ట నరసింహ రెడ్డి కి పూల మొక్క ను అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ జెఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ అభిషేక్, మహాత్మా గాంధీ యూనివర్సిటి ఇన్‌చార్జి టకుమాళ్ళ ప్రదీప్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌చార్జ్ మాసం శ్యామ్, డీఎస్ఎఫ్ మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల సోను తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోండి

- అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవా లని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్ సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు సకాలంలో వచ్చి, వారి విధులను నిర్వహించాలని సూచించారు. కాలనీలు, బస్తీలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల నుంచి పారిశుధ్య సమ స్యల విషయమై ఎటు వంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంహెచ్ఓ మంజుల, ఎస్ఎస్ ప్రభాకర్, ఏఎస్ఏ లు పాల్గొన్నారు.



మేరు సంఘం అల్వాల్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మేరు సంఘం తెలంగాణ, జోన్- 11, అల్వాల్ ఎన్నికలు లోతుకుం టలోని వారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు అధ్యక్షుడిగా రాపర్తి చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తాను నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటూ, కులసోదరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతే కాదు, తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మేరు సంఘం అభ్యున్నతికి తన శాయశక్తులా కృషి చేస్తా నని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం సభ్యులు,మేరు కుల అభిమానులు అత్య ధిక సంఖ్యలో పాల్గొన్నా రు.

బైక్‌ను ఢీకొన్న డీసీఎం.. యువకుడు మృతి



నవతెలంగాణ-బాలానగర్

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అతి వేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వచ్చిన డీసీఎం డ్రైవర్ ఢీకొట్టిన సంఘటన బాలాన గర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారంసంవత్సరం క్రితం బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి ప్రస్తుతం బాలానగర్ నర్సాపూర్ వద్ద గల శ్రీవినాయక హెూటల్లో క్యాటరింగ్ పనిచేస్తున్న బహదూర్‌ను అదే హెూటల్లో పనిచేస్తున్న అఖిల్ కుమార్ (19) హెూటల్ మూసిన తర్వాత వాళ్ల ఇంటి దగ్గర దించేందుకు ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. సోమవారం దాదాపు రాత్రి 11 గంటల సమయంలో బాలానగర్ చౌరస్తా వద్ద యూటర్న్ చేస్తుండగా అతివేగంగా వచ్చిన డీసీఎం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బహదూర్, అఖిల్ కుమార్ లు కింద పడిపోయారు. డీసీఎం వెనుక చక్రాల కింద అఖిల్ కుమార్ పడడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందా డు. బహదూర్ గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జగద్గిరిగుట్ట శ్రీవారి దేవాలయ హుండీ రూ.2,90,410



నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోగల జగద్గిరిగుట్ట శ్రీ వారి దేవాలయం (దేవాదాయ ధర్మాదాయ) శాఖ హుండీని నాలుగు నెలలకు గాను మంగళవారం ఆలయ కార్యనిర్వ హణ అధికారి జే. కష్ణమాచార్యులు,పర్యవేక్షణ అధికారి వి.వి. సుబ్రహ్మ ణ్యం తోపాటు ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో ఆలయంలో లెక్కించారు. ఈ మేరకు ఆదాయం రూ.2,90,410 వచ్చినట్టు అధికారులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మాడభూషిని రామాచార్యులు, అర్చకులు మాడభూషిని విజయ్ కుమార్ చార్యులు, దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ ఏ.వేణుగోపాల్ యాదవ్, డైరెక్టర్లు రేగూరి ప్రవీణ్ గుప్తా,గుజ్జుల పాపిరెడ్డి, పి.సమ్మయ్య యాదవ్,ఇరగదిండ్ల వెంకటేష్, మహేష్ స్థానిక నాయకులు ఏ సత్యనారాయణ, ఈ. శివకుమార్, ఎం. సురేష్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి,

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. ఈ జాగ్రత్తలు పాటించండి

- జగద్గిరిగుట్ట సీఐ. క్రాంతి కుమార్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఊళ్ళల్లోకి వెళ్లే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని జగద్గిరిగుట్ట సిఐ. క్రాంతి కుమార్ పలు సూచనలు చేశారు .ఈ మేరకు మంగళవారం సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మీ ఇంటికి నిఘా నేత్రాలు పెట్టించుకోవాలని, ఏదైనా అను మాన స్పదంగా ఉంటే మిమ్మల్ని అప్రమత్తం చేయమని మీ ఇరుగు పొరుగు వారికి చెప్పాలని, ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను, బంగారు, వెండి ఆభరణాలు, నగదుకు సంబంధించి ఎవరితోనూ చెప్పవద్దని, లాకర్‌లో పెట్టుకుంటే మంచిదన్నారు.సొంత వాహనాలు ఇంటి ఆవరణ రోడ్లపై కాకుండా ఇంట్లోనే పెట్టాలని, తాళాలను మీతో పాటు తీసుకెళ్లాలని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో పెట్టవద్దని తెలిపారు. తలుపులకు తాళం వేయడానికి నాణ్యమైన తాళాలను మాత్రమే ఉపయోగించాలని, ఏదైనా ఒక గదిలో విద్యుత్ లైట్ వెలిగించాలని, పేపర్ పాలు, డెలివరీ చేసే వారిని ఇంటికి రావద్దని చెప్పాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల వాళ్ల ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్లను సేవ్ చేసుకోవాలని తప్పనిసరిగా పోలీసులకు టచ్ లో ఉండాలని ,ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఫ్రెండ్లీ పోలీస్ లో భాగంగా ప్రజలతో మమేకమై విధి నిర్వహణలో నిమగ్నమవుతామన్నారు..

పరిశోధక విద్యార్థులకు విశ్వ విద్యాలయ క్వార్టర్స్ కేటాయించాలి



- విశ్వ విద్యాలయ బీసీఎస్ సంచాలకులు వెంకటేశ్వర్ రెడ్డికి వినతి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పీహెచ్‌డీలు, పీడీఎఫ్ లు పూర్తి చేసిన వారిని విశ్వ విద్యాలయ క్వార్టర్ ఖాళీ చేయించి అర్హత కలిగిన పరిశోధక విద్యార్థులకు కేటాయించాలని కోరుతూ జేఎన్టీయూ హె చ్ ప్రొటెక్షన్ ఫోర్స్ అండ్ జేఎన్టీయూహెచ్ విద్యార్థులు మంగళవారం విశ్వ విద్యాలయ బీసీఎస్ సంచాలకులు వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి. దిలీప్ మాట్లా డుతూ విశ్వ విద్యాలయ అధికారులు పరిశోధనలను బాగా చేసేందుకు, పరిశోధనలు బాగా జరిగేందుకు వీలుగా పోస్టు డాక్టరోల్ సభ్యులకి, పరిశోధక విద్యార్థులకు క్వార్టర్స్ ని కేటాయించారని, అయితే విశ్వ విద్యాలయంలో కొంతమంది పోస్టు డాక్టరోల్ సభ్యులు పూర్తి చేసినప్పటికీ క్వార్టర్స్ ఖాళీ చేయకుండా అదే క్వార్టర్స్‌లో ఉంటున్నారని, దీని కారణంగా విశ్వ విద్యాలయ వనరులు , సదుపాయాలు అవసరమున్న వారికి అందటం లేదన్నారు. విశ్వవిద్యాలయంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, కుక్కలు వసతి గృహాల లోపలికి వెళ్ళి, ఇబ్బందికర పరిస్థితులకు గురి చేస్తున్నాయన్నారు. డాగ్ రెస్క్యూ బృందాలను పిలిపించి కుక్కలను జన సముదాయాలకు దూరంగా విడిచిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంతో విద్యార్థి నాయకులు శివకృష్ణ, రాహులాల్, , చంద్రశేఖర్, రంజిత్, పవన్, బ్రహ్మం ,అర్జున్, శశి ప్రీతమ్, మనోజ్, హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి
ప్రజాపాలన దరఖాస్తులు..!

- కుత్బుల్లాపూర్‌లో ప్రయివేటు వ్యక్తుల ద్విచక్ర వాహనంపై అభయ హస్తం దరఖాస్తులు
- ఇంటికి తీసుకెళ్తున్నట్టు వెల్లడి
- పర్యవేక్షణ లేకపోవడంపై విమర్శలు





నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్న అభయహస్తం దరఖా స్తులు చెల్లాచెదురుగా పడిపోయిన విషయం వైరల్ గా మారి అధికారులు సస్పెండ్ వరకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ అభయ హస్తం దరఖాస్తులను ఇష్టాను సారంగా ప్రయివేటు సిబ్బంది చేతులలో పెట్టి ఇండ్ల కు తీసుకెళ్లి అప్లోడ్ చేయవలసిందిగా ఇస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మంగళవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో పలువురు అభయ హస్తం దరఖాస్తులను ద్విచక్ర వాహనంపై పెట్టుకొని తీసుకె ళ్లడం కనిపించింది. ఈ దరఖాస్తులను ఎవరు ఇచ్చారు, ఎక్కడికి తీసుకెళు తున్నారని అడిగితే ఇండ్లకు తీసుకెళ్లి అప్‌లోడ్ చేయమన్నారనే సమాధానం వారి వద్ద నుంచి వినిపించింది.

అధికారులు పొంతనలేని సమాధానం ...

దరఖాస్తులు బయటకు పంపుతున్నారనే విషయంపై సర్కిల్ అధికారులు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా సమాధా నం ఇచ్చారు. దరఖాస్తులను ఎవరికీ ఇవ్వలేదని, కార్యాలయంలోనే అప్‌లోడ్ చేస్తున్నారని ఓ అధికారి సమాధానం ఇవ్వగా... కార్యాల యంలో స్పేస్ లేదు కాబట్టి వార్డ్ కార్యాలయాలు, కమిటీ హాళ్ల ప్రాంతాలలో ఎక్కడ యాక్సెస్ ఉంటే అక్కడ చేస్తున్నామని మరో అధికారి సమాధానం ఇచ్చారు. మరొక అధికారి మాట్లాడుతూ అన్ని అప్లికేషన్లను కార్యాలయంలోనే చేస్తున్నామని ఎక్కడికి పంపడం లేదని తెలిపారు.

ఇంటికి తీసుకెళ్లమని చెప్పారు... అనే వీడియో చూపించినప్పటికీ ...

దరఖాస్తులను ద్విచక్ర వాహనంపై తీసుకెళుతున్న వారు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి ఇండ్లకు తీసుకెళుతున్నామని చెప్పిన వీడియో అధికారులకు చూపించినప్పటికీ వారి వద్ద నుంచి తెలియదు అన్న సమా ధానమే వినిపించింది.

కుత్బుల్లాపూర్ సర్కిల్ అభయస్తం దరఖాస్తులు...

ఇక కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు డివిజన్‌లలో 74,129 అభయహస్తం దరఖాస్తులు అధికారులు అందుకున్నారు. ఆ దరఖాస్తులను రోజుకు 15 వేల చొప్పున కంప్యూటర్‌లో నమోదు చేసే విధంగా సిబ్బందిని పెట్టుకొని 17 వ తేదీ లోపు పూర్తి చేసే విధంగా పని చేస్తున్నారు. అయితే మొదటి రెండు రోజులు కార్యాల యంలోనే ఉండి సిబ్బంది నమోదు చేశారు. అయితే మంగళవారం మాత్రం దరఖాస్తులను వాహనాలపై పెట్టుకుని వెళ్లడం కనిపించింది. తీసుకెళ్లిన దరఖాస్తులు వార్డ్ కార్యాలయానికి వెళ్తున్నాయా ? లేక సిబ్బంది ఇండ్లకు వెళ్లాయా ? అనే విషయంపై ఎవరికీ క్లారిటీ లేదు. సర్కిల్ కార్యాలయ భవనంలోనే సమావేశ మందిరం కూడా ఉన్నది. కింద ఉన్న సమావేశామందిరం సరిపోకపోతే పైన ఉన్న సమావేశా మందిరంలో కూడా సిబ్బందికి ఏర్పాటు చేసి దరఖాస్తులను అప్‌లోడ్ చేయించే సౌకర్యం ఉన్నప్పటికీ ఆ దిశగా అధికారులు ఆలోచించలేదని విమర్శలు వస్తున్నాయి. ఇంటర్నెట్ సరిగ్గా లేదు అనే అంశంతోనే దరఖాస్తులను బయటికి ఇచ్చారు అని ఒకరు తెలిపారు. కారణాలు ఏమైనా అభయహస్త దరఖాస్తులు పర్యవేక్షణ లేకుండా ద్విచక్ర వాణాలపై ఇండ్లకు తీసుకెళ్లడంపై అధికార యంత్రాంగం పై విమర్శలు వస్తున్నాయి.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం



నవతెలంగాణ-బాలానగర్

గ్రేటర్ హైదరాబాద్ భవాన నిర్మాణ కాంట్రాక్ట్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ హెడ్ ఆఫీస్‌లో మంగళవారం బోయిన్ పల్లి కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అసోసియేషన్ సెంట్రల్ వారికున్న సమస్యలు (గుర్తింపు కార్డులు సెంట్రింగ్ సామాను చోరీకి గురవుతున్నాయని, బిల్డింగ్స్ పర్మిషన్ లేవని పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని) విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పందిస్తూ ఐడెంటి కార్డు గాని పోలీసు వారితో, జీహెచ్ఎంసీ వారితోనే ఎలాంటి ఇబ్బందుల తలెత్తిన సమస్యలను పరిష్కరించటానికి సహకరిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, పరశురాం రెడ్డి, జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, ట్రెజరర్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నవగ్రహ చండీ హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ ఎం.ఎస్.రెడ్డి నగర్ నందు గల కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహిస్తున్నటు మన్యుసూక్త నవగ్రహ రుద్ర చండీ హెూమంకు ఎమ్మెల్యే కేపీ వివేకా నంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కేపీ వివేకా నందను హెూమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెూమాలు, పూజల ద్వారా కార్యసిద్ధితో పాటు వాతావర ణంలోని చీడ పీడలు తొలగి ప్రజలు అయురారోగ్యాలతో జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎస్.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.శంకర్, కోశాధికారి జి. భరత్, ముఖ్య సలహాదారులు ఎం.చంద్రా రెడ్డి, పి. శివరాం రెడ్డి, దేవా లయ అధ్యక్షులు కె మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వర్ రావు, కోశాధికారి డి. సంజీవ రావు, సలహాదారులు పి. రాము, ఎన్. ఎల్.మోహన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆరెంజ్ ఫేస్‌ప్యాక్...

కృత్రిమ లోషన్లు, క్రీములూ ముఖానికి అప్లై చేయించుకొని సైడ్ ఎఫెక్ట్స్ తెచ్చుకోవడం కంటే ఇంట్లోనే ఉంటూ అదిరిపోయే ఫేస్ ప్యాక్ చేసుకోవచ్చు. మార్కెట్లో లభించే పండ్లతోనే చాలా వెరైటీస్ తయారు చేసుకోవచ్చు. ఎందుకంటే పండ్లలో సహజ సిద్ధంగా ఉండే విటమిన్లు, మినరల్సూ చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి వల్ల ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖ్యంగా నారింజ పండ్లు చర్మం మెరిసేలా చేస్తాయి.



ఫేస్‌ప్యాక్ తయారీకి కావాల్సినవి

మూడు టీస్పూన్ల ఆరెంజ్ జ్యూస్, రెండు టీస్పూన్ల అలోవెరా (కలబంద) గుజ్జు, టీస్పూన్ గ్లిజరిన్.

తయారు చేసే విధానం

పైన చెప్పుకున్న మూడింటినీ ఓ గిన్నెలో వేసి బాగా కలపాలి. అది పేస్టులా అయ్యాక ముఖానికి పట్టించాలి. 20 నిమిషాలు అలా ఆరనివ్వాలి. ఆ తర్వాత పరిశుభ్రమైన నీటితో కడిగేసుకోవాలి.

ఉపయోగాలు

○ ఆరెంజెస్, ఆలోవెరా, గ్లిజరిన్ ఈ మూడింటిలోనూ చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేసే గుణాలుంటాయి. ఇవి చర్మంలో పొడిదనాన్ని తగ్గిస్తాయి. అందువల్ల చర్మం నిగారిస్తుంది.

○ ఆరెంజ్ ఫేస్ ప్యాక్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అలాగే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి చర్మ కణాల్ని కాపాడి, మృతకణాల్ని తరిమేసి ముడతల్ని పోగొడతాయి. చర్మంపై చిన్నదైనా, పెద్దదైనా గాయం ఉన్నచోట ఈ ప్యాక్ అప్లై చేస్తే చాలా ప్రయోజనం ఉంటుంది.

– విటమిన్ సి కారణంగా ఈ ప్యాక్ బ్లీచింగ్‌లా పనిచేస్తుంది. అంటే చర్మంపై అవసరం లేని కణాలను పంపేయడం, కొత్త కణాలు వచ్చేలా చేయడం వంటివి జరుగుతాయి. అందువల్ల చర్మం మెరుస్తుంది. ముఖ్యంగా ఆరెంజెస్, అలోవీరా ఈ రెండూ... చర్మాన్ని క్లీన్ చేయడంలో బాగా పనిచేస్తాయి. ముఖంపై మచ్చలు ఉంటే పోగొడతాయి. కాబట్టి వారాలకు ఒక్కసారైనా ఈ ప్యాక్ అప్లై చేసుకుంటే మంచిది.

మానసిక ఆరోగ్యంతో పోరాటం



మొదటి బిడ్డ పుట్టిన తర్వాత శుభ్రత ప్రకాష్ మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారిగా ఉన్న ఆమె ప్రసవానంతర తీవ్ర డిప్రెషన్‌కు గురయ్యారు. కొన్ని రోజులు నిత్యం ఏడుస్తూ గడిపేవారు. ఇక భరించలేక జీవితాన్ని అంతం చేసుకోవాలని బాల్కనీ నుండి దూకేశారు. చికిత్స అనంతరం కోలుకున్నారు. మానసిక ఆరోగ్యంతో ఆమె చేసిన సుదీర్ఘమైన పోరాటానికి ఇది నాంది. అప్పుడే తన లాంటి వారికి సహాయం ఎంత అవసరమో అర్థం చేసుకున్నారు. అప్పటి నుండి మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించ డానికి తన వ్యక్తిగత అనుభవాలను అవసరమైన వారికి వివరిస్తున్నారు. సమాచారం మొత్తం సేకరించి 'ది డి వర్డ్ – ఎ సర్వైవర్స్ గైడ్ టు డిప్రెషన్' అనే పుస్తకాన్ని కూడా రాసిన ఆమె పరిచయం నేటి మానవిలో...



'నాలాంటి వ్యక్తికి మానసిక రుగ్మత ఉంటుందని ఎప్పుడూ అనుకోలేదు. అయితే స్వతహాగా నేను కొద్దిగ సున్నిత మనస్కురాలిని. ఎమోషన్స్ కూడా ఎక్కువే. కానీ ప్రసవం తర్వాత నా శరీరం మొత్తం మందగించింది. ఏ పనీచేయలేక పోయేదాన్ని. నాలో ఏదో మార్పు వచ్చింది' అని ఆమె చెప్పారు. ఇది తర్వాత ఐదేండ్ల పాటు కొనసాగింది. ఆమె రెండవ సారి కూడా గర్భం ధరించారు. ఇది ఆమెకు ఆరోగ్యపరంగా భయంకరమైన కాలం. మధుమేహం, రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయింది. 'నేను చాలా ఏడ్చేదాన్ని. నా భర్త, తల్లిదండ్రులు ఎందుకు ఏడుస్తున్నావని నన్ను అడుగుతూనే ఉన్నారు. గర్భం దాల్చిన సమయంలో నేను చాలా ఒంటరిగా భావించాను. నా రెండవ బిడ్డ జన్మించిన రెండు నెలల తర్వాత ఆందోళన మొదలయింది. చెన్నై వంటి అభివృద్ధి చెందిన నగరంలో నివసిస్తున్నా నాకు మానసిక సమస్య ఉందని, వైద్యుని వద్దకు వెళ్ళమని ఎవ్వరూ సూచించలేదు' అని ఆమె గుర్తు చేసుకున్నారు.

పుట్టుకతో వచ్చే గుండె వ్యాధి

శుభ్రత చిన్నతనంలో అన్నింట్లో ముందు వరసలో ఉండే అమ్మాయి. పాడటం, నృత్యం, పెయింటింగ్, రాయడం, థియేటర్ ఇలా అన్నింట్లో ఆమెకు పరిచయం ఉంది. 2002లో ఆమెకు పుట్టుకతో వచ్చే గుండె వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆ ఆపరేషన్‌కు సంబంధించిన గాయాలు కూడా పూర్తిగా మానకముందే యూపీఎస్సీ ఇంటర్వ్యూకి హాజరయ్యారు. మార్చి 2009లో కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చి న్యూరోఫిజిషియన్‌ను సంప్రదించాలనుకుంది. అప్పుడే ఆమె తీవ్రమైన ఆందోళన, ఒత్తిడితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. ఆసుపత్రిలో చేరమని సలహా ఇచ్చారు. కానీ రెండవ బిడ్డ కేవలం తొమ్మిది నెలల పసికందు కావడంతో ఇది సాధ్యం కాలేదు. డాక్టర్ కొన్ని మందులు సూచించాడు. కానీ వాటి వల్ల ఆమెకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు.

మందులు పని చేయలేదు

'నాకు కోపం ఎక్కువగా ఉండేది. కానీ మందులు నాపై ఎలాంటి ప్రభావం చూపలేదు. రోజంతా నిద్రపోతూ ఉండేదాన్ని. ఇద్దరు పిల్లల్ని చూసుకోవాలి. తిరిగి ఉద్యోగానికి వెళ్ళాల్సిన అవసరం కూడా ఏర్పడింది. మందులు పని చేయడం లేదని వేసుకోవడం మానేశాను' అని ఆమె చెప్పారు. ఆ సమయంలో ఆమె తీవ్రమైన మానసిక ఒత్తిడిని అనుభవించారు. ఏం చేసినా ఎలాంటి ఊరట లభించలేదు. తిరిగి ఉద్యోగానికి వెళ్ళితే ఒత్తిడి మరింత ఎక్కువయింది. దాంతో సెలవులు తీసుకున్నారు. 2011లో తనకు అంతర్జాత లేదా జీవసంబంధమైన మాంద్యం ఉందని తెలుసుకుని మానసిక వైద్యుడిని సంప్రదించారు.

టర్నింగ్ పాయింట్లు

'మానసిక వైద్యుని సహాయం నాకు ఎంతో ఉపయోగపడింది. అనేక సెషన్ల నుండి ఎంతో నేర్చుకున్నాను. కొన్ని రోజుల తర్వాత మందులను తగ్గించాను. మెల్లమెల్లగా సాధారణ పరిస్థితికి వచ్చాను' ఆమె చెప్పింది. నిత్యం ఈత, యోగా, ధ్యానానికి వెళ్ళారు. ఏకాగ్రత పెంచుకునేందుకు సాధన చేయడం ప్రారంభించారు. అయితే మారుతున్న పరిస్థితుల కారణంగా కొన్నాళ్ల ఉద్యోగంలో ఒత్తిడి ఎదుర్కొన్నారు. '2012లో నాకు డిప్రెషన్ ఉందని ఉన్నతాధికారులకు చెప్పాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే ఇక నాకు వేరే మార్గం లేదు. లేచి పని చేసే పరిస్థితుల్లో లేను. సెలవు కోసం దరఖాస్తు చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో కొన్ని చేదు అనుభవాలు ఎదురయ్యాయి. పని చేయకుండా తప్పించుకునేందుకు నేను సాకులు చెబుతున్నానని నా పై అధికారి అన్నాడు. కానీ ఇతరులు మాత్రం నాకు మద్దతు ఇచ్చారు' అంటూ ఆమె చెప్పారు.

అధ్యయనం మొదలుపెట్టారు

సెలవులు తీసుకున్న తర్వాత శుభ్రత డిప్రెషన్, దాని కారణాల గురించి పరిశోధించడం ప్రారంభించారు. దానితో పోరాడుతున్న వ్యక్తుల గురించి అధ్యయనం మొదలుపెట్టారు. చదివే కొద్దీ ఆమె మరింత నమ్మకం పొందారు. ఇది ఆమెకు మరింత శక్తినిచ్చింది. ఇక మానసిక ఆరోగ్యంపై బ్లాగ్ రాయడం ప్రారంభించారు. ఇది 'ది డి వర్డ్ – ఎ సర్వైవర్స్ గైడ్ టు డిప్రెషన్' అనే పుస్తకానికి దారితీసింది. సామాజిక ఆలోచనపై కథనాలు, పోస్ట్‌ల ద్వారా న్యాయవాదాన్ని కొనసాగించారు. వాట్సప్‌లో ఒక చిన్న కమ్యూనిటీని నిర్మించుకున్నారు. 'నేను లైసెన్స్ పొందిన వైద్య లేదా మానసిక ఆరోగ్య నిపుణురాలిని కాదు. నేను చేసే న్యాయవాదానికి పరిమితి ఉంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో సమాజానికి నాలాంటి వారి అవసరం చాలా ఉంది. లేదంటే పరిస్థితులు మారవు' ఆమె చెప్పారు.

సవాళ్లు ఉన్నప్పటికీ

"మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు భారత ప్రభుత్వంతో ఎందుకు పనిచేస్తున్నారు? మేము అలాంటి వారి జీతాల కోసం పన్నులు ఎందుకు చెల్లించాలి అని కొందరు నన్ను ప్రశ్నించేవారు." అంటూ ఆమె గుర్తు చేసుకున్నారు. ఆమెను ఉద్యోగం నుండి తొలగించమని కూడా అన్నారు. ఏదిఏమైనా ఈ సమస్యకు బహుళ స్థాయిలలో జోక్యం అవసరం కాబట్టి కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమాలు బలోపేతం చేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. 'అవగాహన పెంచడానికి మాకు నిపుణులు, సూపర్ స్పెషలిస్ట్‌లు, శిక్షణ పొందిన సైకియాట్రిస్ట్‌లు, బ్లాక్, జిల్లా స్థాయిలలో వైద్యులు, సైకియాట్రిక్ నర్సులు, కమ్యూనిటీ నాయకులు అవసరం' అని ఆమె చెప్పారు. మానసిక ఆరోగ్యంతో సవాళ్లు ఉన్నప్పటికీ శుభ్రత ఇప్పటివరకు ఐఆర్ఎస్‌లో అత్యుత్తమంగా పని చేస్తున్నారు. విజిలెన్స్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్, ఇంటెలిజెన్స్‌లో పనిచేశారు. మూడేండ్లు నీతి ఆయోగ్‌లో డిప్యూటేషన్‌పై ఉన్నారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను కమిషనర్‌గా ఉన్నారు.



కాళేశ్వరం అవినీతిపై సర్కార్ కన్నెర్ర

(మొదటిపేజీ తరువాయి)

8 గంటల పాటు దాడులు నిర్వహించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపు హౌస్‌ల రికార్డులను వారు తీసుకెళ్లారు. కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా తీసుకున్న అప్పులు, ప్రాజెక్టు కు నీట్ లభ్యతపై హైడ్రాలజీ రిపోర్టులు, వర్క్ ఏజెన్సీలకు బిల్లుల చెల్లింపు సహా అన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. జలసౌధలో ఆరవ ఫ్లోర్‌లో ఉన్న సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ ఆఫీస్ నుంచి పలు ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కరీంనగర్ ఎల్ఎండీలోని ఇరిగేషన్ కార్యాలయంలో విజిలెన్స్ ఎస్పీ రమణారెడ్డి నేతృత్వంలో ఇద్దరు సీఐల బృందం తనిఖీలు నిర్వహించింది. తాళం వేసి ఉన్న కార్యాలయాన్ని తెరిపించి అందులోని రికార్డులను పరిశీలించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ ఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో అధికారుల బృందం మహదేవ్ పూర్ సాగునీటి కార్యాలయంలో సెంట్రల్ డిజైన్, ఆర్గనైజేషన్, క్వాలిటీ కంట్రోల్ విభాగాలల్లో సైతం దాడులు నిర్వహించి పలు రికార్డులను స్వాధీనం చేసుకుంది. నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం, డిజైన్‌కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టక పోవడం, ప్రాజెక్ట్ తీసుకున్న రుణాల దుబారాపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్టు సమాచారం.

ఆఖరి అవకాశం...

- 15 శాతం ఓపెన్ కోటాకు ఏపీ విద్యార్థులు అర్హులే
- 2015–26 విద్యాసంవత్సరం నుంచి సీట్లన్నీ

తెలంగాణ వారికే: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో 2024–25 విద్యాసంవత్సరంలో ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి 15 శాతం ఓపెన్ కోటాకు ఏపీ విద్యార్థులూ అర్హులేనని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇదే ఆఖరి అవకాశమని స్పష్టం చేసింది. అంటే 2025–26 విద్యాసంవత్సరం నుంచి తెలంగాణలోని సీట్లన్నీ ఇక్కడి స్థానిక విద్యార్థులకే దక్కుతాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 95 ప్రకారం తెలంగాణ, ఏపీ విద్యార్థులకు సమాన విద్యావకాశాలను కల్పించాలి. అడ్మిషన్ల కోటాను పదేండ్లకు మించకుండా కొనసాగించాలని అందులో పేర్కొంది. దీంతో 85 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు, 15 శాతం ఓపెన్ కోటాలో ఏపీతోపాటు తెలంగాణ విద్యార్థులకూ సీట్లు లభిస్తాయి. అయితే ఈ ఏడాది జూన్ రెండుతో తెలంగాణ ఆవిర్భవించి పదేండ్లు పూర్తవుతుంది. అయితే ఇంజినీరింగ్, సహా ఫార్మసీ వంటి వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంసెట్‌తోపాటు వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన రాతపరీక్షల షెడ్యూల్ త్వరలోనే విడుదల కానుంది. మేలో రాతపరీక్షలు జరుగుతాయి. ఈ ప్రక్రియ అంతా జూన్ రెండులోపు నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే 15 శాతం ఓపెన్ కోటాలో ఏపీ విద్యార్థులకూ అవకాశం కల్పించాల్సి ఉంటుందని ఉన్నత విద్యామండలి అధికారులు చెప్తున్నారు. ఇక ప్రవేశ పరీక్షల నిర్వహణకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. రెండు, మూడు రోజుల్లో ఎంసెట్ సహా వివిధ ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటించే అవకాశమున్నది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ అంశంపై దృష్టిసారించారు.

స్పెషల్ కరాచీ మెహందీ కోన్ నిల్వలు సీజ్ : డీసీఏ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

హైదరాబాద్ మెహిదీపట్నంలో షకీల్ ఇండస్ట్రీస్ తయారు చేస్తున్న స్పెషల్ కరాచీ మెహందీ కోన్ నిల్వలను డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు సీజ్ చేశారు. షకీల్ ఇండస్ట్రీస్ తయారు చేస్తున్న దానిలో హానికరమైన రసాయనం పిక్రామిక్ యాసిడ్‌ను వాడుతున్నట్టు డ్రగ్ కంట్రోల్ అథారిటీ చేసిన టెస్టుల్లో తేలిన నేపథ్యంలో షకీల్ ఇండస్ట్రీస్‌పై అధికారులు దాడి చేశారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం మెహందీలో సింథటిక్ రంగులను ఉపయోగించకూడదు. నిబంధనలకు విరుద్ధంగా కల్తీ చేస్తూ, లైసెన్స్ లేకుండా తయారీ కేంద్రాన్ని నడిపిస్తుండటంతో నిల్వలను సీజ్ చేసినట్టు డీసీఏ డీజీ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యారంగానికి ప్రాధాన్యతనివ్వాలి

- బీఆర్ఎస్ పాలనలో పదేండ్లపాటు నిర్లక్ష్యం
- ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి
- బుర్రా వెంకటేశానికి ప్రొఫెసర్లు కోదండరామ్, హరగోపాల్, పీఎల్‌వీ వినతి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని ప్రొఫెసర్లు కోదండరామ్, హరగోపాల్, పీఎల్ విశ్వేశ్వరరావు సూచించారు. బీఆర్ఎస్ పాలనలో పదేండ్లపాటు విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. విద్యారంగం, విద్యార్థులు, ఉపాధ్యాయులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని చెప్పారు. ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించి అన్ని ఖాళీలనూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంతో వారు సమావేశమయ్యారు. విద్యారంగ సమస్యలపై దాదాపు రెండు గంటలపాటు వివిధ అంశాలపై చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల క్రమబద్ధీకరణ అంశాన్ని ప్రస్తావించామని చెప్పారు. వర్సిటీల్లో పోస్టుల భర్తీకి కామన్ రిక్రూట్‌మెంట్‌బోర్డును ఏర్పాటు చేయాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఆ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉందన్నారు. వీలైనంత త్వరగా ఉన్నత విద్యామండలికి కొత్త పాలకమండలిని నియమించాలనీ, వీసీల నియామకాలపైనా ప్రభుత్వానికి పలు సూచనలు చేశామని అన్నారు. ఈ సమావేశం అనంతరం ప్రొఫెసర్లు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో గల సమస్యలు, విశ్వవిద్యాలయాల పరిస్థితిపై ప్రభుత్వానికి తమ ఆలోచనలను వివరించామన్నారు. త్వరలోనే విద్యారంగంలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై మరోసారి సమావేశమవుతామనీ, అప్పుడు ప్రభుత్వమే పూర్తి వివరాలను వెల్లడిస్తుందని కోదండరామ్ చెప్పారు.

మెగా డీఎస్సీకి చర్యలు చేపట్టండి : బుర్రా వెంకటేశం

పాఠశాల విద్యాశాఖ అధికారులతో బుర్రా వెంకటేశం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మెగా డీఎస్సీ నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. కోర్టు కేసులపైనా ఆయన ఆరా తీశారు. అవి త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలనీ, ఎప్పటికప్పుడు దృష్టిసారించాలని సూచించారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సమగ్రశిక్ష అదనపు డైరెక్టర్ గాజర్ల రమేష్, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ కృష్ణారావు, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీటీసీ పాపారావు అధికారాలకు కత్తెర

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

గత ప్రభుత్వం హయాంలో ఆర్టీఏలో చక్రం తిప్పిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) పాపారావు అధికారాలకు సర్కారు కత్తెర పెట్టింది. ఖైరతాబాద్ సెంట్రల్ జోన్ డీటీసీగా ఉన్న పాపారావు నల్లగొండ డీటీసీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

నల్లగొండ డీటీసీ అదనపు బాధ్యతల నుంచి పాపారావు తప్పిస్తూ రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మహబూబ్ నగర్ డీటీసీ దుర్గా ప్రమీలను నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కరీంనగర్ డీటీసీ ఆఫీస్‌లో ఉన్న కష్టమనేని వెంకట రమణరావు ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ పేరును జువ్వాడి చొక్కారావు ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ గా మారుస్తూ మరో ఉత్తర్వు జారీ చేశారు. కష్టమనేని వెంకట రమణరావు పాపారావు తండ్రి కావటం గమనర్హం.,

సైబర్ సెక్యూరిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో జేబీఈఐఎస్ ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

సైబర్ సెక్యూరిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో జె.బీ.ఎడ్యుకేషన్ సొసైటీ (జేబీఈఎస్) ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా జేబీఈఎస్ సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను నెలకొల్పింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, డాటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డీఎస్ సీఐ) సంయుక్త కార్యక్రమం. డీఎస్ సీఐ అనేది లాభాపేక్ష లేని పరిశ్రమ. దీనిని నాస్కామ్ స్థాపించింది.

జిల్లాలకు పొగమంచు హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

నిర్మల్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలున్నాయి. మంగళవారం అసిఫాబాద్ జిల్లాలో అత్యల్పంగా 10.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. తెలంగాణ మీదుగా ఆగ్నేయం దిశ నుంచి కిందిస్థాయిలో చల్లని గాలులు వీస్తున్నాయి. రానున్న రోజుల్లో చలితీవ్రత పెరిగే అవకాశముంది.

ఒక్కరికే రెండు పదవులు...

(మొదటిపేజీ తరువాయి)

వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్టు తెలిసింది. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని మధుకు కాకుండా వేరే వారికి ఇస్తే బాగుండేదంటూ నేతలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ కార్యకర్తలకు లబ్ది చేకూరిందనీ, అందుకు భిన్నంగా బీఆర్ఎస్ హయాంలో గత పదేండ్ల కాలంలో ఏ ఒక్క రోజు క్యాడర్‌ను పట్టించుకోలేదని వారు వాపోయినట్టు సమాచారం.

చివరకు బండ్ల(బైకులు)లో పెట్రోల్ పోసుకుని తిరగటానికి కూడా డబ్బులివ్వలేదనీ, దీంతో తామే జేబులోంచి డబ్బులు తీశామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ప్రణాళికలో చెప్పకుండా రైతు బంధును ఇవ్వటంలో ఆంతర్యమేంటంటూ ఈ సందర్భంగా పలువురు సీనియర్లు అడిగినట్టు వినికిడి. మరోవైపు మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలపై అనుకున్నంత స్థాయిలో ప్రచారం చేయలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది.

మరోసారి 'నామా'కే ఛాన్స్...

ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున మరోసారి నామా నాగేశ్వరరావుకే అవకాశం దక్కనుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు మంగళవారం నాటి సమావేశంలో ప్రతిపాదనలు వచ్చాయి. నామాకే మరోసారి ఛాన్స్ ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా భావిస్తున్నట్టు తెలిసింది. అయితే ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

నేడు 'వరంగల్'పై సమీక్ష

సన్నాహక సమావేశాల్లో భాగంగా బుధవారం వరంగల్ ఎంపీ స్థానంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు.

ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వరరెడ్డితోపాటు మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్‌తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేతలు హాజరుకానున్నారు.

ఆధార్ కేంద్రాల సంఖ్యను తక్షణమే పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 350 మాత్రమే ఉన్నట్టు తెలుస్తున్నదని వివరించారు. ప్రధానంగా జిల్లాలలో సరిపడా కేంద్రాలు లేకపోవడంతో గత 15 రోజుల నుంచి ప్రజలు పనులు మానుకుని టోకెన్ల కోసం తెల్లవారుజాము నుంచే పడిగాపులు పడుతున్నారని తెలిపారు. వృద్ధులు, మహిళలు చిన్నారులతో క్యూలైన్లలో ఉండాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. కొన్నిచోట్ల ప్రజలు విసుగుచెంది ఆధార్ ఆపరేటర్లపై తిరగబడుతున్నారని తెలిపారు. మరికొన్నిచోట్ల పెద్దఎత్తున తోపులాటలు జరిగి పోలీసులు జోక్యం చేసుకునేవరకూ వచ్చిందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతి జిల్లాలో అవసరమైనన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

ఇందిరమ్మ కమిటీలను నియమించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం సమావేశమయ్యారు. తాజా రాజకీయాలు, పార్లమెంటు ఎన్నికలు, గ్యారంటీలు తది తరాంశాలపై చర్చించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అవినీతి అధికారులను ప్రోత్సహించేది లేదని తెలిపారు. అధికారులు, పోలీసుల బదిలీల్లో పైరవీలకు తావు లేదన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు చేయొద్దని కోరారు. ప్రతీ నియోజకవర్గానికి రూ.10 కోట్ల స్పెషల్ డెవలెప్‌మెంట్ నిధులు (ఎస్‌డీఎఫ్) కేటాయిస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు ఈ నిధుల బాధ్యతను అప్పగిస్తున్నట్టు వివరించారు. ఇన్‌చార్జి మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. స్థానికంగా తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీనీ, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. 12 ఎంపీ స్థానాలకు తగ్గకుండా గెలిపించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

బాధ్యుల సంగతేంటి?

(మొదటిపేజీ తరువాయి)

పోరాటాల తర్వాత వారు విడుదలైనా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతున్నది. మరి ఇలాంటి సందర్భాల్లో అమాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్లకు పంపుతున్న వారికి ఎలాంటి శిక్ష విధించాలి? కేసులు పెట్టే వారు దర్జాగా కాలం గడుపుతున్నారు. వారికి ఎలాంటి శిక్షలు పడవు. అధికార దుర్వినియోగంలో పావులుగా మారే వారే ఆ శిక్షలు అనుభవించాల్సి వస్తోంది. బిల్కిస్ బానో కేసులో దోషులను తిరిగి జైలుకు పంపితే సగం న్యాయమే లభిస్తుంది. వారికి క్షమాభిక్ష ప్రసాదించిన వారిని గుర్తించి, చేసిన తప్పుకు తగిన శిక్ష విధించినప్పుడే బాధితురాలికి పూర్తి న్యాయం జరుగుతుంది.

మణిపూర్‌లోని మోరేలో కొనసాగుతున్న కాల్పులు


(మొదటిపేజీ తరువాయి)

మార్పిడి మరోసారి ఉద్రిక్తతలను పెంచింది. కలహాలతో దెబ్బతిన్న రాష్ట్రంలోని ప్రజలలో భయాందోళనలకు కారణమైంది. మయన్మార్ సరిహద్దు వెంబడి ఉన్న మోరే, భద్రతా బలగాలపై, ముఖ్యంగా మణిపూర్ పోలీసు కమాండోలను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన వరుస దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నారు. తుపాకీ కాల్పులు తొలుత ఆదివారం ఆలస్యంగా చెలరేగాయి. సోమవారం ఉదయం, మధ్యాహ్నం తిరిగి ప్రారంభమయ్యాయి. కాగా, మోరెలో కొనసాగుతున్న కాల్పులు ఇక్కడి గ్రామస్థులు తమ ఇండ్లను ఖాళీ చేయటానికి దారితీశాయి. అనేక ప్రదేశాలలో కాల్పులు జరిగినట్టు పలు వార్తలు వస్తున్నాయి. "న్యూ మోరే, లాంగ్కిచోయ్, జియోన్ వెంగ్‌లోని మూడు చోట్ల సోమవారం కాల్పులు జరిగాయి. మిలిటెంట్లు భద్రతా బలగాలుగా నటిస్తూ నాతో సహా కుకి గ్రామాలపై కాల్పులు జరిపారు. కాల్పులు ప్రారంభం కాగానే దాదాపు 200 మంది గ్రామస్తులు ఇండ్ల నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం పట్టణంలోని మరో ప్రాంతంలో ఉన్న భవనంలో ఉంటున్నాం. కాల్పులు ఆగిపోయాయని మాకు తెలిసింది. అయితే ఎదురుకాల్పుల్లో చిక్కుకోవటం ఇష్టం లేదు కాబట్టి మేము తిరిగి రావడం లేదు" అని మోరే యొక్క హిల్ ట్రైబల్ కౌన్సిల్ యూనిట్ 8 (న్యూ మోరే) చైర్మెన్ కె.మిన్లున్ టౌతాంగ్ అన్నారు.

నవతెలంగాణ 14 హైదరాబాద్ ఆటలు
బుధవారం 10 జనవరి 2024

రెజ్లింగ్ నేషనల్స్ నిర్వహిస్తాం

● సస్పెన్షన్‌కు గురైన అధ్యక్షుడు స్పష్టీకరణ



న్యూఢిల్లీ : భారత రెజ్లింగ్ వివాదం మరింత తీవ్రతరం అవుతుంది. నిబంధనలు పాటించలేదని డిసెంబర్ 21న ఎన్నికైన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్‌ఐ) కార్యవర్గంపై కేంద్ర క్రీడాశాఖ సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సస్పెండ్ చేసే అధికారం క్రీడాశాఖకు లేదని, అసలు ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను గుర్తించటం లేదని బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ అనుచరుడు సంజయ్ సింగ్ వ్యాఖ్యానించారు. ముగ్గురు సభ్యుల అడ్‌హాక్ కమిటీని సైతం డబ్ల్యూఎఫ్‌ఐ గుర్తించబోదని, రెజ్లింగ్ వ్యవహారాలను తన అధ్యక్షతనలోని కార్యవర్గమే పర్యవేక్షిస్తుందని సంజయ్ తెలిపారు.

సస్పెన్షన్‌కు గురైనా జాతీయ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించేందుకు డబ్ల్యూఎఫ్‌ఐ కార్యవర్గం షెడ్యూల్ ప్రకటించటంపై క్రీడాశాఖ మండిపడింది. ఈ టోర్నీలకు ఎటువంటి గుర్తింపు ఉండదని క్రీడాకారులకు సమాచారం ఇవ్వటంతో పాటు సంజయ్ సింగ్‌ను హెచ్చరించింది. 'సస్పెన్షన్ విధించే అధికారం క్రీడాశాఖకు లేదు. ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య రూల్స్ ప్రకారం మా సంఘంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు. ముందుగా ప్రకటించిన ప్రకారం, పుణెలో జాతీయ చాంపియన్‌షిప్స్ నిర్వహిస్తాం. ఇప్పటికే రాష్ట్ర రెజ్లింగ్ సంఘాలకు సర్క్యూలర్ సైతం జారీ చేశామని' సంజయ్ సింగ్ తెలిపారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో న్యాయస్థానంలో విచారణ ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్‌కు అత్యంత సన్నిహితుడైన సంజయ్ సింగ్‌ను అధ్యక్షుడిగా తప్పిస్తే.. ఇతర కార్యవర్గ సభ్యులతో ఎటువంటి ఇబ్బంది లేదని సీనియర్ రెజ్లర్లు తెలిపిన సంగతి తెలిసిందే.

ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నీ



హైదరాబాద్ : యోనెక్స్ సన్‌రైజ్ ఎంకె హెచ్‌ఎస్‌ఎం ఇండియా జూనియర్ ర్యాంకింగ్ నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీ మంగళవారం ముగిసింది. సికింద్రాబాద్‌లోని ఆర్‌ఆర్‌సీ వేదికగా జరిగిన అండర్-19 టోర్నీలో యువ షట్లర్లు సత్తా చాటారు. మహిళల సింగిల్స్‌లో సూర్య చరిష్మా 11-21, 21-8, 21-18తో ఆలిషా నాయక్‌పై, బాయ్స్ విభాగంలో ధ్రువ్ 21-16, 23-21తో గిన్‌పాల్‌పై విజయం సాధించి చాంపియన్స్‌గా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో మిథిలేష్, రేషికా.. బాయ్స్ డబుల్స్‌లో ఆరోరా, ఆర్షలు విజేతలుగా నిలిచారు. విజేతలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌తో కలిసి భారత అగ్రశ్రేణి షట్లర్లు సిక్కి రెడ్డి, అర్జున్ రెడ్డిలు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా చైర్మన్ పీసీఎస్ రావు, బ్యాడ్మింటన్ ఆఫీస్ బేరర్లు శ్రీనివాస రావు, యూపీఎన్ బాబు, కె. వంశీధర్, పి.వికాశ్ హర్ష, పీవీఎల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ ఆట అదిరింది

గత కొంతకాలంగా పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తున్న తెలుగు తేజం, మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ కౌలాలంపూర్‌లో కేక పెట్టించాడు. మెన్స్ సింగిల్స్‌లో ఆరో సీడ్ జోనాథన్ క్రిస్టీపై సంచలన విజయం నమోదు చేశాడు. తొలి రౌండ్లో మెరుపు విజయంతో మెన్స్ సింగిల్స్‌లో టైటిల్ వేటను ఘనంగా మొదలెట్టాడు.

● జొనాథన్ క్రిస్టీపై మెరుపువిజయం ● అశ్విని, తనీశ జోడీ ముందంజ ● మలేషియా ఓపెన్ 2024



నవతెలంగాణ-కౌలాలంపూర్ : 2024 పారిస్ ఒలింపిక్స్ అర్హత ప్రక్రియ ఆఖరు దశకు చేరుకోవటంతో భారత షట్లర్లు వేగం పుంజుకుంటున్నారు. కీలక టోర్నీల్లో మెరుస్తున్నా.. నిలకడ సాధించటంలో విఫలమవుతున్న కిదాంబి శ్రీకాంత్ మలేషియా ఓపెన్‌లో మెప్పించాడు. మెన్స్ సింగిల్స్ తొలి రౌండ్లో అదరగొట్టాడు. టైటిల్ ఫేవరేట్లలో ఒకడు జొనాథన్ క్రిస్టీ (ఇండోనేషియా)పై మూడు గేముల మ్యాచ్‌లో మెరుపు విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో సైతం ముందంజ వేశారు. భారత అగ్రశ్రేణి షట్లర్లు లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణయ్ సహా డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరెడ్డి రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ నేడు తొలి రౌండ్లో బరిలోకి దిగనున్నారు.

శ్రీకాంత్ దూకుడు : పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ మెరుపు ప్రదర్శన చేశాడు. ఆరో సీడ్ జొనాథన్ క్రిస్టీపై శ్రీకాంత్ అదిరే విజయం సాధించాడు. 65 నిమిషాల పాటు సాగిన మూడు గేముల మ్యాచ్‌లో తెలుగు తేజం పైచేయి సాధించాడు. 12-21, 21-18, 21-16తో కిదాంబి శ్రీకాంత్ మెరిశాడు. తొలి గేమ్‌లో 8-8 వరకు క్రిస్టీకి పోటీ ఇచ్చిన శ్రీకాంత్ ఆ తర్వాత చేతులెత్తేశాడు. దీంతో 21-12తో తొలి గేమ్‌ను క్రిస్టీ గెల్చుకున్నాడు. ఇక చావోరేవో తేల్చుకోవాల్సిన రెండో గేమ్‌లో శ్రీకాంత్ గొప్పగా పుంజుకున్నాడు. ఆరంభంలో 5-5 నుంచి శ్రీకాంత్ వెనుకంజ వేశాడు. 7-11తో విరామ సమయానికి ఆధిక్యం కోల్పోయాడు. ద్వితీయార్థంలో దూసుకొచ్చిన శ్రీకాంత్ 12-12తో స్కోరు సమం చేశాడు. 17-18 నుంచి పుంజుకుని ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. వరుస పాయింట్లతో 21-18తో రెండో గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లాడు. డిసైడర్ గేమ్‌లోనూ శ్రీకాంత్ సూపర్ ప్రదర్శన చేశాడు. ఆరంభం నుంచీ వెనుకంజ వేసినా.. ఆఖర్లో పుంజుకున్నాడు. 8-11తో విరామ సమయానికి శ్రీకాంత్ వెనుకంజలో నిలిచాడు. కానీ వరుస పాయింట్లతో 14-14 వద్ద స్కోరు సమం చేశాడు. అక్కడ్నుంచి క్రిస్టీని నిలువరిస్తూ వరుస పాయింట్లు సొంతం చేసుకున్నాడు. 21-16తో మూడో గేమ్‌ను, మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. ఇటీవల కాలంలో టాప్ షట్లర్లపై కిదాంబి శ్రీకాంత్ సాధించిన చెప్పుకోదగిన విజయమే ఇదే కావటం విశేషం.

మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జోడీ శుభారంభం చేసింది. 21-13, 21-16తో అమెరికా జోడీపై అలవోక విజయం సాధించారు. 38 నిమిషాల పాటు సాగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో మనోళ్లు పైచేయి సాధించారు. తొలి గేమ్‌లో 11-18తో ముందంజ వేసిన అశ్విని, క్రాస్టోలు.. పెద్దగా చెమటోడ్చకుండానే తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లో అమెరికా అమ్మాయిలు కాస్త పోటీ ఇచ్చారు. 11-10తో విరామ సమయానికి ఆధిక్యంలో నిలిచి సవాల్ విసిరారు.

14-14 నుంచి వరుస పాయింట్లు సాధించిన అశ్విని, క్రాస్టోలు 21-16తో రెండో గేమ్‌నూ సొంతం చేసుకున్నారు. మహిళల డబుల్స్‌లో రెండో రౌండ్లోకి ప్రవేశించారు.

మహిళల డబుల్స్‌లో రుతుపర్ణ పాండ, శ్వేతపర్ణ పాండ జోడీ 12-21, 11-21తో వరుస గేముల్లో నిరాశపరిచారు. పురుషుల డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్, ధ్రువ్ కపిల జోడీ 16-21, 19-21తో వరుస గేముల్లో ఓటమి చెందారు. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 15-21, 15-21తో వరుస గేముల్లో చైనా అమ్మాయి చేతిలో పరాజయం పాలైంది. భారత స్టార్ షట్లర్లు పి.వి సింధు, సైనా నెహ్వాల్‌లు మలేషియా ఓపెన్‌లో పోటీపడటం లేదు.

మినీ ఐపీఎల్‌కు వేళాయే!

● నేటి నుంచి ఎస్‌ఏ20 లీగ్



ఎస్‌ఏ20 ట్రోఫీతో ఆరుగురు కెప్టెన్లు, లీగ్ డైరెక్టర్ స్మిత్

జొహనెస్‌బర్గ్ : 2024 మినీ ఐపీఎల్‌తో ఆరంభం కానుంది!. అవును, ఎస్‌ఏ (దక్షిణాఫ్రికా) 20 లీగ్ నేటి నుంచి షురూ కానుంది. ఎస్‌ఏ20 లీగ్‌ను క్రికెట్ దక్షిణాఫ్రికా నిర్వహిస్తున్నా.. అందులో పోటీపడుతున్న ఆరు జట్లు పూర్తిగా ఐపీఎల్ ఫ్రాంచైజీలే. దీంతో ఎస్‌ఏ20 లీగ్‌ను మినీ ఐపీఎల్‌గా అభివర్ణిస్తున్నారు. ఫ్రాంచైజీ క్రికెట్, జాతీయ క్రికెట్ చర్చలో వివాదం రేపుతున్న ఈ లీగ్ రెండో సీజన్‌కు రంగం సిద్ధం చేసుకుంది. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. జోబర్గ్ సూపర్‌కింగ్స్, ఎంఐ కేప్‌టౌన్, పార్ల్ రాయల్, ప్రిటోరియ క్యాపిటల్స్, డర్బన్స్ సూపర్‌జెయింట్స్ టైటిల్ వేటలో నిలిచాయి. ఐపీఎల్ ఫ్రాంచైజీలు చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్‌జెయింట్స్ సహా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లు ఎస్‌ఏ20 లీగ్‌లో జట్లను సొంతం చేసుకుని గ్లోబల్ క్రికెట్‌ను మరో స్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే.

32 రోజులు, 34 మ్యాచులతో సాగే ఎస్‌ఏ20.. ఐపీఎల్ తరహాలోనే క్వాలిఫయర్, ఎలిమినేటర్ పద్ధతిలో జరుగనుంది. గ్రూప్ దశలో ప్రతి జట్టు ఇతర ఐదు జట్లతో రెండు మ్యాచులు ఆడనుంది. ఒక్కో జట్టు పది మ్యాచులు లీగ్ దశలో పోటీపడనుంది. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. టాప్-2లో నిలిచిన జట్లకు ఫైనల్‌కు చేరుకునేందుకు రెండు అవకాశాలు లభిస్తాయి. తొలి మ్యాచ్‌లో నేడు డిఫెండింగ్ చాంపియన్ ఈస్టర్న్ కేప్‌తో సూపర్‌కింగ్స్‌తో తలపడనుంది. ఈస్టర్న్ కేప్‌కు ఎడెన్ మార్‌క్రామ్ సారథ్యం వహిస్తున్నాడు. ఫిబ్రవరి 10న కేప్‌టౌన్ వేదికగా ఎస్‌ఏ20 టైటిల్ పోరు జరుగుతుంది.

స్టూడెంట్స్‌కు ఉచిత ప్రవేశం

● భారత్, ఇంగ్లాండ్ టెస్టుపై హెచ్‌సీఏ



హైదరాబాద్ : తెలంగాణ స్కూల్ విద్యార్థులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తీపి కబురు చెప్పింది. అభిమాన భారత స్టార్ క్రికెటర్లతో పాటు ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు విన్యాసాలను చూసేందుకు స్కూల్ స్టూడెంట్స్‌కు చక్కటి అవకాశం కల్పిస్తోంది హెచ్‌సీఏ. జనవరి 25 నుంచి ఉప్పల్ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టులో తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ను ఉప్పల్ స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించేందుకు పాఠశాల విద్యార్థులను ఉచితంగా అనుమతించనున్నారు. ఈ మేరకు హెచ్‌సీఏ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉచిత ప్రవేశంతో టెస్టు మ్యాచ్ చూసేందుకు స్టేడియానికి వచ్చే స్కూల్ స్టూడెంట్స్‌కు మధ్యాహ్నం భోజనం సైతం అందించనున్నట్టు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు తెలిపారు. భారత్, ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్‌ను ఉచితంగా వీక్షించే అవకాశం కోసం పాఠశాలల యాజమాన్యాలు ఉప్పల్ స్టేడియంలోని హెచ్‌సీఏ ప్రధాన కార్యాలయంలో వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

సంతృప్తికరం కాదు!

● కేప్‌టౌన్ పిచ్‌కు రిఫరీ రేటింగ్



దుబాయ్ : సర్వత్రా ఆసక్తి రేపిన కేప్‌టౌన్ పిచ్ రేటింగ్ వచ్చేసింది. భారత్, దక్షిణాఫ్రికా న్యూఇయర్ టెస్టు మ్యాచ్ పిచ్‌ను 'సంతృప్తికరం కాదు' అంటూ మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ రేటింగ్ ఇచ్చారు. ప్రపంచ టెస్టు క్రికెట్ చరిత్రలోనే రెండు రోజుల్లోనే (ఐదు సెషన్లు) ముగిసిన మ్యాచ్‌గా కేప్‌టౌన్ చెత్త రికార్డును మూటగట్టుకుంది. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 642 బంతుల ఆట మాత్రమే సాధ్యపడింది. పిచ్ నుంచి సీమ్, అనూహ్య బౌన్స్‌ను రాబట్టిన పేసర్లు వికెట్ల జాతర సాగించారు. ఇరు జట్ల నుంచి ఒక్క బంతి స్పిన్ కూడా బౌలింగ్ చేయలేదు. 'న్యూలాండ్స్ పిచ్ బ్యాటింగ్‌కు ఎంతో కష్టంగా సాగింది. బంతి అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. కొన్ని సందర్భాల్లో బౌన్స్ ప్రమాదకరం అనిపించింది. బ్యాటర్లు షాట్లు ఆడేందుకు ఇబ్బంది పడ్డారు. చాలా మంది బ్యాటర్లకు బంతి గ్లౌవ్స్‌కు తగిలింది. అనూహ్య బౌన్స్‌తోనే ఎక్కువ వికెట్లు పడ్డాయి' అని క్రిస్ బ్రాడ్ తన పిచ్ రిపోర్టులో పేర్కొన్నారు. సంతృప్తికరంగా లేదనే రేటింగ్‌తో కేప్‌టౌన్‌కు ఓ డీమెరిట్ పాయింట్ సైతం జరిమానా వేశారు. ఐసీసీ మ్యాచ్ రిఫరీ రేటింగ్‌పై అప్పీల్ చేసేందుకు క్రికెట్ దక్షిణాఫ్రికా సుముఖంగా లేదని సమాచారం.

పిచ్ రిపోర్టుపై సంతృప్తికరంగా ఉన్నామని ఓ అధికారి తెలిపారు.

16 మంది జట్టుతో..!

● భారత్‌తో టెస్టులకు ఇంగ్లాండ్ జట్టు



లండన్ : ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో కీలక సిరీస్‌కు సమయం ఆసన్నమైంది. రెండు సార్లు రన్నరప్ భారత్‌తో ఇంగ్లాండ్ ఐదు రోజుల సవాల్‌కు సిద్ధమవుతోంది. స్వదేశీ టెస్టు సిరీస్‌కు టీమ్ ఇండియా జట్టును ఎంపిక చేయలేదు. కానీ ఇంగ్లాండ్ మాత్రం ఐదు టెస్టుల సిరీస్‌కు ఇప్పటికే జట్టును ఎంపిక చేసింది. 16 మందితో కూడిన బృందం భారత్‌కు రానుంది. స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ సారథ్యంలో ముగ్గురు కొత్త ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నారు. పేసర్ అటిక్సన్ సహా స్పిన్నర్లు టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్‌లు తొలిసారి ఇంగ్లాండ్ టెస్టు జట్టులోకి వచ్చారు. జనవరి 25 నుంచి హైదరాబాద్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు ఆరంభం కానుంది. రెండో టెస్టుకు విశాఖపట్నం వేదిక కానుండగా.. ధర్మశాల టెస్టుతో సిరీస్ ముగియనుంది.

ఇంగ్లాండ్ టెస్టు జట్టు : బెన్ స్టోక్స్ (కెప్టెన్), రెహన్ అహ్మద్, జేమ్స్ అండర్సన్, గస్ అటిక్సన్, జానీ బెయిర్‌స్టో, షోయబ్ బషీర్, హ్యారీ బ్రూక్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, బెన్ ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒలీ పోప్, ఒలీ రాబిన్సన్, జో రూట్, మార్క్‌వుడ్.

వెంకీ 75వ చిత్రానికి తగ్గట్టుగా ఉండే సైంధవ్



వెంకటేష్ నటించిన తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 13న విడుదల కానుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. సినిమా రిలీజ్ నేపథ్యంలో డైరెక్టర్ శైలేష్ కొలను మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

● 'హిట్ 2' విడుదలైన తర్వాత వెంకటేష్‌ని కలవమని నిర్మాత వెంకట్ చెప్పారు. వెంకీని కలసి నా దగ్గర ఉన్న కథల్లో 'సైంధవ్' ఐడియా చెప్పా. ఆయనకి చాలా నచ్చింది. 'ఇది నా 75వ సినిమా అనిపిస్తోంది' అని చెప్పారు. తర్వాత ఐడియాని డెవలప్ చేసి పూర్తి స్థాయి స్క్రిప్ట్‌గా చెప్పాను. కథ మొత్తం విని ఓ హాగ్ ఇచ్చి.. 'ఇది చేస్తున్నాం' అన్నారు. ఆయన అనుభవాన్ని, ఫీడ్ బ్యాక్‌ని జోడించి స్క్రిప్ట్‌ని ఇంకా బెటర్ చేసిన తర్వాత చిత్రీకరణ మొదలుపెట్టాం.

● ఇది వెంకటేష్ 75వ చిత్రం అనే టెన్షన్ సినిమాని స్టార్ట్ చేసినప్పుడు అనిపించలేదు. కానీ గత వారం రోజులుగా ఉంది. ఈవెంట్స్‌లో వెంకటేష్ ఏవీలు చూస్తున్నప్పుడు ఇంత అద్భుతమైన జర్నీ ఉన్న హీరోతో సినిమా చేశామా? అనే టెన్షన్ వస్తుంది. నిజానికి ఈ ఒత్తిడి వెంకటేష్ మా వరకూ తీసుకురాలేదు. అంత చక్కగా మాతో కలిసిపోయారు. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం. వెంకటేష్ 75వ చిత్రం ఎలా ఉండాలో అలా చేశాం. ఫ్యాన్స్, ఆడియన్స్‌కి నచ్చేలా తీర్చిదిద్దాం.

● ఆర్య, ఆండ్రియా, రుహాని ఇలా.. ప్రతి పాత్ర ఒక విషయాన్ని కమ్యునికేట్ చేస్తుంది. ఆ కమ్యునికేషన్ వైడర్ ఆడియన్స్‌కి చేరాలి. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న వారి పోరాటానికి బలమైన గొంతుక లేదు. రూ.17 కోట్ల ఇంజక్షన్ కోసం తపన పడే పేరెంట్స్ గురించి, వారి పోరాటం గురించి మనకి పెద్ద అవగాహన లేదు. అలాంటి అవగాహన తెప్పించాలంటే వైడర్‌గా కమ్యునికేట్ చేసే నటులు కావాలి. అయితే 'స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ'ని సందేశాత్మకంగా చెప్పలేదు. సినిమాటిక్ లిబర్టీ తీసుకొని సినిమాటిక్ గానే చెప్పాం. ఈ సమస్య ఎలా పరిష్కరించాలి? అనే దానిలోకి వెళ్ళలేదు. సినిమా చూసిన ప్రేక్షకులే ఒక ఆలోచనలోకి వస్తారు. చాలా ఆర్గానిక్‌గా రాసిన కథ ఇది. అందరికీ కనెక్ట్ అవుతుంది.

> 'సైంధవ్'ని ప్రేక్షకులు ఇష్టపడితే తప్పకుండా పార్ట్ 2 చేస్తామనే నమ్మకం ఉంది. పైగా పార్ట్ 2 చేసే అవకాశం ఉన్న కథ కూడా. ఇక 'హిట్ 3' రైటింగ్ జరుగుతోంది. అయితే ఆ ఫ్రాంచైజ్‌లో వచ్చే సినిమాలకి ఒక మారినేషన్ పీరియడ్ ఉండాలనేది మా ఆలోచన.
> - దర్శకుడు శైలేష్ కొలను

● లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులని ఆకట్టుకుంది. సైంధవ్ చాలా కాస్ట్లీ సినిమాలా కనిపిస్తుంది. నిర్మాత వెంకట్ మొదటి నుంచి చాలా క్లియర్‌గా ఉన్నారు. 'నాకు వెంకటేష్ అంటే ఇష్టం. ఆయనకి గొప్ప సినిమా ఇవ్వాలి' అని ముందే చెప్పారు. కావాల్సిన ప్రతిది సమకూర్చారు. ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించారు.

నవచిత్రం

అలాంటి రాతలపై చర్యలు తీసుకుంటాం..

'సంక్రాంతి బరిలో ఉన్న సినిమాలు, వాటి థియేటర్ల విషయమై వెబ్‌సైట్లు, యూ ట్యూబ్ ఛానెల్స్ సరైన సమాచారంతో రాయండి. అంతేకాని ఇష్టం వచ్చినట్టు రాసి, పరిశ్రమలో అనారోగ్య వాతావరణాన్ని తీసుకురండి. దీన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం' అని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శులు కె.యల్. దామోదర్ ప్రసాద్, కె. అనుపమ్ రెడ్డి, తుమ్మల ప్రసన్న కుమార్ అన్నారు.

'పలు వెబ్‌సైట్లు, యూ ట్యూబ్‌లో వచ్చిన వార్తలను ఖండిస్తూ వీళ్ళు స్పందించారు. 'థియేటర్ల వివాదాల పై తెలుగు చిత్రాలకి సంబంధించి మా మూడు సంస్థలు 15 రోజుల క్రితం సంక్రాంతి బరిలో ఉన్న ఐదుగురు ప్రొడ్యూసర్లను పిలిచి గ్రౌండ్ రియాలిటీ వివరించి, సహకరించమని కోరాం. సంక్రాంతి బరిలో ప్రతి ఏటా సినిమాల పోటీ ఉంటుంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా ఐదు సినిమాలు పోటీకి సిద్ధమయ్యాయి. హనుమాన్, ఈగల్, సైంధవ్, గుంటూరు కారం, నా సామి రంగ. ఛాంబర్ వినతిని మన్నించి సంక్రాంతి బరి నుంచి 'ఈగల్'ని సదరు నిర్మాతలు ఫిబ్రవరి 9కి మార్చడం జరిగింది. రవితేజ లాంటి మాస్ హీరో ఇండస్ట్రీ బాగు కోసం ముందుకు వచ్చి సినిమా రిలీజ్ డేట్ మార్చుకోవడం తద్వారా మిగతా నలుగురికి సహకరించడం ఇండస్ట్రీకి ఆహ్వానించదగ్గ శుభపరిణామం. అదేవిధంగా సంక్రాంతి బరికి సిద్ధమైన హీరో రజనీకాంత్ , ధనుష్ కూడా సహకరించి వాళ్ళ సినిమాలను వాయిదా వేసుకున్నారు. శివ కార్తికేయన్ తమిళ్ సినిమా కూడ రిలీజ్‌కి ఉండగా ఆ ప్రొడ్యూసర్స్‌తో మాట్లాడి సినిమాని 19కి వాయిదా వేయించడం జరిగింది. తెలుగు సినిమాకి సంబంధించి మా మూడు సంస్థలు కలిపి ఏ హీరోకి, ప్రొడ్యూసర్‌కి, దర్శకుడుకి ఇబ్బంది కలగకుండా నిర్ణయాలు తీసుకుంటూ నడిపిస్తున్నాం. కానీ కొన్ని సోషల్ మీడియా వెబ్సైట్స్, ఇతర మీడియా కావాలనే సంక్రాంతి టైంలో వాళ్ల రేటింగ్లు, టిఆర్పీల కోసం ఇష్టమైన రాతలు, ఆర్టికల్స్ రాస్తూ సినీ ఇండస్ట్రీలో ఫ్యాన్స్ మధ్య, హీరోల మధ్య, ప్రొడ్యూసర్ల మధ్య, దర్శకుల మధ్య ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇక పై రాసేటప్పుడు మా మూడు ఆర్గనైజేషన్స్‌ని సంప్రదించి నిజాన్ని తెలుసుకుని వార్తలని ప్రచురించాల్సిందిగా తెలియజేస్తున్నాం. అలా చేయని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటాంలి.

కొత్త రంగుల ప్రపంచం రిలీజ్‌కి రెడీ



క్రాంతి, శ్రీలు

30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ డైరెక్షన్‌లో వస్తున్న సినిమా 'కొత్త రంగుల ప్రపంచం'. క్రాంతి, శ్రీలు హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న ఈ సినిమా ఈనెల 20న విడుదల అవుతుంది. గతంలో రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. పవన్ కళ్యాణ్ రిలీజ్ అయిన ట్రైలర్‌కి చాలా మంచి స్పందన లభించింది. సినిమా విడుదల నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. హీరో క్రాంతి మాట్లాడుతూ, 'ఈ సినిమాలో నాకు చాలా మంచి రోల్ ఇచ్చారు. హీరోగా నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన పృథ్వీరాజ్‌కి కృతజ్ఞతలు' అని చెప్పారు.

'మీ అందరికీ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్‌గా తెలుసు. నాన్నగా చిన్నప్పటి నుంచి దగ్గరగా చూసిన వ్యక్తిగా, ఎంతో ఇష్టమైన నాన్న పృథ్వీరాజ్ నన్ను హీరోయిన్‌గా పెట్టి ఈ సినిమా డైరెక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఆర్టిస్టు, టెక్నీషియన్‌కి సినిమా ప్లస్ అవుతుంది. దేవుడు ఒక్కొక్కరికి ఒక్కోలా కనబడతారు నాకు పవన్ కళ్యాణ్ రూపంలో కనబడ్డారు. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసి మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చిన ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు' అని హీరోయిన్ శ్రీలు అన్నారు.

డైరెక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ, 'నన్ను ఇన్నాళ్లు ఆర్టిస్ట్‌గా ఎంతో ఆదరించారు ఈ సినిమాతో దర్శకుడిగా మీ ముందుకు వస్తున్నాను. కొత్త రంగుల ప్రపంచం అంటే ముందే చెప్పా కొత్త వాళ్ళు కంప్లీట్‌గా కొత్త హీరో, కొత్త హీరోయిన్, కొత్త డైరెక్టర్ ఇలా అందరం కలిపి ఒక మంచి ప్రోడక్ట్‌తో మీ ముందుకు రాబోతున్నాం. ఖచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ నాకు చాలా సపోర్ట్ ఇచ్చి, కష్టపడి పని చేశారు. ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్నా కూడా అడిగిన వెంటనే మా ట్రైలర్ లాంచ్ చేశారు పవన్ కళ్యాణ్. ప్రత్యేకంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈనెల 20న సినిమా మీ ముందుకు తీసుకురాబోతున్నాం. ప్రేక్షకుల ఆదరణ, ఆశీస్సులు ఎప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

వరాలుగా.. గుర్తుండిపోతా



ఆషిక రంగనాథ్

నాగార్జున అక్కినేని నటించిన తాజా చిత్రం 'నా సామిరంగ'. ఆషిక రంగనాథ్ హీరోయిన్. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. సంక్రాంతి కానుకగా ఈనెల 14న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఆషిక రంగనాథ్ మీడియాతో ముచ్చటించింది.

'దర్శకుడు విజయ్ బిన్నీ ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పినపుడు చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. నాలాంటి న్యూ కమ్మర్‌కి నాగార్జున లాంటి బిగ్ స్టార్‌తో నటించే అవకాశం రావడం అదృష్టం. ఇందులో వరాలు అనే పాత్రలో కనిపిస్తాను. రెండు వేరియేషన్స్‌లో నా పాత్ర కనిపిస్తుంది. చాలా స్వతంత్ర భావాలు కలిగిన అమ్మాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో కథానాయికల పాత్రలు కొంచెం సున్నితంగా ఉంటాయి. కానీ వరాలు పాత్ర మాత్రం రెబల్. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయి అంటే ఇలా ఉండాలనే భావన కలిగించే పాత్ర ఇది. నా పాత్ర అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. నా సామిరంగ తెలుగుదనం ఉట్టిపడే పక్కా కమర్షియల్ ఎంటర్ టైనర్. నాగార్జునతో వర్క్ చేయడం అద్భుతమైన అనుభూతి. ఇందులో మా ఇద్దరి రొమాంటిక్ కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. మా నిర్మాత శ్రీనివాస చిట్టూరికి సినిమా అంటే చాలా ప్యాషన్. ఈ సినిమా కచ్చితంగా హిట్ గ్యారంటీ'.

కన్యా..కుమారి



గీత్ సైని

ఆనంద్ దేవరకొండ హీరోగా 'పుష్పక విమానం' చిత్రాన్ని రూపొందించి మంచి దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు దామోదర. ఆయన ప్రస్తుతం రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై దర్శక, నిర్మాతగా 'కన్యాకుమారి' సినిమాను తెరకెక్కిస్తున్నారు. గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ చిత్ర టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. టీజర్ చాలా బాగుందని ప్రశంసించిన ఆయన చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ తెలియజేశారు.

తను అనుకున్న విషయాన్ని మొహం మీదే చెప్పేసే శ్రీకాకుళం అమ్మాయి 'కన్యాకుమారి'. పెళ్లి చూపులకు వచ్చిన అబ్బాయిని 'నీది విగ్గు కదా..!' అని అడిగే బెరుకులేని యువతి. కన్యాకుమారి అందానికి ఊర్లో అబ్బాయిలు వెంటపడితే చెంప చెళ్లుమనిపిస్తుంటుంది. ఈ పిల్లకు పొగరు అని అనుకున్నా పట్టించుకోదు. కన్యాకుమారి డిగ్రీ చదివినా...చీరల కొట్టులో పని చేయాల్సివస్తుంది. కన్యాకుమారి క్యారెక్టర్‌లో గీత్ సైని పర్ఫార్మెన్స్ ఎనర్జిటిక్‌గా ఉంది. శ్రీచరణ్ రాచకొండకు కూడా మంచి డెబ్యూ మూవీ కానుంది. ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో 'పుష్పక విమానం' సినిమాను రూపొందించిన దర్శకుడు దామోదర తన సెకండ్ ప్రాజెక్ట్‌తో మంచి విలేజ్ బ్యాక్‌డ్రాప్ ఎంటర్ టైనర్‌ను తెరకెక్కించినట్లు టీజర్‌తో తెలుస్తోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాక సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నారు.

ఈ చిత్రానికి ఎడిటింగ్ - నరేష్ అడుప, సినిమాటోగ్రఫీ - శివ గాజుల, హరిచరణ్ కె, మ్యూజిక్ - రవి నిడమర్తి, సౌండ్ డిజైనర్ - నాగార్జున తాళ్లపల్లి, కో ప్రొడ్యూసర్స్ - సతీష్ రెడ్డి చింతా, వరీనియా మామిడి, అప్పల నాయుడు అట్టాడ, సిద్ధార్థ్.ఎ, రచన, ప్రొడ్యూసర్, డైరెక్టర్ - దామోదర.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

నైపుణ్య ఉద్యోగ నియామకాల్లో క్షీణత

- డిసెంబర్‌లో 16 శాతం పతనం
- ఐటీ, ఇతర రంగాల్లో ప్రతికూలత



ముంబయి: దేశంలో నైపుణ్యవంతుల నిరుద్యోగం పెరుగుతోంది. ఓ వైపున ఉన్న ఉద్యోగాలు ఊడుతుండగా.. మరోవైపు కొత్త నియామకాలు పడిపోతున్నాయి. ఐటి, బిపిఒ, విద్యా, రిటైల్, వైద్య తదితర రంగాల్లో ఉద్యోగాల సృష్టిలో మందగమనం చోటు చేసుకుంటుంది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 డిసెంబర్‌లో నైపుణ్యవంతుల ఉద్యోగ (వైట్ కాలర్) నియామకాల్లో ఏకంగా 16 శాతం క్షీణత చోటు చేసుకుందని నౌక్రీ.కమ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ వెల్లడించారు. నైపుణ్యం (స్కిల్డ్), అధిక వేతనాలు, కార్యాలయాల్లో పని చేసే వారిని వైట్ కాలర్ ఉద్యోగులుగా భావిస్తారు.

నౌక్రి జాబ్ స్పీక్ ఇండెక్స్‌ను పవన్ గోయల్ విశ్లేషిస్తూ.. "గతేడాది నవంబర్‌తో పోల్చితే నియామక కార్యకలపాలు డిసెంబర్‌లో 2 శాతం పెరిగినప్పటికీ.. ఇది కూడా ఐటియేతర రంగాల నుంచి నమోదయ్యింది. 2022 డిసెంబర్‌తో పోల్చితే గడిచిన నెలలో నియామకాలు 16 శాతం క్షీణించాయి. ఐటి నియామకాల్లో పూర్తి రికవరీ కోసం దీర్ఘకాలం వేచి చూడాల్సిందే." అని అన్నారు.

"బిపిఒ, విద్యా, రిటైల్, వైద్యం వంటి రంగాల్లో నియామక విశ్వాసాలు తగ్గాయి. ఆయా రంగాల్లో రిక్రూట్‌మెంట్స్ వరుసగా 17 శాతం, 11 శాతం, 11 శాతం, 10 శాతం క్షీణతను చవిచూశాయి. ఐటి రంగం నియామకాల్లో ఏకంగా 21 శాతం పతనం చోటు చేసుకుంది. కాగా.. స్టాక్ డేటా సైంటిస్ట్, ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీర్, ఆటోమేషన్ ఇంజనీర్ తదితర విభాగాల్లో ఆశాజనక నియామకాలు జరిగాయి. చమురు, గ్యాస్ రంగంలో పెద్దగా కొత్త ఉద్యోగాల సృష్టి చోటు చేసుకోనప్పటికీ.. 2022 నాటి స్థాయిలో ప్రతిబింబించాయి. పర్యాటకం, హోటల్ రంగంలో మాత్రం 4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఫార్మా రంగం రిక్రూట్‌మెంట్‌లో 2 శాతం పెరుగుదల ఉంది. గడిచిన డిసెంబర్‌లో మెట్రో నగరాలతో పోల్చితే మెట్రోయేతర నగరాల్లో ఎక్కువ నియామకాలు జరిగాయి. చెన్నయ్, బెంగళూరు, హైదరాబాద్, పూణె, కోల్‌కతా నగరాల్లో వరుసగా 24 శాతం, 23 శాతం, 23 శాతం, 17 శాతం, 16 శాతం చొప్పున నియామకాల్లో క్షీణత చోటు చేసుకుంది." అని నౌక్రీ జాబ్ స్పీక్ ఇండెక్స్ వెల్లడించింది.

ఈటీఎస్‌తో ఫిజిక్స్ వాలా ఒప్పందం

హైదరాబాద్ : విదేశీ విద్యను అభ్యసించా లనుకునే విద్యార్థులకు సహాయపడేందుకు ఇటిఎస్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యు) తెలిపింది. దీంతో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో చదువుకో వాలనుకునే విద్యార్థులకు సంపూర్ణ మార్గదర్శ కత్వం, మద్దతును అందించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. అమెరికాలోని ఇటిఎస్ అనుబంధ సంస్థతో ఒప్పందం విద్యార్థుల అవసరాలను తీర్చడానికి సరైన ఛానెల్ అని తాము భావిస్తున్నామని పిడబ్ల్యు అధికార ప్రతినిధి గౌరవ్ గులారియా పేర్కొన్నారు.

రుషిల్ డెకర్‌కు 3 స్టార్ ఎక్స్‌పోర్ట్ హౌస్ సర్టిఫికెట్

హైదరాబాద్ : తమ సంస్థకు భారత ప్రభుత్వం నుంచి 3 స్టార్ ఎక్స్‌పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్ లభించిందని లామినేట్, ఎమ్‌డిఎఫ్ ప్యానెల్ బోర్డుల తయారీదారు రుషిల్‌డెకోర్ తెలిపింది. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో తమ విజయానికి ఇది గుర్తింపు అని పేర్కొంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ నుండి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు గుర్తింపు తమ విశ్వసనీయతను పెంచుతుందని రుషిల్ డెకర్ లిమిటెడ్ డైరెక్టర్ రుషీల్ ఠక్కర్ పేర్కొన్నారు. ప్రస్తుతం తాము 51 పైగా దేశాలకు ఎగుమతులు చేస్తున్నామన్నారు.

హైబిజ్ టీవీ రియాల్టీ అవార్డులకు నామినేషన్లు



హైదరాబాద్ : హైబిజ్ టీవీ కొత్తగా రియాల్టీ అవార్డ్స్ 2024ను ఇవ్వనున్నట్టు ప్రకటించింది. రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తున్న సంస్థలకు, ప్రముఖులకు 50 కి పైగా అవార్డులను ఇవ్వనున్నట్టు హైబిజ్ టీవీ ఫౌండర్, ఎండీ ఎం రాజగోపాల్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో పలువురు ప్రముఖులతో కలిసి ఆయన అవార్డుల నామినేషన్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. నామినేషన్ల స్వీకరణ చివరి తేదిని జనవరి 18గా నిర్ణయించామన్నారు. రియాల్టీ రంగంలో దశాబ్దాలుగా ఉత్తవ సేవలను అందిస్తున్న ప్రముఖులను సత్కరించే యోచనతో దీన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నగరంలో ఎల్‌జీ 5వ స్టోర్ ఏర్పాటు



హైదరాబాద్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జీ హైదరాబాద్‌లో ఐదు స్టోర్లకు విస్తరించినట్టు ప్రకటించింది. తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ రీజనల్ బిజినెస్ హెడ్ శశి కిరణ్ రావు, బ్రాంచ్ మేనేజర్ జీవన్ నేతృత్వంలో ప్రారంభించారు. తమ ఉత్పత్తులన్నీ ఒక్క చోట లభిస్తాయని ఆ సంస్థ పేర్కొంది.

మ్యూజిక్ మేస్ట్రో రషీద్ ఖాన్ కన్నుమూత

న్యూఢిల్లీ : ప్రముఖ సంగీత విద్వాంసులు రషీద్ ఖాన్ బుధవారం తుది శ్వాస విడిచారు. 55 ఏళ్ల రషీద్ ఖాన్ ప్రొస్టేట్ క్యాన్సర్‌కు కొల్‌కతాలోని ఒక ఆసుపత్రులోని చికిత్స పొందుతూ సాయంత్రం 3:45 గంటల సమయంలో మరణించారు. గత నెలలో సెరిబ్రల్ ఎటాక్‌కు గురైన సమయంలోనే రషీద్ ఖాన్ ఆరోగ్యం క్షీణించింది. తొలుత టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రషీద్ ఖాన్ ఆ తరువాత కొల్‌కతా ఆసుపత్రిలో చేరారు. ఉత్తరప్రదేశ్‌లోని బదయున్‌లో జన్మించిన రషీద్.. సంగీతంలో ప్రాథమిక శిక్షణను ఉస్తాద్ నిస్సార్ హుస్సైన్ ఖాన్ వద్ద పొందారు. 1978లో 11 ఏళ్ల వయస్సులోనే రషీద్ తొలి కచేరి ఇచ్చారు. 1980 ఏప్రిల్లో కొల్‌కతాలోని ఐటిసి సంగీత పరిశోధన అకాడమీలో చేరారు. శాస్త్రీయ హిందుస్థానీ సంగీతాన్ని సులభ స్వరాల్లో అభిమానులకు అందించడం రషీద్ ప్రత్యేకత. జుగల్బందీల్లోనూ పాల్గొనడం ఆయన బహుముఖ ప్రజ్ఞను వెల్లడిస్తుంది. పాశ్చాత్య వాయిద్యకారుడు లూయిస్ బ్యాంక్స్, ప్రముఖ సితార విద్వాంసుడు షాహిద్ పర్వేజ్‌తో సహా ఇతర ప్రముఖ సంగీత దిగ్గజాలతో కలిసి రషీద్ అనేక ప్రదర్శనలు ఇచ్చి సంగీతాభిమానులను అలరించారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల అయ్యేనా?

రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో పథకంపై ఆశలు

మాట నిలబెట్టుకోని గత ప్రభుత్వం

- జిఓ 69 అమలు చేయాలని కోరుతున్న రైతులు
- పథకం పూర్తయితే పచ్చని పంటలతో సాగు భూములు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్‌రెడ్డి సీఎంగా పగ్గాలు చేపట్టడంతో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంపై మళ్లీ ఆశలు చిగురించాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీరందని మెట్ట ప్రాంతాల రైతుల చిరకాల స్వప్నం నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం. ఆ కలను సాకారం చేయాలని, ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టాలని తొమ్మిదిన్నరేండ్ల క్రితం(2014 మే 23న) జీఓ విడుదలైంది. రెండు పర్యాయాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పథకం పూర్తి చేయడానికి పూనుకోలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో ఆ ప్రాంతానికి సాగునీరందిస్తామని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చెప్పినా అమలుకు నోచలేదు. రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లి స్థానికుడు కావడం, సిఎం కావడంతో నారాయణపేట, మక్తల్, కొడంగల్ వాసుల కండ్లల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్రలు, బహిరంగసభలు జరిగాయి. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తేనే సాగు భూములకు నీరు అందుతుందని ఆయన అప్పటి సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. జలసాధన సమితి ద్వారా కూడా పాదయాత్రలు, ఆందోళనలు, సభలు జరిగాయి. పాలమూరు -రంగారెడ్డి ద్వారా కొడంగల్ వికారాబాద్‌కు సాగు నీరు ఇస్తామని బీఆర్‌ఎస్ హామీ ఇచ్చింది. అయినా అడుగుకు ముందుకు పడలేదు. తాము అధికారంలోకి వస్తే.. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాలకు సాగు నీరందిస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని రైతులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల, శ్రీశైలం, నెట్టెంపాడు, బీమా కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల ద్వారా పాక్షికంగా సాగునీరు అందుతోంది. మక్తల్ కొడంగల్ నారాయణపేట ప్రాంతాలకు సాగునీరు అందడం లేదు. అందుకే బీమా ఎత్తిపోతల పథకంలో భాగమైన బూత్పూరు జలాశయం నుండి నాలుదు దశల్లో కామకుర్తి వరకు నీళ్లెత్తిపోసి అక్కడి నుండి గ్రావిటీ ద్వారా దౌల్తాబాద్ కొడంగల్ మీదుగా బొమ్మరాసిపేట వరకు చెరువులను నింపి లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయి. జయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని 2005లో సీపీఐ(ఎం) నేతలు సైకిల్ యాత్ర చేసి అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అప్పుడే ఏడున్నర టిఎంసీల ద్వారా నారాయణపేట కొడంగల్ లిఫ్టును పూర్తి చేయాలని ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు. 133 కోట్ల 50 లక్షలతో పనులు పనులు ప్రారంభించేందుకు నాటి ప్రభుత్వం సంకల్పించింది. 3.36 కోట్లు ప్రాథమికు సర్వే కోసం,, 130 కోట్లు భూ సేకరణ కోసం కేటాయించాలని నిర్ణయించారు. 2014 మే 23న జీవో నెంబరు 69ని తీసుకొచ్చారు. మొదట పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జూరాల వెనక జలాలను తీసుకురావాలని అంచనాలు సిద్ధమైనాయి. ఆతర్వాత ముంపు అధికంగా ఉందని దిశ మార్పు చేసి.. శ్రీశైలం వెనక జలాల ద్వారానే పాలమూరు, రంగారెడ్డిని నిర్మాణం చేయాలనే నిర్ణయానికి వచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను మొదట ఆయిదు రిజర్వాయర్లతోనే నిర్ణయించినా... ఆరో రిజర్వాయరు లక్ష్మీదేవిపల్లిని డీపీఆర్‌లో చేర్చారు. ఇప్పుడు లక్ష్మీదేవిపల్లి ఊసు లేదు. గత ప్రభుత్వంలో పూర్తిగా మరుగున పడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకం పూర్తవుతుందన్న ఆశతో రైతులు ఉన్నారు.

> **కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలను మంజూరు చేయాలి**
>
> నారాయణపేట జిల్లా అతి వెనుకబడిన జిల్లా. ప్రతి ఏటా ఇక్కడి నుంచి లక్షల్లో వలసలు ఉంటాయి. కృష్ణానది సమీపాన ఉన్నా.. సాగు నీరు లేదు. ఒక ప్రాజెక్టు అయినా..నిర్మాణం జరగలేదు. ఈ ప్రాంత వలసల నివారణతో పాటు సాగు భూములకు నీరు అందించడానికి ఏకైక మార్గం కొడంగల్ ఎత్తిపోతల పథకం. ఎట్టి పరిస్థితిలోనూ.. ఈ పథకం నిర్మాణం విషయంలో ప్రభుత్వం జాప్యం చేయవద్దు.
>
> **వెంకట్‌రాంరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నారాయణపేట జిల్లా**

విద్యకు ప్రాధాన్యతివ్వాలి

మై హోమ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్మాణం

భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్

- ముచ్చింతల్‌లో ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభం



నవతెలంగాణ-శంషాబాద్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమని, అందరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని భారత క్రికెట్ దిగ్గజం కపిల్‌దేవ్ అన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో మై హూమ్ గ్రూప్ ఆధ్వర్యంలో సుమారు రూ.2.50కోట్లతో ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మించారు. ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన ఈ భవనాన్ని ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, మై హూమ్ సంస్థల గ్రూప్ డైరెక్టర్ జూపల్లి జగపతిరావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య అభివృద్ధికి తోడ్పాటు అందించడం మంచి పరిణామమన్నారు. పేద విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మై హూమ్ గ్రూప్ డైరెక్టర్ జూపల్లి జగపతిరావు మాట్లాడుతూ.. ముచ్చింతల్ గ్రామంతో ఉన్న అనుబంధంతో విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆధునిక సౌకర్యాలతో 14 గదుల పాఠశాల భవనం, ప్రహరీ నిర్మించి, ఫర్నిచర్, కంప్యూటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత చంద్రయ్య, ఉపసర్పంచ్ గండు రాజు, మండల విద్యాధికారి డి.రాంరెడ్డి, మాజీ సర్పంచులు బిర్ల పెంటయ్య, బద్దం రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు కారుకొండ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నాటేస్తుండగా విద్యుద్ఘాతం.. మహిళ మృతి



నవతెలంగాణ - తంగళ్లపల్లి

పొలంలో నాటు వేస్తున్న మహిళ విద్యుద్ఘాతంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో మంగళ వారం సాయంత్రం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడూరు గ్రామానికి చెందిన మల్లెబోని రాకేష్- మధుప్రియ (28) దంపతులు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ఈ క్రమంలో రోజులాగే మంగళవారం కూడా కుటుంబ సభ్యులతో కలిసి మధుప్రియ వ్యవసాయ పొలానికి వెళ్లింది.

అయితే, అప్పటికే పొలంలోని విద్యుత్ స్తంభం నుంచి వైరు తెగి పడింది. అది ఎవరూ గమనించలేదు. మధుప్రియ తోటి కోడలతో కలిసి పొలంలో నాటు వేస్తూ వెనుకకు నడుస్తున్న క్రమంలో విద్యుత్ వైరు కాలికి తగిలింది. దాన్ని చేతితో పక్కకు తీస్తుండగా షాక్‌కొట్టింది. కుటుంబ సభ్యులు వెంటనే మధుప్రియను 108ద్వారా సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్టు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాల్దీవుల అధ్యక్షుడు రాజీనామా చేయాలి

- భారత్‌పై వ్యాఖ్యలు పలువురి ఖండన

మాలె : కొత్తగా ఎన్నికైన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజు పదవి నుండి వైదొలగాలని, ఆయన ప్రభుత్వం రాజీనామా చేయాలని మాల్దీవులకు చెందిన పలువురు ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినందుకు తక్షణమే ముయిజు రాజీనామా చేయాలంటూ తాజాగా పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన అజిమ్ అలీ డిమాండ్ చేశారు. మాల్దీవుల ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు తక్షణమే అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాలంటూ ఆయన ప్రతిపక్ష నేతలను కోరారు. ప్రజాస్వామ్యవాదులుగా దేశ విదేశాంగ విధానం సుస్థిరతను పరిరక్షించడానికి తాము అంకితమయ్యామని, ఏ పొరుగు దేశాన్నీ కూడా ఏకాకిని చేయడానికి తాము వ్యతిరేకమని ఆజం అలీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తక్షణమే భారతీయులకు క్షమాపణలు చెబుతూ మాల్దీవుల ప్రభుత్వం ప్రకటన చేయాలన్నారు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు ఇబ్రహ్యం సోలీ మాట్లాడుతూ, మంత్రులు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగ్గవన్నారు.

ఎస్‌ఎస్‌ఏలకు అందని జీతాలు

రెన్నెళ్లుగా అవస్థలు

- ఉద్యోగ భద్రత కోసం ఏండ్లుగా కొట్లాడుతున్న ఉద్యోగులు



నవతెలంగాణ- కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి' అనే నినాదంతో ముందుకు సాగుతున్న సమగ్ర శిక్షా అభియాన్(ఎస్‌ఎస్‌ఏ) ఉద్యోగులు రెండు నెలల నుంచి జీతాలు రాక అవస్థలు పడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో అప్పుడు నెల జీతం ఆగింది. ఈ నెల జీతం కూడా వారికి అందలేదు. విద్యాశాఖలో కీలకంగా వ్యవహరించే వీరికి వేతనాలు నిలిచిపోవడంతో అవస్థలు పడుతున్నారు. 15 నుంచి 20 ఏండ్లుగా పని చేస్తున్న ఈ ఉద్యోగులు క్రమబద్దీకరణ కోసం గత ఎన్నికలకు ముందు సమ్మె చేశారు. ఆ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఉద్యోగాలు క్రమబద్దీకరిస్తామని మాట ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపైనే వారంతా ఎదురు చూస్తున్నారు. వేతనాలు సకాలంలో ఇవ్వాలని కోరుతున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సమగ్ర శిక్ష అభియాన్‌లో 2023 లెక్కల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిలో 1971 మంది పని చేస్తున్నారు. ఇందులో డీపీఓ కాంట్రాక్టు స్టాఫ్ 29మంది, కేజీబీవీ, యుఆర్‌ఎస్‌లోని టీచింగ్, నాన్‌టీచింగ్, ఇతర టెక్నికల్ స్టాఫ్ 1293, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు 51, ఎంఆర్సీ కంప్యూటర్ ఆపరేటర్లు 50, ఐఈఆర్‌పీలు 88, సీఆర్‌పీలు 248, పీఐటీలు 204, ఎంఆర్సీ మెసెంజర్లు 47, కేర్ గీవర్లు 7, టీఎస్‌ఎంఎస్ గర్ల్స్ హాస్టల్ స్టాఫ్ 42 మంది ఉన్నారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో 555 మంది, సిరిసిల్లలో 425, జగిత్యాల జిల్లాలో 544, పెద్దపల్లి జిల్లాలో 447 మంది పని చేస్తున్నారు. వీరందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60-40 శాతం ప్రకారం జీతాలు మంజూరు చేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం తమ వాటాను జమ చేయగా, వాటిని వినియోగించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు తన వాటాను జమ చేయలేదు. దీంతో రెండు నెలలుగా వేతనాల సమస్య నెలకొంది.

మాట నిలుపుకోని గత సర్కారు

గత సర్కారు హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా అసెంబ్లీ సమావేశాల్లోనే కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉండకూడదని ప్రకటించారు. వనపర్తిలో నిర్వహించిన ఓ సభలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి మరిచారు. 40శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగ, అధ్యాపక, వీఆర్‌ఏ, పంచాయతీ సెక్రటరీలను, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పటికీ సమగ్రసర్వ శిక్షలోని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించలేదు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందించాలని, తమను క్రమబద్దీకరించాలనే డిమాండ్లతో గతేడాది సెప్టెంబర్లో 20 రోజులకు పైగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేశారు. నెల రోజులు జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ల ఎదుట రిలే దీక్షలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరడంతో మళ్లీ ఆశలు ఉద్యోగుల్లో చిగురించాయి. ఉద్యోగ భద్రత ఎలా ఉన్నా.. రెండు జీతాలుపడుతున్నారు.

> **ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : సీఐటీయూ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్**
>
> 
>
> ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా చెల్లించి పూర్తిస్థాయిలో ఆ కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు మంజూరు చేయాలి. ఒడిశా, హర్యాన, ఢిల్లీ, మహారాష్ట్రలోనూ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించాయి. ఇక్కడ కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికీ ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. సమాన పనికి.. సమాన వేతనం చెల్లించాలి.

ప్రీ పెయిడ్ మీటర్లు వద్దు

- విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పుదుచ్చేరిలో భారీ ర్యాలీ

పుదుచ్చేరి : విద్యుత్ వినియోగానికి ప్రీ పెయిడ్ మీటర్లను పెట్టాలని పుదుచ్చేరి ప్రభుత్వం చేస్తున్న కసరత్తును వ్యతిరేకిస్తూ 'చలో సెక్రటేరియట్' పేరుతో సిపిఎం సోమవారం భారీ ర్యాలీ చేపట్టింది. సిపిఎం పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి రాజనగం ఈ ర్యాలీకి నేతృత్వం వహించగా, పొలిట్‌బ్యూరో సభ్యులు జి రామకృష్ణ, కన్నూర్ జిల్లా కార్యదర్శి ఎంవి జయరాజన్ తదితర నాయకులు పాల్గొన్నారు. విద్యుత్ రంగంలో ప్రయివేటీకరణ చర్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రీ పెయిడ్ మీటర్ల ప్రణాళికలను విరమించుకోవాలని, విద్యుత్ ప్రయివేటీకరణ చర్యలు మానుకోవాలని కోరారు. పుదుచ్చేరి, మహే, కారైక్కల్, యానాం ప్రజలకు అందుబాటులో రేషన్ దుకాణాలు తెరవాలని, సబ్సీడీపై ఆహారాన్ని అందించాలని కోరారు.

బ్లాక్ నజరీన్ గౌరవార్థం జనసంద్రమైన మనీలా !

మనీలా : ఫిలిప్పైన్స్ రాజధాని మనీలా నగరం లక్షలాదిమంది కేథలియన్లతో ఎరుపు, పసుపు రంగు సముద్రాన్ని తలపించింది. బ్లాక్ నజరీన్ గౌరవార్థం ఈ ఏడాది జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనకు 60 లక్షల మందికి పైగా కేథలిక్కులు హాజరయ్యారు. జీసెస్ క్రీస్ట్ నల్ల చెక్క విగ్రహానికి నివాళి ఘటించడం శతాబ్దాల నాటి నుంచి ఇక్కడ సాంప్రదాయంగా వస్తోంది. ఆ విగ్రహానికి రోగాలను నయం చేసే శక్తులు వున్నాయని స్థానికులు విశ్వసిస్తారు. గత మూడేళ్లగా కోవిడ్ కారణంగా రద్దు చేస్తూ వస్తున్న ప్రదర్శన ఈ ఏడాది జరగడంతో ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారు. తెల్లవారు జామునే 8,30,000 మంది వచ్చారని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత 6 కిలోమీటర్ల పొడవునా సాగిన ప్రదర్శనలో 65 లక్షల మంది పాల్గొన్నారు. మెక్సికోలో రూపు దిద్దుకున్న ఈ విగ్రహాన్ని 17వ శతాబ్దం ఆరంభంలో ఫిలిప్పైన్స్‌కి తీసుకుచ్చారు. క్రీస్తు శిలువను మోస్తున్నట్లు ఈ విగ్రహం వుంటుంది. 15 గంటల పాటు కొనసాగిన ఈ ప్రదర్శన ఆద్యంతం శాంతియుతంగానే కొనసాగడం విశేషం.

లండన్‌లో గాంధీజీకి రాజ్‌నాథ్ నివాళి

లండన్ : కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నారు. మంగళవారం లండన్ చేరుకున్న ఆయన తవిస్టాక్ స్క్వేర్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఇంగ్లండ్‌లో ఆయన బుధవారం కూడా పర్యటించనున్నారు. గాంధీజీకి నివాళులర్పించిన అనంతరం రాజ్‌నాథ్ సింగ్ బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్‌తో చర్చలు జరిపారు. క్యాడెట్ మార్పిడి కార్యక్రమం కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయు)పైన, అలాగే రక్షణ పరిశోధన, అభివృద్ధికి సంబంధించిన పరస్పర సహకారానికి ఉద్దేశించిన ఒప్పందాలపైనా ఇరువురు సంతకాలు చేశారు.

రైల్వే నియామకాల కేసులో లాలూ కుటుంబ సభ్యులపై ఇడి చార్జిషీట్



న్యూఢిల్లీ : రైల్వే నియామకాల్లో అక్రమాలకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తొలి చార్జిషీట్‌ను బుధవారం కోర్టులో సమర్పించింది. ఈ కేసులో ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ భార్య, బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి, కుమార్తెలు మిసా భారతి, హేమ యాదవ్, కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్‌తో సహా మొత్తం ఏడుగురి పేర్లను నిందితులుగా పేర్కొంది. అనుబంధాలతో సహా 4,700 పేజీలతో ఉన్న ఈ చార్జిషీట్‌ను ఢిల్లీలోని స్పెషల్ ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఎ) కోర్టులో బుధవారం ఇడి సమర్పించింది. ఇదే రోజున చార్జిషీట్, డ్యాక్యుమెంట్ల ఇ-కాపీని కూడా దాఖలు చేయాలని ఇడిని ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే ఆదేశించారు. విచారణను ఈ నెల 16కు లిస్ట్ చేశారు. కాగా, ఇదే కేసులో ఇడి ఇప్పటికే గత ఏడాది నవంబర్‌లో కత్యాల్‌ను అరెస్టు చేసింది. లాలూ ప్రసాద్ యాదవ్‌కు సమన్లు పంపినా ఇంకా విచారించలేదు. అయితే లాలూ కుమారుడు తేజస్వీయాదవ్‌ను ఒకసారి విచారించింది. రబ్రీదేవి, మిసా భారతి, చాంద్ యాదవ్, రాగాణి యాదవ్‌లను కూడా విచారించింది. 2004 నుంచి 2009 వరకూ లాలూ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఈ స్కామ్ జరిగిందని ఇడి ఆరోపిస్తోంది. రైల్వేల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థుల నుంచి లాలూ కుటుంబ సభ్యులు భూమిని డిమాండ్ చేశారని ఇడి తన చార్జిషీట్‌లో పేర్కొంది.